ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-7-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 167 పేజీలు: 12 వెల: 6.50

ఆర్సీబీ అతివల్లే 'చిన్నస్వామి' తొక్కిసలాట

125 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్: బీహార్ సిఎం

9లో

# సీమకు ఇదే జలహారతి



గురువారం మల్యాల హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ పంపింగ్ కేంద్రంవద్ద నీరు విడుదలచేసి హారతులిస్తున్న సిఎం చంద్రబాబు

## నేను చేస్తున్న యజ్ఞాన్ని రాక్షసులు ఆపలేరు..

### సీమలో పుట్టాను, ఇక్కడి కరవు నాకు తెలుసు

### ఎత్తిపోతల ద్వారా హంద్రీ నీవా జలాలు విడుదల చేసిన సిఎం చంద్రబాబు

### 100 రోజుల్లో విస్తరణ పూర్తిచేసి ఫేజ్-1కు నీళ్లిచ్చాం

### జలహారతి ఇచ్చి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం

**నందికొట్కూరు,జూలై 17,ప్రభాతవార్త:** నేను కూడా రాయలసీమలో పుట్టాను, సీమ రైతుల కష్టాలు, ఇక్కడి కరువు పరిస్థితులు నాకు తెలుసునని నేను రాష్ట్రం కోసం యజ్ఞం చేస్తున్నాని అయితే కొందరు రాక్షసులు అడ్డుపడుతున్నారని అయినా నేను అనుకున్నది సాధించేంత వరకు నిద్రపోనని సిఎం నారా చంద్రబాబూయుడు అన్నారు. గురువారం హంద్రీ నీవా సుజల స్రవంతికి నీటిని వదిలేందుకు ఆయన హాజరయ్యారు. అనంతరం జరగిన ప్రజా వేదికలో ఆయన మాట్లాడుతు రాయలసీమకు నీళ్లిచ్చిన తరువాతనే చెన్నైకు నీరు ఇస్తామని కేంద్రానికి స్పష్టంగా చెప్పిన నేత ఎన్‌టిఆర్ 554 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాల్వలను విస్తరించడం అసాధ్యమన్నారని, రూ.3890 కోట్లు కేటాయించి కేవలం వంద రోజులలోనే విస్తరణ పనులు పూర్తి చేసి ఫేజ్-1కు నీరు ఇచ్చామని, త్వరలో ఫేజ్-2 పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. పరిశ్రమలు స్థాపించాలంటే నీటి సౌకర్యం ఉండాలని కియా వాళ్లు అడిగిన వెంటనే గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటుచేసి పరిశ్రమ వచ్చేలా చేశామని, దాదాపు ఆరు లక్షల ఎరాలకు పైగా నాగునీరు, 33లక్షల మందికి తాగు నీటి సౌకర్యం కల్పించామన్నారు. ఒక్క చాన్స్ ఇవ్వండి అంటే ప్రజలు(మీరు) ఏమార్చారు. అవకాశం ఇచ్చారు అయిదేళ్లు అరాచకాలు, దోపిడీలు, కేసులు పెట్టి వేధించడమే తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి చెందలేదని, ప్రాజెక్టులకు ఒక పైసాకూడ పెట్టలేదన్నారు. కుప్పంలో హైడ్రామా చేశారని కాల్వలో నీళ్లలేవు >>2



గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము చేతులమీదుగా 'స్వచ్ఛ సర్వేక్షణ్ 2024' పురస్కారం అందుకుంటున్న మంత్రి నారాయణ

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 5 ఎపి నగరాలు

### 'గార్బేజ్ ఫ్రీ సిటీ'లో విజయవాడకు సెవెన్‌స్టార్ రేటింగ్

### విశాఖ, గుంటూరు, రాజమండ్రి, తిరుపతికి అవార్డులు

### రాష్ట్రపతి ముర్ము నుంచి అవార్డు అందుకున్న మంత్రి నారాయణ

**విజయవాడ కార్పొరేషన్,జులై 17,ప్రభాతవార్త:** న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం ఉదయం స్వచ్ఛ సర్వేక్షన్ 2024 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్ పొంగూరు నారాయణ, విజయవాడ >>2

# గ్రామీణ పరిశ్రమలకు కేంద్రం చేయూత

### తిరుపతి ఐఐటి ఆవరణలో ఆహార ప్రాసెసింగ్ యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్

### 90 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ప్రాజెక్టు

### రైతులకు ఎంతో ప్రయోజనం: డైరెక్టర్ కెఎన్ సత్యనారాయణ





గురువారం తిరుపతి ఐఐటి ఆవరణలో ఆహార ప్రాసెసింగ్‌యూనిట్‌ను ప్రారంభించిన కేంద్ర అధికారులు

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి సమీపంలోని ఏర్పేడు మండల కేంద్రంలోని తిరుపతి ఐఐటి ఆవరణలో గురువారం ఆహార ప్రాసెసింగ్ యూనిట్‌ను కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముఖ్య అతిధిగాహాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. ఆయనకు ఐఐటి డైరెక్టర్ ప్రో.కె.సత్యనారాయణ వారి సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

ఈ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ వర్చువల్ విధానంలో విద్యార్థులు, పారిశ్రామిక వేత్తల నుద్దేశించి మాట్లాడుతూ కేంద్రం చిన్న పరిశ్రమలను పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించుటకు ఎన్నో పథకాలు రూపొందించి సబ్సిడీలతో అందిస్తుందన్నారు.ఈ నేప >>2



గురువారం హ్యూస్టన్ క్వారంటైన్ వద్ద శుభాంశు శుక్లాను కలుసుకున్న భార్య కామ్నా

# ఆనందం.. ఉద్విగ్నం.. అద్భుతం!

### హ్యూస్టన్ క్వారన్‌టైన్ వద్ద శుభాంశును కలిసిన భార్య, కుమారుడు

### ఆయన ఇంటికి రాగానే ఇష్టమైన వంటలు చేస్తా: కామ్నా

**హూస్టన్,జూలై 17:** 18 రోజుల పాటు అంతరిక్ష యాత్రను చేసిన వ్యోమగామి శుభాంశు శుక్లా ఎట్టకేలకు తన కుటుంబాన్ని కలుసుకున్నారు. హూస్టన్‌లోని పునరావాస కేంద్రంలో భార్య కామ్నా, కుమారుడు కైశ్‌ను కలిసి ఆనందంతో వారిని హత్తుకున్నారు. అక్కడే జులై 23 వరకు క్వారంటైన్‌లో ఉండే >>2

# పెట్టుబడులకు పూర్తి సహకారం

### సిఎం చంద్రబాబు అధ్యక్షతన 8వ ఎస్ఐపిబి సమావేశం

### రూ. 39,473 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

### 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ కల్పన



గురువారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం దృశ్యం

**విజయవాడ,జూలై17.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి అవసరమైన భూసేకరణ,ఇతర అనుమతులకు కచ్చితంగా సహకారం అందిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పరిశ్రమల అంశాల్లో పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి అందించే మౌలిక సదుపాయాలు, రవాణా వ్యవస్థ ఇతరంశాలపై వారికి తెలిపారు.రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు మనం రాష్ట్రంలో పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వచ్చాయి.ఆయన సంస్థలకు క్షేత్ర స్థాయిలో గ్రౌండింగ్ అనుకూలరీతిలో మద్దతుగా నిలవాలన్నారు.మనం ఒప్పందాలు చేసుకున్న సంస్థలు వాటిని పారంభించడానికి కృషి జరగాలన్నారు, గురువారం సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ , ఇంధన, పర్యాటక రంగాల్లోని వివిధ పరిశ్రమలకు భూకేటాయింపులు, అనుమతులపై ఎస్ ఐపిబి సమావేశంలో చర్చ జరిగింది.టీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది.

పరిశ్రమలు వాణిజ్య రంగానికి చెందిన 11 ప్రాజెక్టులు, ఇంధన రంగంలో 7, పర్యాటక రంగంలో 3,ఐటీ, ఫుడ్‌ప్రాసెసింగ్ రంగాల్లో ఒక్కోటి చొప్పున ప్రాజెక్టులు ఎస్ఐపిబి ఆమోదం పొందాయి. మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఇప్పటి వరకూ జరిగిన ఎస్ఐపిబి సమావేశాల్లో 109 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీ లో 7, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,74,238 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. అలాగే 5,05,968 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు లాంటి మౌలిక సదుపాయాలతో పాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాజెక్టుల విషయంలోనూ సమీకృత ప్రణాళికల్ని అమలు చేయాల్సిందిగా సిఎం ఆదేశాలు జారీచేశారు. శ్రీశైలంలో దేవాలయంతో పాటు భారీ నీటి ప్రాజెక్టు కూడా ఉందని ఎక్కువమంది పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఆస్కారం ఉండేలా సమీకృత పర్యా >>2

# ట్రాన్స్‌పోర్టు వాహనాలపై గ్రీన్‌టాక్స్ తగ్గింపు

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సరకు, ప్రజా రవాణా వాహనాలపై గ్రీన్ ట్యాక్స్ రూపంలోఉన్న భారాన్నితగ్గిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. గత ప్రభుత్వంలో వివిధ వాహనాలకు ఏటా గరిష్ఠంగా రూ.20 వేల వరకు హరిత పన్ను విధించగా, కూటమి ప్రభుత్వం దీన్ని సవరించి ఏడాదికి రూ.1,500, రూ.3 వేలు చొప్పున 2 స్లాబ్‌ల్లో వసూలు చేసేలా కొత్త విధానం తీసుకొచ్చిందని అధికారులు తెలుపుతున్నారు. సరకు రవాణా (లారీలు, వ్యాన్‌లు), ప్రజా రవాణా (బస్సులు, మినీ బస్సులు) ఏడేళ్ల తర్వాత ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలంటే ఏటా హరిత పన్ను చెల్లించాలి. గతంలో ఈ పన్ను రూ.200 మాత్రమే ఉండేది. కాలం చెల్లిన వాహనాలను తగ్గించాలని దీన్ని పెంచుకునేలా కేంద్రం వెసులుబాటు ఇచ్చింది. దీన్ని ఆసరాగా తీసుకున్న జగన్ ప్రభుత్వం 2022 జనవరి నుంచి రాష్ట్రంలో హరిత పన్నును భారీగా పెంచింది. 7 నుంచి పదేళ్ల వాహనాలకు సగం త్రైమా >>2



# అది అవినీతి 'మేఘా'ల ప్రాజెక్టు

# మేఘా కృష్ణారెడ్డి జేబుకోసమే బనకచర్ల

- ఎపికి ఎలాంటి ప్రయోజనం లేదు
- ఢిల్లీ మీటింగ్‌లో మొదటి చర్చ దానిపైనే
- గోదావరి జలాలను రేవంత్ చంద్రబాబుకు గిఫ్ట్‌గా ఇచ్చిండు
- టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయి
- అవసరమైతే ఢిల్లీలో పోరాటం: జాగృతి అధ్యక్షురాలు, తెలంగాణ ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై17:** రెండు తెలుగు రాష్ట్రాల్లో నీటి చుట్టూ రాజకీయ మంటలు రాజుకుంటున్నాయి. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏలాంటి ప్రయోజనం లేదని, కాంట్రాక్టర్ మేఘాకృష్ణారెడ్డి జేబులు నింపేందుకు గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును తెరమీదకు తీసుకొచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మేఘాకృష్ణారెడ్డి కోసమే బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకొచ్చారని, బనకచర్ల ప్రాజెక్టుతో ఎపి ప్రజలకు ఎలాంటి లాభం లేదని,మేఘాకృష్ణారెడ్డి చేతికి బనచర్ల ప్రాజెక్టు నిర్మాణ కాంట్రాక్టు అని వ్యాఖ్యలు చేశారు.

బనకచర్ల ప్రాజెక్టును తెర మీదకు తీసుకురావడం వెనుక మేఘాకృష్ణారెడ్డికి కాంట్రాక్టు ఇచ్చేందుకేనని, ఈ ప్రాజెక్టుతో ఎపి ప్రజలకు ప్రయోజనం లేకపోగా కేవలం మేఘా కృష్ణారెడ్డి ప్రయోజనం కలిగించే ప్రణాళిక ఉందన్నారు. ఆంధ్ర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా...మీ సోదరిగా ఆంధ్రా పొలాలకు సాగునీరు అందాలని కోరిక నాకూ ఉంది, కానీ బనకచర్ల ప్రాజెక్టు ఇప్పటికే నీళ్లు వస్తున్న ఆయకట్టుకు మళ్లీ నీళ్లు ఇచ్చేటటువంటి ప్రాజెక్టును డిజైన్ చేశారు తప్ప ఇందులో కొత్తదనం లేదన్నారు. ఎపిలో ఇప్పటికీ కూడా నీళ్లు రానటువంటి ప్రాంతాలకు నీళ్లురావాలని సోదరిగా నేను కోరుకుంటున్నాని చెప్పారు. కానీ ఈ బనకర్ల ప్రాజెక్టు ఓ కుట్రపూరితమైన ప్రాజెక్ట్, కాంట్రాక్టర్ల కోసం కడుతున్న ప్రాజెక్టు.దాంట్లో వచ్చేటటువంటి కమిషన్ల కోసం కడుతున్న ప్రాజెక్టు అని చెప్పారు. ఇవ్వాల నేను సవాల్ విసురుతున్నానని, కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ కాంట్రాక్టు మేఘాకృష్ణారెడ్డికి ఇవ్వడం జరుగుతుందన్నారు. మేఘాకృష్ణారెడ్డి కంపెనీ నుంచి తనకు వచ్చేటటువంటి వాటా కోసం మన భవిష్యత్తును గోదావరి జలాల మొత్తాన్ని తాకట్టు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ వచ్చారని పేర్కొన్నారంటూ ఢిల్లీలో ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశంపై వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లింది మేఘా కంపెనీ >>2

# వల్లభనేనికి సుప్రీంలో చుక్కెదురు

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** అక్రమ మైనింగ్ కేసులో వైఎస్సార్సీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టేసింది. ఈ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీం తప్పుబట్టింది. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు మెరిట్స్‌లోకి, పీటీ వారెంట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఇరువురు వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టును ఆదేశించింది సుప్రీం. వారం రోజుల్లో కౌంటర్ >>2

# హైదరాబాద్-విజయవాడ రహదారి ఆరు లేన్లుగా విస్తరణ

### కేంద్రం అధికారికంగా ప్రకటన



**విజయవాడ.జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి 65ని గొల్లపూడి వరకు విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా అంగీకరించింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ అధికారికంగా ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌కు (చిన్ని) లేఖ రాశారు. ఈ రహదారిని గొల్లపూడి వరకు 6 వరసలుగా విస్తరించాలని పట్టుబడుతూ ఎంపీ శివనాథ్ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు.. దీంతో జాతీయరహదారుల అధికృత సంస్థ అధికారులు దానికి ఆమోదించారు. ప్రస్తుతం పెరిగిన 28 కి.మీ.లతో కలిసి మొత్తం 226 కిలో మీటర్లకు డిపిఆర్ సిద్ధం చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. హైదరాబాద్‌విజయవాడ నేషనల్ హైవే65ను గొల్లపూడి వరకు విస్తరించాలంటూ సిఎం చంద్రబాబు నాయుడు గత నెలలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు. గతంలో ఉన్న ప్రతిపాదన ప్రకారం గొల్లపూడి వరకు ఈ రోడ్డుని 6 వరసలుగా విస్తరించాలని కోరుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సిఎం లేఖ రాశారు.ఈహైవేహైదరాబాద్-విజయవాడకనెక్టివిటీకి సంబంధించినదని, >>2

# సంక్షేమ హాస్టళ్లు ఇంత దుస్థితిలోనా?

- హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- నర్సీపట్నంలోని బాలికల హాస్టల్‌లో 228 మందికి ఒకటే మరుగుదొడ్డి

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ, బిసి, గురుకుల హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిల్లలు చదవుకునే హాస్టళ్ల దుస్థితిపై విస్మయం వ్యక్తం చేసింది. బెడ్లు, బెడ్ షీట్లు, దిండ్లు ఇవ్వడం లేదని, తాగునీరు, పౌష్టికాహారం కూడా సరిగ్గా లేదని ఆక్షేపించింది. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లు మరుగుదొడ్లు, బాత్రూములు లేకపోతే ఎలాగని ప్రశ్నించింది. ఉన్నవి కూడా వాడుకునేలా లేవంది. హాస్టల్ బిల్డింగ్స్ కూలిపోయే





దశలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఏదైనా జరిగితే అందులోని విద్యార్థుల పరిస్థితి ఏంకావాలని అధికారులను నిలదీసింది. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రభుత్వం నిర్వహించే 65 హాస్టళ్లను పరిశీలించిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆఫీసర్ నివేదిక ప్రకారం.. నర్సీపట్నంలోని బాలిక హాస్టల్‌లో 228 మంది విద్యార్థినులుంటే ఒకే ఒక్క మరుగుదొడ్డి, ఒక్కటే బాత్రూమ్ ఉంది. విజయనగరంలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో 33 మంది విద్యార్థులుంటే అసిస్టెంట్ పోస్టులన్నీ ఖాళీగాఉన్నాయి. విజయనగరంలోని ఒక ప్రభుత్వ హాస్టల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ చదివే విద్యార్థినులు 168మంది ఉంటే, 16 మంది ఒకే గదిలో నివాసంఉంటున్నారు. పదిగదులేఉన్నాయి >>2

18-7pg2exHMNWJQE.qxd:18-7pg2exHMNWJQE.qxd 01/01/01 9:09 AM Page 1





గురువారం మల్యాలలో హెచ్‌ఎన్‌ఎస్ఎస్ పంపింగ్‌స్టేషన్‌వద్ద స్విచ్‌ఆన్ చేస్తున్న సిఎం చంద్రబాబు



ఎత్తిపోతలద్వారా నీరు విడుదలవుతున్న దృశ్యం

# సీమకు ఇదే జలహారతి

>> ట్యాంకర్లతో తెచ్చి దమ్మిగేట్లు ఏర్పాటు చేశారని సిఎం ఎద్దేవ చేశారు. శ్రీశైలం మల్లన్న దగ్గర ప్రారంభమయ్యే నీళ్లను తిరుమల వెంకన్న వరకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉందని దేవుళ్లను కూడా అనుసంధానం చేసి జలహారతి ఇద్దామని అదే ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. ఢిల్లీ రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలపై చర్చజరిగిందని సిఎం తెలిపారు. ఎవరు ఏమన్నా రాష్ట్రాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేమన్నారు.

**హంద్రీనీవా సుజల స్రవంతికి నీటిని వదిలిన సిఎం**

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని మల్యాల హెచ్‌ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్దకు మధ్యాహ్నం 1.40 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్ర మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యే, అధికారులు ఘన స్వాగతం పలికారు. జలవనరులశాఖ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, ప్రాజెక్టు యొక్క అలైన్మెంట్ ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాపులను సిఎం తిలకించగా ప్రాజెక్టుకు సంభంధించిన పలు అంశాలు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తకంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి పంపింగ్ స్టేషన్‌లో స్విచ్ ఆన్ చేసి మూడు పంపుల ద్వారా శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేశారు.

అనంతరం హాంద్రీనీవా జలాలకు జలహారతులు ఇచ్చి హార్షధ్వనాల మధ్య పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూర్, ఎంపి బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, జలవనరుల శాఖ సిఇలు ఎస్.కబీర్‌బాష, నాగరాజు,టిజిపి ఎస్ఇ ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఇ పాండురంగయ్య, ఆర్డీవో విశ్వనాథ్, ఇఇలు, డిఇలు తదితరులు పాల్గొన్నారు.

# మేఘా కృష్ణారెడ్డి జేబుకోసమే బనకచర్ల

>> కోసం మేఘా కంపెనీ రూ.85వేల కోట్ల ప్రాజెక్టులో తనకు వచ్చే వాట కోసమేనని పేర్కొన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు,పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఇవన్నీ కూడా బనకచర్ల ప్రాజెక్టు ప్రీఫీజుబులిటీ రిపోర్ట్‌ను రిజెక్ట్ చేశాయని, అయినా సిఎంల సమావేశానికి రేవంత్‌రెడ్డి వెళ్లి, తర్వాత బయటకు వచ్చి ఇదంతా అనధికార సమావేశం, ఇదంతా వట్టిదేనంటున్నారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి తెలంగాణ హక్కులను కాలరాస్తున్నాడని, ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి గోదావరి నీళ్లను చంద్రబాబు గిఫ్ట్‌గా ఇచ్చారని కవిత మండిపడ్డారు. ఢిల్లీ మీటింగ్ లో బనకచర్లపై అసలు చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో మొదట చర్చ జరిగిందే బనకచర్ల మీద అని తనకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. రేవంత్ రెడ్డి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి అని, తెలంగాణ హక్కులను కాలరాస్తోన్న ఆయనకు పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తన స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీ, ఉద్యోగం కాంగ్రెస్ లో అని సీఎం చెప్తుంటారని, ఇంకా కాలేజీలోనే ఉన్నాననుకొని చంద్రబాబుకు గోదావరి నీళ్లను కట్టబెట్టారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో శాలువాలు కప్పుకొని సన్మానం చేయించుకొని రేవంత్ రెడ్డి బలికా బక్రా అయ్యారని, ఆయన ఏం అయినా నష్టం లేదు కాని ఇక్కడ బలి అయ్యేది తెలంగాణ ప్రయోజనాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ మీటింగ్ లో నాలుగు విజయాలు సాధించానని రేవంత్ చెప్పుకుంటున్నారని.. అందులో ఏ ఒక్క అంశం కూడా కొత్తది కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయని.. కేఆర్ఎంబీ ఏపీలో ఉండాలన్నది విభజన చట్టంలోనే ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలంగాణలోని తుపాకులగూడెం నుంచి నదుల అనుసంధానం చేపడితే రెండు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.చంద్రబాబుకు రేవంత్ సద్దిమోస్తున్నారని, తెలంగాణ జాగృతి పక్షాన న్యాయపోరాటం చేసి బనకచర్లను ఆపితీరుతామన్నారు.బనకచర్లపై చర్చించేందుకు ఢిల్లీకే వెళ్లనని చెప్పిన రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్ అఫీషియల్ మీటింగ్ కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. చంద్రబాబు ఎజెండాలో భాగంగానే రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం బనకచర్లపై సరైన రీతిలో చర్యలు తీసుకోకుంటే కలిసివచ్చే పక్షాలతో ఢిల్లీలో పోరాటం చేస్తామన్నారు. ఈనెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని.. బనకచర్లతో పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గుగని కార్మికుడని, ఆయనకు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. ఒక ఎమ్మెల్సీని జనాభా లెక్కల నుంచి తీసేశానని.. ఆయన ఎవరో తనకు తెలియదన్నారు. ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి రావాల్సిందేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు.

## పూర్తి సహకారం

>> టక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలన్నారు. ఆతిథ్య రంగంలో కేవలం హోటల్ గదులకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధ వినోద కార్యకలాపాలు, సేవల రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. ఎక్కడాకూడా మనం పెట్టుబడులకు ముందుకు వచ్చిన వారిని నిరుత్సాహపర్చకూడదన్నారు.ఇప్పటికి మనం సాధించిన పెట్టుబడులు అనితర సాధ్యమైన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీని మనం అనుకున్న సమయానికి పూర్తి చేయాలన్నారు.ఇంధనరంగంలో మనకు ఇంకా పెట్టుబడులు రావాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతో వ్యవహరించేవారికి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. హాజరైన మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, టిజి భరత్, గొట్టిపాటి రవి కుమార్ , అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఇతర శాఖల ఉన్నతాధికారులు ఎస్ఐపీబీకి సమావేశానికి హాజరయ్యారు.

## దుస్థితిలోనా?

>> అని హైకోర్టు చెప్పింది. ఈ ఏడాది సాంఘిక సంక్షేమ, బిసి, గురుకుల హాస్టళ్లు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.633 కోట్లు కేటాయించిందని, అయినా పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ గైడ్‌లైన్స్ ప్రకారం ఎంత మేరకు నిధులు అవసరమో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

# అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు పక్కగా హైటెక్‌సిటీ ఏర్పాటు

## విశాఖ, అనంతపురంలో మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు!

## అమరావతిలో అడుగుపెట్టనున్న మైక్రోసాఫ్ట్: త్వరలో ఒప్పందం

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు పక్కగా హైటెక్ సిటీని ఏర్పాటుచేయాలని టాస్క్‌పోర్టు కమిటీ నిర్దేశించింది. హైటెక్ ఇండస్ట్రియల్ హబ్‌లు అభివృద్ధి చేయాలని టాస్క్ ఫోర్స్ కమిటీ సూచించింది.టాస్క్‌పోర్సు నివేదికను సీఎంవో ప్రజల అవగాహనకు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఢిల్లీ బుధవారం జరిగిన సమావేశంలో టాస్క్‌పోర్జు నివేదికను సీఎం చంద్రబాబు అందజేసింది. దానిలో ఏఐ, సెమీ కండక్టర్లతో పాటు ఇతర స్వర్ణాంధ్ర ప్రదేశ్2047 లక్ష్య సాధన దిశగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి అన్న అంశంపై దేశంలోని అగ్రశ్రేణి పారిశ్రామిక దిగ్గజాలతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటైంది.క్వానిక్స్, సెమీకండక్టర్స్, డ్రోన్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకదృష్టి పెట్టాలని, దాని కోసం తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీ తరహాలో రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో సమీకృత ఐటీ పార్కులు, ఇంక్యుబేషన్ సెంటర్లు ఏర్పాటుచేయాలని, అభివృద్ధి, పరిశోధన వంటి నిర్దిష్టమైన విభాగాల్లో పనిచేసే సంస్థలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ సూచించింది. రాజధాని అమరావతి చుట్టుపక్కల మెడిసిటీని అభివృద్ధి చేయాలని పేర్కొంది. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కోఛైర్మన్‌గా ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ రూపొందించిన 360 పేజీల రిపోర్టును సీఎం చంద్రబాబు దిల్లీలో విడుదల చేశారు. ఆ రిపోర్టులోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్ర స్థూల ఉత్పత్తి లో 72 శాతం విశాఖపట్నం, ఏలూరు, ఎన్టీఆర్,కృష్ణా, తిరుపతి వంటి 15 జిల్లాల నుంచే వస్తోంది. ఆయా జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, రోబోటిక్స్, డేటా సెంటర్లు, ఏఐ, లాజిస్టిక్స్, లైఫ్‌సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్, మెరైన్, ఆక్వాకల్చర్, బ్లూ ఎకానమీ, థీమ్ ఆధారిత పర్యాటకం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. పారిశ్రామిక రంగానికి ప్రభుత్వ విధానాలన్నీ సరిగ్గా అమలయ్యేలా చూసేందుకు, ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తొలగించేందుకు, అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వ, పారిశ్రామికరంగ ప్రతినిధులతో పర్యవేక్షణ విభాగాన్ని ఏర్పాటుచేయాలి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన పీ4 విధానం చాలా ఉపయోగపడుతుంది. ఇలాంటి విధానాల్ని అందిపుచ్చుకోవాలి. రాష్ట్రాభివృద్ధి లక్ష్యానికి రుణాలు అడ్డంకిగా మారకుండా చూసుకోవాలి. ద్రవ్యనియంత్రణ చట్ట నిబంధనల అమలు చేసేందుకు స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలి. నీతి ఆయోగ్‌తో కలసి స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ నెలకొల్పాలి. రెవెన్యూ వ్యయాలకు రెవెన్యూ రాబడిని మాత్రమే ఖర్చుచేయాలి. అప్పుల ద్వారా తెచ్చిన నిధుల్ని మూలధన వ్యయంపై వెచ్చించాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ కాన్సెప్ట్‌ను ప్రమోట్ చేయాలి. టెక్నాలజీ, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో అవకాశాల్ని అందిపుచ్చుకునేందుకు వరల్డ్ క్లాస్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటుచేయాలి. సెమీకండక్టర్లు, ఎనర్జీ స్టోరేజ్, సోలార్ సెల్స్, ఫ్యాబ్స్, డిస్‌ప్లే యూనిట్‌లు వంటి హై ఎండ్ ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తి పరిశ్రమల్ని నెలకొల్పడంపై దృష్టిపెట్టాలి.

రైతు ఉత్పాదక సంస్థల బలోపేతం చేయడం, ఎగుమతులకు అనుగుణంగా అధిక విలువ కలిగిన ఉత్పత్తుల తయారీ, సీఫుడ్ పార్కులు, ప్యాకేజింగ్ టెక్నాలజీ, కోల్డ్‌చైన్, ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్, వ్యవసాయ పరికరాల తయారీ పీసీబీలు, విడిభాగాలు తయారీ, ఐటీ, హార్డ్‌వేర్ డిజైన్, మొబైల్ కాంపొనెంట్స్, బ్యాటరీలు, సోలార్‌సెల్స్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, మాడ్యూల్స్, టెలికం పరికరాలు తయారీ మౌలిక వసతులు,విశాఖపట్నం, అనంతపురంలలో మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, రాష్ట్రంలోని పోర్టుల అనుసంధానంతో పాటు ఆధునికీకరణ, పోర్టు ఆధారిత పరిశ్రమలు, తీరప్రాంతాల అభివృద్ధి, నౌకారవాణా, ఉపరితల జలరవాణా నీలి ఆర్థిక వ్యవస్థ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో విస్తృత అవకాశాలు కల్పించాలి.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 5 ఎపి నగరాలు

>> నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్రలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల జనాభా కన్నా ఎక్కువగా ఉన్న జాబితాలో విజయవాడ నగరపాలక సంస్థ, ఇండోర్, సూరత్, నవీ ముంబై తర్వాత చేరుకోవడం ఇదే మొదటిసారని, విజయవాడకు మరో పురస్కారం గార్బేజ్ ఫ్రీ సిటీ కేటగిరిలో సెవన్‌స్టార్ రేటింగ్ వచ్చిందని, 3 లక్షల నుండి 10 లక్షల జనాభాలో గుంటూరు,50 వేల నుండి మూడు లక్షల జనాభా కేటగిరిలో తిరుపతి ఈ పురస్కారాలను అందుకున్నాయన్నారు. స్పెషల్ కేటగిరిలో జీవిఎంసీ, మినిస్టీరియల్ అవార్డు కేటగిరిలో రాజమండ్రి అవార్డును అందుకుందన్నారు. రాష్ట్రంలో ఐదు నగరాలకు అత్యుత్తమ పురస్కారమైన స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కారం రావడం ఎంతో గర్వకారణమన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 2021 తర్వాత మళ్లీ 2024లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకోవడం ఇది రెండోసారన్నారు. ఇప్పటి వరకు విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ ఉత్తమ స్థానాల్లోనే నిలుస్తున్నందున సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారం దక్కిందని, దీనికి ముఖ్య కారణమైన ప్రజలు,పారిశుద్ధ్య కార్మికులు,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు.కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ సూపర్ స్వచ్ఛత లీగ్‌లో స్థానం దక్కించుకోవాలంటే గత మూడు సంవత్సరాల్లో కనీసం ఒక్క సారైనా ప్రథమ మూడు స్థానాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును గెలిచి ఉండాలని, 2024 సంవత్సరం వరకు మొదటివ 20 స్థానాల్లో నగరంఉండాలని, ఈ నిబంధనల కనుగుణంగా విజయవాడ నగరపాలక సంస్థకు అర్హతలు ఉన్నందున సూపర్ స్వచ్ఛత లీగ్‌లో అత్యుత్తమ స్థానాల్లో ఉన్న ఇండోర్, సూరత్, నవీ ముంబైతో పాటు విజయవాడ నగరపాలక సంస్థ కూడ స్థానం దక్కించుకుందన్నారు. ఈ పురస్కారం తనకు దక్కినప్పటికీ గత మూడు సంవత్సరాలుగా విజయవాడ నగరపాలక సంస్థను ఉత్తమస్థానాల్లో నిలిపిన కమిషనర్లు ప్రసన్న వెంకటేష్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ల పాత్రకూడ ఎంతో ఉందన్నారు. ఇప్పటికీ విజయవాడ నగరానికి వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ ఉందని,స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా గార్బేజ్ ఫ్రీ సిటీలో సెవన్‌స్టార్ వచ్చిందన్నారు. 2024 బుడమేరు వరదల్లో తీవ్ర విపత్తు సందర్భాన్ని ఎదుర్కొన్న విజయవాడ నగరపాలక సంస్థ ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా త్వరగా కోలుకుందని, ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లోనే 15 రోజుల ఉంటూ విజయవాడ నగరం కోసం తీసుకున్న ప్రత్యేక శ్రద్ద దీనికి నిదర్శనమన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి పొంగూరు నారాయణ విపత్తు సమయంలో రాష్ట్రంలో ఉన్న పలు ప్రాంతాల నుండి 32 సీనియర్ మోస్ట్ ఐఎఎస్ ఆఫీసర్లు,200 మంది అధికారులను,10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో విజయవాడ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకై ప్రత్యేక శ్రద్ద వహించడం,సూపర్ స్వచ్ఛత లీగ్‌లో పురస్కారం అందుకోవడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ముఖ్యంగా ఎంఎ యుడి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్, డాక్టర్ పి.సంపత్‌కుమార్, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఎండి వి.అనీల్‌కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక 2024లో స్వచ్ఛసర్వేక్షన్‌లో సహకరించిన ప్రజలు, ఎన్జీఓలు, రెసిడెన్స్ వెల్ఫేర్‌సొసైటీలు,సిబ్బంది, అధికారులు, మీడియా మిత్రులు,విజయవాడ నగరంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డెలిగేషన్‌లో భాగంగా అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి.చంద్రశేఖర్,ఎస్ఈ ప్రాజెక్ట్స్ పి.సత్య కుమారి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస ,పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ రజియాసబీనా, శానిటరీ సూపర్‌వైజర్ శివరాంప్రసాద్, శానిటరీ ఇనస్పెక్టర్ బిఎ ప్రసాద్,శానిటరీ వర్కర్స్ శ్యామ్యూల్,ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ రామారావులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

18-07-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
అష్టమి సా.5.00
అశ్వని రా.2.13
వర్జ్యం : ఉ.11.10-12.40
దు.ఉ.8.20-9.12, 2) మ.12.40-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త కార్యక్రమాలు అప్రయత్నంగా పూర్తికాగలవు.

**వృషభం :** పనులు సాఫీగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుండును.

**మిథునం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** భూముల విషయాలలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కరించుకొంటారు.

**సింహం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**కన్య :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** బంధువులతో అకారణంగా విరోధాల ఏర్పడవచ్చు. ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి. రాజకీయ, పారి శ్రామిక రంగాలలోని వారికి అన్ని విధాలా అనుకూలం.

**ధనుస్సు:** వివాదాలకు చాలా దూరంగా వుండటం అన్నివిధాలా మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మకరం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో నిదానం అవసరం. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జగన్.. పోలీసుల్ని బెదరించడం సరికాదు

## పోలీసు అధికారుల సంఘం

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం జగన్.. డిఐజి స్థాయి అధికారులను మాఫియా డాన్‌లతో పోల్చడం అత్యంత దారుణమని రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివని అన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలోనూ ఇదే పోలీసులు పనిచేసిన విషయం జగన్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా, న్యాయ బద్ధంగా విధులు నిర్వహిస్తామన్న శ్రీనివాసరావు..అభ్యంతరాలుంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలి కాని, ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఐపిఎస్ సిద్ధార్థ్ కౌశల్ వీఆర్ఎస్‌పైన జగన్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని స్పష్టం చేశారు. పోలీసుల్ని బెదిరించడం సరికాదన్నారు.

# ఆనందం.. ఉద్విగ్నం.. అద్భుతం!

>> శుభాంశు శుక్లా ఇంటికి వచ్చాక తనకు ఇష్టమైన ఆహారాన్ని వండేందుకు ఇప్పటికే ప్లాన్ చేసుకున్నట్లు ఆయన భార్య కమ్నా తెలిపారు. ఇప్పుడు శుభాంశు సురక్షితంగా భూమిపైకి తిరిగి వచ్చినందుకు సంతోషంగా ఉంది. ఇప్పుడు మేం భూమిపై మునుపటి జీవితాన్ని కొనసాగించడంపైనే దృష్టి పెడతాం. ఈ అద్భుత ప్రయాణం తర్వాత మేం మళ్లీ కలుసుకోవడమే మాకు పెద్ద పండుగ లాంటిది. అంతరిక్షంలో ఉన్నప్పుడు శుక్లా ఇంటి ఆహారాన్ని ఎంతగా మిస్‌అయ్యాడో నాకు తెలుసు. ఇంటికి వచ్చాక తనకు ఇష్టమైన వంటకాలను చేసేందుకు నేను ఇప్పటికే సిద్ధం ప్లాన్ చేసుకున్నా అని కమ్నా తెలిపారు. శుభాంశు 18 రోజుల అంతరిక్షయాత్రలో తనతో మాట్లాడిన ఫోన్‌కాలే అత్యంత ఆనందగా అనిపించిందని కమ్నా తెలిపారు. స్పేస్ స్టేషన్‌కు చేరిన వెంటనే వచ్చిన శుభాంశు కాల్ అద్భుతంగా అనిపించింది. ఆయన స్వరం వినడం, సురక్షితంగా ఉన్నాడని తెలుసుకోవడం నాకు అన్నింటికంటే గొప్ప విషయం. లక్నోలోని త్రివేణి నగరంలో ఉన్న శుభాంశు ఇంటి చుట్టూ ఆయన ఫొటోలతో అభినందన సందేశాలతో పోస్టర్లు నిండి ఉన్నాయి. ఆయన కుటుంబ సభ్యులు ఆనందంతోఉన్నారు. ఇదే మాసెలబ్రేషన్స్. దేశం నలుమూలల నుంచి వచ్చిన ఆదరణకు, ప్రేమకు మేం ఎంతో కృతజ్ఞతగా ఉన్నామని కామ్నా చెప్పారు. హూస్టన్‌లోని పునరావాస కేంద్రంలో ఉన్న శుభాంశు శుక్లా, బుధవారం సాయంత్రం తనకుటుంబాన్ని కలుసుకున్నారు. తన కుటుంబాన్ని కలుసుకోవడం ఇంటికి తిరిగి వచ్చిన అనుభూతి వచ్చిందని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. తన భార్యను, కుమారుడి హత్తుకున్న ఫొటోలను షేర్ చేశారు. ఇది సవాలుతో కూడిన ప్రయాణం. అందుకోసం నేను రెండు నెలలు క్వారంటైన్‌లో గడిపాను. క్వారంటైన్‌లో ఉన్న సమయంలో నా కొడుకు 8 మీటర్ల దూరంలో ఉండాల్సి వచ్చింది. నీ చేతులపై క్రిములు ఉంటాయని తన తండ్రిని తాకకూడదని నా కుమారుడికి చెప్పేవారు. నా దగ్గరకు వచ్చిన ప్రతిసారి నాన్నను తాకడానికి నేను చేతులు కడుక్కోవచ్చా అని అడిగేవాడు. అది చాలా కష్టంగా అనిపించేది. కొన్నిసార్లు మనం బిజీగాఉంటాం. మన జీవితాల్లోని వ్యక్తులు ఎంత ముఖ్యమైన వారో మర్చిపోతుంటాము. ఈరోజు నాకు ఎంతో ఇష్టమైన వారినికలిశాను. అంతరిక్ష ప్రయాణాలు మాయాజాలంగా అనిపిస్తాయి. అయితే మనుషుల వల్లే అవి అలా మారాయని శుభాంశు రాసుకొచ్చారు.

# ఆరు లేన్లుగా విస్తరణ

>> గొల్లపూడి వరకు విస్తరిస్తేనే ప్రయోజనం ఉంటుందని లేఖలో సిఎం చంద్రబాబు వివరించారు. హైదరాబాద్ నుంచి మల్కాపూర్ వరకు 40 కిలోమీటర్లు 6 లైన్లుగా ఉంది. మల్కాపూర్ నుంచి విజయవాడ శివారు గొల్లపూడి వద్ద పశ్చిమ బైపాస్ వరకు 226 కిలోమీటర్లు ఇప్పుడున్న 4 వరుసల స్థానంలో 6 లైన్లుగా విస్తరించేలా గతంలోనే ప్రతిపాదన ఉంది. తాజాగా ఈ రహదారికి మార్గం సుగమం అయింది. 65 విస్తరణ మొదట ప్రతిపాదనల ప్రకారం మల్కాపురం నుంచి విజయవాడ శివారులోని గొల్లపూడి దగ్గర పశ్చిమ బైపాస్ వరకు ఇప్పుడున్న 226 కిలోమీటర్లు నాలుగు నుంచి ఆరు వరుసలుగా విస్తరించాలి. దీనికి 8,000 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేసి డిపిఆర్ సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గొల్లపూడి వరకు కాకుండా అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు క్రాస్ అయ్యే కంచికచర్ల వరకే విస్తరించే ప్రతిపాదనను హైవే అథారిటీ అధికారులు లేవనెత్తారు. దీంతో విస్తరణ 226 కిలో మీటర్ల నుంచి 198 కి.మీ. తగ్గిపోయింది. ఈ ఆలోచనను ఎంపి శివనాథ్ తీవ్రంగా వ్యతిరేకించి, సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. సిఎం సైతం గొల్లపూడి వరకు ఆరు వరుసలు చేయాలని కేంద్రమంత్రికి లేఖ రాశారు. ఫలితంగా ప్రస్తుతం ఈ రహదారి విస్తరణకు సాకారమైంది.ఈ రహదారి విస్తరణతో పాటు పాత డిపిఆర్‌లో ఉన్న అంశాలు కూడా సాకారం కానున్నాయి. గొల్లపూడి మీదుగా వెళుతున్న విజయవాడ పశ్చిమ బైపాస్‌ను ఈ జాతీయ రహదారికి అనుసంధానం చేస్తారు. దీని వల్ల హైదరాబాద్-విజయవాడతో పాటు, హైదరాబాద్-చెన్నై మార్గాన్ని కూడా అనుసంధానం చేసినట్లు అవుతుంది. ఇబ్రహీంపట్నం దిగువ వరకు పశ్చిమ బైపాస్ వస్తోంది. దీంతో పాటు పరిటాల, ఐతవరం తదితర ప్రాంతాల్లోనూ బైపాస్‌లు రానున్నాయి. ఇబ్రహీంపట్నం రింగ్ దగ్గర నిర్మాణానికి సమస్య ఉన్నందున విటిపిఎస్ కాలువ వరకు ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లే విబి30 కూడా అనుసంధానం అవుతుంది. ఇలా గొల్లపూడి వరకు రోడ్డు విస్తరించడం వల్ల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు జరుగుతాయి.

# గ్రామీణ పరిశ్రమలకు కేంద్రం చేయూత

>> ధ్యంలో ఆహార ప్రాసెసింగ్ రంగంలో విలువ వృద్ధి, పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించుటానికి కేంద్రం ద్వారా ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ప్రాజెక్టులను రూపొందించి అమలుచేస్తుందన్నారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తికి సమీపంలోని ఐఐటిలో ఓ యూనిట్‌ను మంజూరు చేసామన్నారు.ఇక్కడ 90 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన యూనిట్‌ను ప్రారంభించటం తన అదృష్టంగా భావిస్తున్నానని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పాసెసింగ్ యూనిట్‌కు మెప్సి సహకారంతో ఏర్పాటు చేసామన్నారు.ఇదొక ఆదర్శ ప్రాజెక్టుగా నిలుస్తుందన్నారు. రెండు పుణ్యక్షేత్రాల మధ్య ఓ ఆశ్రమం వద్ద ఏర్పాటు చేసిన పరిశ్రమ దేశంలోని ఇతర పరిశ్రమలకు ఆదర్శంగా నిలుస్తుందని కేంద్ర మంత్రి పాశ్వాన్ అభిప్రాయం వ్యక్తం చేసారు. ఇది 'ఆత్మనిర్బర్ భారత్' మరియు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయటం అనే లక్ష్యాలకు అనుగుణంగా ఏర్పాటు చేసామన్నారు. తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ,రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి అందించిన ప్రతిపాదనపై సానుకూలంగా స్పందిస్తూ పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.

**గ్రామీణ పరిశ్రమలకు ప్రోత్సాహం: డైరెక్టర్**

ఐఐటిలో కామన్ ఇంక్యూటేషన్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా డైరెక్టర్ కెయన్ సత్యనారాయణ మాట్లాడుతూ 90 ఎకరాల విస్తీర్ణంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.3.5కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.ఈ నిధులను మెప్సి ద్వారా రూ.2.75కోట్లు, తిరుపతి ఐఐటి ద్వారా రూ.1.20కోట్లు ఖర్చుచేసినట్లు వివరించారు. పంటలకు నిలయమైన ఈ ప్రాంతంలో ఈ ఏర్పాటుతో గ్రామీణ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఇక్కడ, టమోటా, మామిడి, జామ వంటి పంటలను ప్రాసెసింగ్ వ్యాల్యూయాడిషన్ చేయబడుతుందన్నారు.గ్రామీణ పంటలకు ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. ఇందుకు మార్కెటింగ్ సదుపాయాలను కూడా కేంద్ర ప్రభుత్వం ఓ సంస్థను సూచించినట్లు వివరించారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర,కేంద్ర ఆహార ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

# ట్రాన్స్‌పోర్టు వాహనాలపై గ్రీన్‌టాక్స్ తగ్గింపు

>>సిక పన్ను విలువ, 10 నుంచి 12 ఏళ్ల వాటికి ఒక త్రైమాసిక పన్ను విలువ, 12 ఏళ్లు దాటితే రెండు త్రైమాసిక పన్నుల విలువ మేర చెల్లించేలా ఆదేశాలు జారీ చేసింది.

దీంతో ఆయా వాహనాల కేటగిరీ, వాటి వయసు బట్టి కనిష్ఠంగా రూ.800 మొదలుకొని గరిష్ఠంగా రూ.20 వేల వరకు ఏటా చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. గతంలో 2018- 19, 2019- 20లలో హరిత పన్ను కింద ఏడాదికి రూ.5 కోట్ల వరకు రవాణాశాఖ రాబడి ఉంటే, జగన్ ప్రభుత్వంలో 2022-23లో రూ.89.96 కోట్లు, 2023-24లో రూ.102.94 కోట్లకు రాబడి వృద్ధి అయింది.పెంచిన హరిత పన్ను తలకుమించిన భారమైందని దీనిని తగ్గించాలంటూ ఏపీ లారీ యజమానుల సంఘం పాదయాత్రలో లోకేశ్‌కు విజ్ఞప్తి చేసింది. అధికారంలోకి వచ్చాక పన్ను తగ్గిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ప్రస్తుత విధానం తీసుకొచ్చారు. హరిత పన్ను తగ్గించడం వల్ల ప్రభుత్వానికి ఈ ట్యాక్స్ ద్వారా వచ్చే రాబడిలో ఏటా రూ.50.53 కోట్లు తగ్గనుంది. హామీ ఇచ్చినట్లుగా హరిత పన్ను తగ్గించడంతో ఎంతో ఊరట కలిగిందని ఏపీ లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు తెలిపారు.

# వల్లభనేనికి సుప్రీంలో చుక్కెదురు

>> దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వతరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. కోర్టుకు చెప్పారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ఏపీ హైకోర్టును సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో గన్నవరం నియోజకవర్గం పరిధిలోని బాపులపాడు, గన్నవరం, విజయవాడ గ్రామీణ మండలాల పరిధిలో వల్లభనేని వంశీ, ఆయన అనుచరులు గనులను కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్లకు పైగా నష్టం కలిగించారంటూ కృష్ణా జిల్లా గనులశాఖ అధికారి (ఎఫ్ఏసీ) పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయా వ్యక్తులకు తెలియకుండా వారి పేర్లపై ఫోర్జరీ పత్రాలు సృష్టించి సహజ వనరులను దోచుకున్నారని పేర్కొన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం చేపట్టిన విచారణలో వంశీ పాత్ర ఉన్నట్లు తేలిందన్నారు.గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, భూ కబ్జా, నకిలీ ఇళ్ల పట్టాల కేసు ఇలా వివిధ కేసుల్లో దాదాపు 137 రోజుల పాటు జైలులోఉన్న వంశీ ఇటీవలేవిడుదలయ్యారు. ఆయనపైనమోదైన కేసుల్లో కొన్నింటికి ముందస్తు బెయిల్, మరికొన్నికేసుల్లో షరతులతోకూడిన బెయిల్‌లభించడంతో జైలునుంచి బయటకు వచ్చారు.

18-07Pg3exHMNWJQERPCL.qxd:18-07Pg3exHMNWJQERPCL.qxd 01/01/01 9:08 AM Page 1



# ఆహార పదార్థాలు, మందుల నాణ్యతపై నిఘా పెంచాలి



- మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ.జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆహార పదార్థాలు, మందుల నాణ్యతపై నిఘా పెంచాలితక్షణమే .ఖాళీలగా ఉన్న ఖాళీగా భర్తీ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.ఈ రెండు విభాగాలకు రెగ్యులర్ హెచ్వోడీలను నియమించాలికల్తీతో కూడిన ఆహార పదార్థాలు, నాణ్యత లోపించిన మందుల సరఫరా పరిణామాల దృష్ట్యా ఈ రెండు విషయాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) మరియు కల్తీ మందుల సరఫరాను నియంత్రించే డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డిసిఎ) విభాగాల్లో వివిధ శ్రేణుల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని మంత్రి సూచించారు. మంత్రిత్వ శాఖలోని పలు విభాగాల పనితీరును ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబుతో రెండున్నర గంటలకు పైగా గురువారంనాడు వెలగపూడిలోని ఏపి సచివాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షించారు. కల్తీ ఆహార పదార్థాలు, మందుల సరఫరాకు పాల్పడే వారిలో భయాన్ని కలిగించేలా తరచూ తనిఖీలు చేపట్టడానికి నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని, ఈ దిశగా కార్యాచరణ ప్రణాళికను చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ విషయంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐపిఎం, డిసిఎ విభాగాలకు దీర్ఘకాలంగా రెగ్యులర్ విభాగాధిపతులు లేకపోవడంతో ఈ శాఖల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని మంత్రి అన్నారు. డిజిపి స్థాయి పోలీసు అధికారి ఆధ్వర్యంలో డిసిఎ పనిచేయాల్సి ఉన్నందున, ఉన్నతాధికారుల కొరత ఉన్న నేపథ్యంలో ఐజిపి స్థాయి అధికారిని డైరెక్టర్ జనరల్ డిసిఎగా నియమించేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.

ఐపిఎంకు డైరెక్టర్ పోస్టు ఇప్పటివరకు మంజూరు కానందున, ఈ విభాగానికి మంజూరై ఖాళీగా ఉన్న కొన్ని స్థానాల్ని సరెండర్ చేసి డైరెక్టర్ పోస్టును సృష్టించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచడానికి వివిధ స్థాయిల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి సమగ్ర నియామక ప్రణాళికను రూపొందించి నియామకాలు చేపట్టాలని మంత్రి సూచించారు.



# స్మార్ట్‌సిటీలో వ్యర్థరహిత రైల్వేస్టేషన్‌గా తిరుపతి

**తిరుపతి,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా రూపుదిద్దు కుంటున్న తిరుపతి రైల్వేస్టేషన్‌ను వ్యర్థ రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకోసం స్టేషన్ కన్సల్టేషన్ కమిటీ ఏర్పాటై తగిన నిర్ణయాలు తీసుకుంటోంది. గురువారం ఉదయం తిరుపతి రైల్వేస్టేషన్ మేనేజర్ చిన్నప్పరెడ్డి అధ్యక్షతన రైల్వే చీప్ ఆరోగ్యఅధికారి డాక్టర్ మురళీకృష్ణ, డివిజనల్ రైల్వే కమిటీ సభ్యుడు సాకం కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్‌బి హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్ బాబు, ఎన్.యువ రాజు లూనాయుడు, సాకం జయప్రసాద్, కె.గిరిజ ,ఎస్.సోముశంకర్, ఎస్.ముబారక్ బాషా ,బి.సప్తగిరిరాజు సమావేశమయ్యారు. తిరుపతికి దేశం నలుమూలల నుండి నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వస్తున్నారని, దీంతో తిరుపతి రైల్వేస్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రైల్వేస్టేషన్ నుండి ప్రధాన ప్రాంతాలకు చేరుకునేందుకు స్పష్టమైన దిశా సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెంట్ల నియంత్రించి, యాత్రికులకుసేవలందించేంలా చూడాలన్నారు. తిరుపతి నుండి మరిన్ని స్టేషన్‌లకు రైలు మార్గాలను విస్తరించాలని, మెరుగైన సేవలందించేలా ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలని సమావేశంలో సభ్యులు నిర్ణయించి తీర్మానించారు.

# సేంద్రియ విధానాల ద్వారా పంటల సాగుకు కార్యాచరణ ప్రణాళిక

## వ్యవసాయ శాఖ సంచాలకుడు ఢిల్లీ రావు

**విజయవాడ, జూలై17,ప్రభాత వార్తప్రతినిధి:** సేంద్రియ విధానాల ద్వారా పంటల సాగుకు తిరిగి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా లక్ష్యసాధనకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వ్యవసాయ శాఖ సంచాల కుడు ఢిల్లీ రావు తెలిపారు. పొలంపిలుస్తోంది కార్యక్రమము ద్వారా ముమ్మర ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. గురువారం నాడు రాష్ట్ర వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో రసాయనిక ఎరువుల వినియోగంను తగ్గించే ప్రత్యామ్నాయ పద్ధతులను,వాటి ప్రయోజనాలను తెలిపే గోడ పత్రికను ఢిల్లీ రావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఢిల్లీ రావు మాట్లాడుతూ రాష్ట్రములో సాలీనా 36.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగిస్తున్నారని వాటి వినియోగంలో 4 లక్షల మెట్రిక్ టన్నులను అనగా 11 శాతం మేర తగ్గించేలా తీవ్ర కృషి చెయ్యాలని తద్వారా వినియోగాన్ని 32.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ ను ఆదేశించారని తెలిపారు ఆ లక్ష్యాన్ని సాధించేదిశగా కార్యాచరణను తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఒకలక్ష మెట్రిక్ టన్నులను ,వివిధ రకాల సేంద్రీయ ఎరువులైన వర్మికంపోస్ట్,పశువుల ఎరువు , పచ్చి రొట్ట ఎరువులు తదితర వాటిని నేలకు అందించడం ద్వారా మరొక లక్షన్నర టన్నులను తగ్గించే ప్రత్యామ్నాయ అంశమని మరియు జీవన ఎరువులైన నైట్రోబాక్టీరియా ,ఫాస్ఫో బాక్టీరియా ,వేప పిండి ,నూతనముగా ప్రవేశపెట్టిన నానో ఎరువులైన నానో యూరియా, నానో డిఏపి తదితరములను వాడి ,రసాయనిక ఎరువుల వినియోగం లో చాలా సులభముగా 11 శాతం మేర తగ్గించవచ్చని ,తద్వారా లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు .రైతులు ఎరువుల వాడకంలో సమతుల్యత పాటించకుండా విచక్షణ రహితముగా ముఖ్యముగా నత్రజని సంబంధిత ఎరువు అయిన యూరియాను వరి ,మొక్కజొన్న పంటలలో ఎక్కువగా వాడకం వల్ల పైర్లలో మెత్త దనం, సున్నితత్వం పెరిగి తెగుళ్లు,పురుగులు ఎక్కువగా ఆశించి పంటలను దెబ్బతీస్తున్నాయని తెలిపారు.



సేంద్రీయ విధానాల ద్వారా పంటలకు సాగు ప్రాధాన్యత వివరించే గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వ్యవసాయశాఖ సంచాలకులు ఢిల్లీరావు

# ఎర్రచందనం స్మగ్లర్‌కు జామీను ఇచ్చిన వ్యక్తికి జైలు

**తిరుపతి,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** అసాంఘిక కార్యకలాపాల క్రింద జాతీయ అటవీ సంపదను కొల్లగొట్టి అక్రమరవాణా చేసిన ఎర్రచందనం స్మగ్లర్ ముద్దాయి కోర్టుకు హాజరుకాకపోవడంతో, ముద్దాయికి జామీను ఇచ్చిన వ్యక్తికి 6నెలలు జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అంతేగాక 25వేల రూపాయలు జరిమానా అయినా చెల్లించాలని ఆర్ఎస్ఎస్ అదనపు న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ నరసింహమూర్తి తీర్పువెలువడించారు. ఎర్రచందన అక్రమరవాణా కేసు నంబర్ 08/2016లో కర్నాటకకు చెందిన ఆసిఫ్‌ఆలీషేక్(34) అరెస్టుకాబడ్డాడు. అతనికి రేణిగుంట మండలానికి చెందిన కె.వెంకటరమణ జామీను ఇచ్చాడు. ముద్దాయి కోర్టుకు వాయిదాలకు హాజరుకాకపోవడంతో జామీను ఇచ్చిన వెంకటరమణకు ఆరునెలలు జైలుశిక్ష,లేదా 25వేల రూపాయలు జరిమానా చెల్లించాలని వెల్లడించారని ఆర్ఎస్ఎస్ ఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపారు. ఎర్రచందనం అక్రమరవాణా కేసుల్లో ముద్దాయిలకు జామీను ఇచ్చే ముందు అప్రమత్తంగా ఉండాలని, జామీను ఇచ్చి జైలుపాలు కావద్దని ఆయన హెచ్చరించారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

## - విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎరువులు అక్రమంగా నిల్వ చేసినా, అధిక ధరలకు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎపి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ హెచ్చరించింది.విత్తనాలు, ఎరువుల వ్యాపారులు నిబంధనలకు లోబడి వ్యాపారం నిర్వహించుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో వివిధ షాపులపై వ్యవసాయశాఖతో కలిసి నిర్వహించిన ఉమ్మడి తనిఖీల్లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన తనిఖీల్లో రూ.30 కోట్ల విలువైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలు నిలిపివేసినట్లు, 27.78 లక్షల విలువైన ఎరువులు సీజ్ చేసినట్లు తెలిపింది. మొత్తం 450 షాపుల్లో తనిఖీలు చేసినట్లు పేర్కొంది. 93 విత్తనాల దుకాణాల్లో 86.16 క్వింటాళ్ల విత్తనాల అమ్మకాలు నిలివేసినట్లు, 208 పురుగు మందుల దుకాణాల్లో 1.54 లక్షల లీటర్ల పురుగు మందుల విక్రయాలు నిలిపివేసినట్లు తెలిపింది.

# తిరుమల సమాచారం

# రూ.8.13కోట్లతో టిటిడికి ఐఒసి గ్యాస్‌ప్లాంట్

- లడ్డూప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి గ్యాస్ వినియోగం

## - భూమిపూజలో టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదాల తయారీతోబాటు అన్నప్రసాదాల తయారీకి అవసరమైన గ్యాస్‌ను నిరంత రాయంగా అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు 8.13కోట్ల రూపాయల వ్యయంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ గ్యాస్‌ప్లాంట్ ఏర్పాటుచేయడం జరుగుతుందని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలోని ఔటర్‌రింగురోడ్డులో బాటగంగమ్మ ఆలయా నికి సమీపంలో 1.86ఎకరాల విస్తీర్ణంలో ఈ గ్యాస్ ప్లాంట్‌ను టిటిడి-ఐఒసిఎల్ సంయుక్తంగా నెలకొల్పుతున్నట్లు చెప్పారు. రానున్న ఆరునెలల్లో ఈ పనులు పూర్తయి టిటిడికి లడ్డూప్రసాదాల తయారీ, అన్నప్రసాదాల తయారీకి గ్యాస్ వినియోగం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ నూతన ప్రాజెక్ట్ ఏర్పాటుతో సంవత్సరానికి 1.5కోట్ల రూపాయలు టిటిడికి ఆదా అవుతుందని తెలిపారు. గురువారం ఉదయం ఔటర్‌రింగురోడ్డులో 45మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్యాస్‌స్టోరేజీ కేంద్ర నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్‌కుమార్ భూమిపూజ చేశారు. ప్రస్తుతం టిటిడికి గత రెండు దశాబ్దాలుగా ఐఒసిఎల్ సంస్థ ఎల్పీజిని నిరంతరాయంగా సరఫరా చేస్తోందన్నారు. ఇకపై 30 సంవత్సరాలు ఎల్పీజి సరఫరాకు టిటిడి-ఐఒసిఎల్ మధ్య ఒప్పందం కుదిరిందని ఛైర్మన్ వెల్లడించారు. ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ తిరుమల డంపింగ్ యార్డుప్రాంతంలో 12.05కోట్ల రూపాయలతో బయోగ్యాస్‌ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రతిరోజూ సేకరిస్తున్న 55టన్నుల తడి వ్యర్థాలలో 40 టన్నులు ఐఒసిఎల్ ప్లాంట్‌కు తరలించి రోజుకు వెయ్యికిలోల బయోగ్యాస్ ఉత్పత్తిచేయనున్నామని ఆయన తెలిపారు. ఈ ప్లాంట్‌లో 45మెట్రిక్‌టన్నుల మౌండెడ్ స్టోరేజ్ వెసల్స్, 1,500 కిలోల వేపరైజర్.అగ్నిమాపక యంత్రాంగం,స్ప్రింక్లర్ వ్యవస్థ, రెండు వాటర్ ట్యాంకులు, డీజిల్ జనరేటర్,రిమోట్ ఆపరేటింగ్ వాల్వ్‌లు, గ్యాస్‌లీకేజీ అలారం, ట్యాంక్ లారీ డికాంటేషన్ వ్యవస్థ, సిసిటివి, జిఎంఎస్, టిఎఫ్ఎంఎస్,ఐఎల్ఎస్‌డి వంటి అత్యాధునిక భద్రతా పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఇఇలు సుబ్రమణ్యం, సుధాకర్, డిఇ చంద్రశేఖర్, పిఆర్ఒ నీలిమ ,ఐఒసిఎల్ అధికారులు పాల్గొన్నారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో ఆండాళ్ తిరువడిపురం ఉత్సవం



**తిరుమల,జూలై 17ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ఈనెల 19వతేదీ నుండి 28వతేదీ వరకు ఆండాళ్‌అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ఘనంగా జరగనుంది. ఇందులో భాగంగా ఉత్సవ రోజుల్లో ఉదయం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ ఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం ఆస్థానం నిర్వహిస్తారు. ఈనెల 28వతేదీ సోమవారం ఆండాళ్‌అమ్మవారి శాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30గంటల నుండి 10.30గంటల వరకు గోవిందరాజస్వామివారు, ఆండాళ్‌అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఆరోజు సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8గంటల వరకు గోవిందరాజస్వామి, ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్ళి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం అలిపిరి నుండి రామనగర్‌క్వార్టర్స్‌లోని గీతామందిరం, ఆర్ఎస్ మాఢవీధిలోని విఖనసాచార్యుల ఆలయం, చిన్నజీయర్ మఠం మీదుగా ఆలయానికి చేరుకుంటారు. రాత్రి 8గంటలకు ఆండాళ్‌అమ్మవారి సన్నిధిలో శాత్తుమొర నిర్వహిస్తారు.

# టిటిడిలో సేవలందించడం సంతోషం

## - ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సతీష్



**తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** హిందూధార్మిక సంస్థ,తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత తాము సేవలందించే బాగ్యం కలగడం నిజంగా ఆనందంగా ఉందని, టిటిడితో కలసి ఐఒసిఎల్ గ్యాస్‌ప్లాంట్ నిర్మాణం చేస్తున్నట్లు ఐఒసిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సతీశ్‌కుమార్ తెలిపారు. తమ సంస్థ దేవునికి సేవలందిస్తుండటం, భక్తులసేవ పరమావధిగా భావించామన్నారు. ఆయన గురువారం ఉదయం తిరుమలలో జరిగే కార్యక్రమానికి ముందు సతీష్‌కుమార్ దంపతులు ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని ఆనందనిలయుడ్ని దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# అలిపిరి వద్ద హడలెత్తించిన చిరుత

## - అరవింద్ కంటి ఆసుపత్రి పరిసరాల్లో సంచారం



**తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నడకదారులతోబాటు ఘాట్‌రోడ్డుమార్గాల్లో చిరుతపులులు భక్తులు హడలెత్తిస్తున్నాయి. చిరుతలను జనసంచారంలోకి రాకుండా దూరంగా తరిమేయడానికి స్మార్ట్‌సౌండ్‌స్టిక్స్ వినియోగిస్తున్నారు. దీనివల్ల సత్ఫలితాలు వున్నాయి. తాజాగా గురువారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో అలిపిరి నడకమార్గానికి సమీపంలోని అరవింద్‌కంటి ఆస్పత్రి ప్రాంతంలో చిరుత సంచరించింది. చిరుతలను కట్టడి చేసేందుకు అటవీశాఖ ఏర్పాటుచేసిన ఇనుపకంచెను దాటుకుని రోడ్డుపైకి వచ్చి అటూఇటూ సంచరించింది. ఓచోట కూర్చుని మాటువేసింది. అక్కడి నుండి కొంతదూరం వెళ్ళి సంచరించింది. ఆ మార్గంలో చిరుతను చూసిన వాహనదారులు, జనం భయంతో పరుగులు పెట్టారు .చిరుతపులి సంచారాన్ని అరవింద్ ఆస్పత్రి సిసికెమెరాల్లో రికార్డు అయ్యింది. అలిపిరి జూపార్కుమార్గంలో సైన్స్‌సెంటర్, అరవింద్ కంటి ఆస్పత్రి, జూపార్కు,చెర్లోపల్లికి వెళ్ళే ద్విచక్రవాహనదారులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి అటవీశాఖ సూచనలు చేసింది. రోడ్డుపక్కన చాలాజాగ్రత్తగా గమనిస్తూ ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని చిరుత కోసం గాలిస్తున్నారు. చిరుతలు యధేచ్ఛగా సంచరిస్తుండటంతో భక్తులు, జనం ఆందోళన చెందుతున్నారు.

# దేవుడి సాక్షిగా రాయుడు హత్యతో ఎలాంటి సంబంధంలేదు : శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**తిరుమల,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తినియోజకవర్గంలో ఏడాదిలో అనేక అభివృద్ధి పనులు చేశానని, ప్రజాభిమానంతో తన పనితీరును చూసి వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జలసుధీర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ జనసేనపార్టీ బహిష్కృత నేత డ్రైవర్ హత్యకేసులో తనకెలాంటి సంబంధంలేదని ఆయన స్పష్టం చేశారు. డ్రైవర్ రాయుడు హత్య, వినుత ఘటనలతో తనకు ఏమాత్రం సంబంధంలేదని అన్నారు. చేస్తున్న ఆరోపణలు మాత్రమేనన్నారు. వైసిపి నేతలు రాజకీయకోణంలో తప్పుడు అభాండాలు వేస్తున్నారని ఆరోఫించారు. దేవుడి సాక్షిగా ,కుటుంబం సాక్షిగా రాయుడు హత్యతో తనకు ఎలాంటి విషయాలు తెలియవని అన్నారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతులు తిరుమలకు వచ్చారు.

# ట్రేడింగ్ పేరుతో రూ.6లక్షలు స్వాహా

**తిరుపతి,జూలై 17ప్రభాతవార్తప్రతినిధి:** అధిక ఆదాయం లభిస్తుందనేనెపంతో సైబర్‌నేరస్థులు తిరుపతి కెనడీనగర్‌కు చెందిన రూప్‌కమార్‌ను మాయమాటలతో నమ్మించి మోసం చేశారు. కలర్స్ ట్రేడింగ్ యాప్‌లో పెట్టుబడిపెడితే లాభం వస్తుందంటూ వాట్సాప్‌ద్వారా ఓ సైబర్ నేరగాడు అతనిని నమ్మించాడు. నిజమేనని నమ్మిన రూప్‌కుమార్ నుండి సైబర్‌నేరస్థుడు తొలుత 10వేల రూపాయలనుండి చివరకు 6లక్షల రూపాయల వరకు పెట్టించాడు. చివరికి పెట్టుబడిగా పెట్టిన నగదు డ్రాచేసుకోలేక మోసపోయినట్లు గ్రహించాడు.

# అగ్ని ప్రమాదాన్ని నివారించిన రైల్వే కార్మికుడికి సత్కారం



అగ్నిప్రమాదాన్ని నివారించిన రైల్వే కార్మికుడు హరీష్‌ను సత్కరిస్తున్న డిఆర్ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే, జూలై 17,ప్రభాతవార్త** యాంత్రిక లోపం కారణంగా తిరుపతిలో రైలుబోగీలో ఆకస్మికంగా సంభవించిన అగ్ని ప్రమాదాన్ని సకాలంలో స్పందించి ఘోర అగ్ని ప్రమాదాన్ని నివారించిన పాయింట్స్ మెన్ బి హరీష్‌ను డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్‌లు ఘనంగా సత్కరించి ప్రశంసించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఈ నెల 14న సోమవారం హిస్సార్ నుంచి తిరుపతికి వచ్చిన నెంబర్ 04714ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన జనరల్ బోగీ నెంబర్ జి.ఎస్.094432 ఖాళీ బోగీలో యాంత్రిక లోపంతో మధ్యాహ్నం 2.08గంటల ప్రాంతంలో మంటలు చెలరేగి అగ్నిప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ సమయంలో విధి నిర్వహణలో ఉన్న పాయింట్స్ మెన్ హరీష్ సకాలంలో స్పందించి సమయస్ఫూర్తితో వ్యవహరించి మంటలు వ్యాపించిన రైలు బోగీని రైలు నుంచి ఇరువైపులా వేరు చేసి ఘోర అగ్నిప్రమాదాన్ని నివారించాడు. ఈ విషయాన్ని తిరుపతికి చెందిన సంబంధిత అధికారులు సత్యనారాయణ, చినరెడ్డప్పలు గుంతకల్లు డివిజనల్ రైల్వే అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్ ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వారి ఆదేశాల మేరకు గురువారం స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా తయారు చేసిన మెడల్, మెమొంటో, ప్రశంసాపత్రం,శాలువా కప్పి డిఆర్ఎం గుప్తా, సీనియర్ డిఓఎం శ్రావణ్ కుమార్‌లుసత్కరించారు.

# పోక్సో కోర్టు పిపిగా న్యాయవాది 'గడ్డం రాజేశ్వరరావు'

## గతంలో ఉత్తమ ఎపిపిగా అవార్డు



**విజయవాడ,జులై 17,ప్రభాతవార్త** విజయవాడ ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గడ్డం రాజేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఈయన 1989లో న్యాయవాద శాస్త్రంలో విద్యనభ్యసించి అనంతరం బేతనభట్ల సదాశివశాస్త్రి వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేసి ఆద్యంతం మెళుకువలను ఆకళింపుచేసుకున్నారు. అనంతరం మూడు సంవత్సరాల పాటు 12వ అదనపు జిల్లా కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. మరో మూడు సంవత్సరాల పాటు 8వ అదనపు జిల్లా కోర్టులో డిపాజిట్ దారులకు సంబంధించిన కేసులకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. ఈ ఆరు సంవత్సరాల కాలంలో ఆయన ఎన్నో కేసుల్లో నేరం చేసిన వారికి శిక్షలు వేయించడంలో తన వాదనాపటిమతో పధాన పాత్ర పోషించారు. 2017లో రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఎపిపిగా అవార్డును అందుకున్నారు. వీటిని పరిశీలన లోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం ఫోక్సో కోర్ట్‌కి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా పిపిగా నియామకమైన స్పెషల్ పిపి గడ్డం రాజేశ్వరరావుకు టిడిపి లీగల్‌సెల్ సీనియర్ నాయకులు చేకూరి శ్రీపతిరావు,బార్ మాజీ అధ్యక్షులు మట్టా జయకర్,కొండపల్లి సత్యన్నారాయణ, వి. గురు నాథం,గోగుశెట్టి వెంకటేశ్వరరావు,టిడిపి పార్టీ ఎన్టీర్ జిల్లా న్యాయ విభాగ సభ్యులు, విజయవాడ సెంట్రల్ న్యాయ విభాగ సభ్యులు, బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఫోక్సో కోర్టుకు నియామకమైన గడ్డం రాజేశ్వరరావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కూటమి ప్రభుత్వానికి, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావుకు, పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని, మంత్రి సత్యకుమార్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

# ముందస్తు గుర్తింపుతోనే టిబి నిర్మూలన సాధ్యం

## - గవర్నర్ జస్టిస్‌అబ్దుల్ నజీర్



**విజయవాడ, జూలై17, ప్రభాతవార్తప్రతి నిధి:** టీబీని ముందుస్థుగా గుర్తించి, చికిత్స చేస్తేనే, 2025 నాటికి ఆ వ్యాధిని నిర్మూలించాలనే లక్ష్యాన్ని చేరు కోగలం అని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ తెలిపారు. రాష్ట్రంలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' అమలు తీరుపై రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంతో పాటు 'టీబీ నిర్మూలనకు అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరం అని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ని-క్షయ్ పోర్టల్‌లో గవర్నర్ తన పేరును నమోదు చేయించుకొని గుర్తింపు పత్రాన్ని తీసుకున్నారు. సీడీడీ టీబీ అధికారి డాక్టర్ భవానీసింగ్ కుష్వాహా,

జాతీయ కన్సల్టెంట్(ని- క్షయ్ మిత్ర ఇనిషియేటివ్) డాక్టర్ డి.ధర్మారావు,టీబీ సంయుక్త సంచాలకుడు డాక్టర్ టి.రమేష్ రాష్ట్రంలో టిబినీ నిర్మ్యాలించడానికి తీసుకుంటున్న చర్యలను గవర్నర్‌కు వివరించారు. 20 మంది టీబీ రోగులకు గవర్నర్ తరపున పోషకాహార బుట్టలను పంపిణీ చేయడానికి ఆయన ఎక్స్ అఫీషియో కార్యదర్శి డాక్టర్ హరిజవహర్‌లాల్ రూ.84 వేల చెక్కును అధికారులకు అందచేశారు.

# క్వాంటమ్ వ్యాలీకి కంపెనీలు క్యూ కడుతున్నాయి

## - బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అతి పెద్ద కంపెనీలు అమరావతి క్వాంటమ్ వ్యాలీకి క్యూ కడుతున్నాయని ఏపీ బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు.

అమరావతి క్వాంటం వ్యాలీ చరిత్ర సృష్టించడం ప్రారంభిం చిందన్నారు. ఐబీఎం,టీసీఎస్‌ల భాగస్వామ్యం తో ప్రారంభమైన క్వాంటమ్ వ్యాలీ ప్రస్థానం... మైక్రోసాఫ్ట్ రాకతో వంద రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీ పెట్టుబడి పెడతామని చెప్పడం హర్షణీయమన్నారు.

# ఆటోలో తరలిస్తున్న గంజాయి స్వాధీనం

## ఏడుగురు నిందితులు అరెస్టు : ఎస్పీ వకుల్ జిందాల్



**విజయనగరం, జూలై 17 (ప్రభాతవార్త ప్రతినిధి)** విజయనగరంలోని ట్యాంకు బండ్ రోడ్డు ఎల్ ఐ సి భవనం సమీపంలో 1వ పట్టణ పోలీసులు 46 కిలోల గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. తమ సిబ్బందికి వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఎపి 39 ఎంయు 6259 నెంబరు గల ఆటోలో ఒడిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్ మీదుగా ఢిల్లీకి తరలించేదుకు తీసుకువస్తున్న 46కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు, పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందుతుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లుగా ఆయన చెప్పారు. గంజాయి అక్రమ రవాణను తీవ్రంగా పరిగణిస్తున్నామని, కారకులైన వారిని కేసుల్లో నిందితులుగా చేర్చుతున్నామన్నారు.

వార్త


పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది, నిజం చెప్పడం అంటే శత్రువులను తెచ్చుకున్నట్లే!

-జార్జి హెర్బర్ట్

# 'ధరల' పాపం తలా పిడికెడు!

సన్నాయి నొక్కులేకానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపు అజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదే చెబుతున్నారు తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదేనన్నట్లుగా ఉంది. ముఖ్యంగా పండుగ సీజన్‌లలో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఈసారిపండుగలు ఆరంభంకాకముందే ధరలు పెరిగిపోతున్నాయి. మొన్న తొలిఏకాదశి పండుగకు ముందు నుండే ధరలు పెంచేశారు. ఒక్కరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు. ఇలా ధరలు కొండెక్కడానికి కారకులెవరు? కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలి? చర్యలు ఎవరు తీసుకుంటారు? దిక్కుతోచక సన్నజనంతో పాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్లాడుతున్నారు. పోని ఉత్పత్తి చేస్తున్న అన్నదాతలకు ధరవస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ఏమాత్రం గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళ లోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాములకు చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇందుకు ఉల్లిగడ్డ ధరలను ఉదహరించవచ్చు. రైతుల వద్ద ఉన్నప్పుడు పది, పదిహేను రూపాయలకు మించి అమ్ముడుపోకపోతే దళారుల వద్దకు చేరిన తర్వాత కిలో వంద రూపాయలకు చేరుకుంటుంది. రెండువందలకు అమ్మిన సందర్భాలు కూడా ఉన్నాయి. అన్ని సరుకుల ధరల పరిస్థితి అదే. ఇదేదో ఇప్పుడుకొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రాను రాను పెరిగిపోతున్నది. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. ఏ సరుకు ఎంత ధర అమ్మాలోవారే నిర్ణయిస్తున్నారు. చట్టంప్రకారం లైసెన్సులు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు సరైన ధరలకు నిత్యవసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపుచేయలేకపోవడం కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. రైతుల సమస్య పరిష్కారంవైపు ప్రయత్నాలు చేయడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీ విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ, రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలోఎన్నికకావాల్సిన రైతుల ప్రతినిధులకు బదులు నేతల అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మొత్తం మీద మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజల చేత తిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీచేసే సత్తా లేని వారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దాయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రంగా మిగిలిపోతున్నది. దళారుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతరప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇంచుమించు ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టిన రైతుబజార్లు సైతం దళారుల పాలైపోయాయనే చెప్పొచ్చు. ధరలు ఎప్పుడు పెరుగుతాయో, ఎప్పుడు తగ్గుతాయో, ఎందుకు అలా జరుగుతుందో చెప్పలేనిపరిస్థితి. వాస్తవంగా గత రెండు, మూడేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో వరి ధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండుతున్నది. అంచనాలకు మించి దిగుబడులు వస్తున్నాయి. బియ్యం ధరలు తగ్గాలి. కానీ బియ్యం ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం కిలో అరవై రూపాయల వరకు దాటిపోయింది. వాస్తవంగా చూస్తే 2018-23 మధ్య ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారుగా భారత్ గుర్తింపు పొందింది. థాయిలాండ్, వియత్నాం, పొరుగునున్న పాకిస్థాన్ లాంటి తదితర దేశాల్లో బియ్యం ధరలు పెరిగాయంటే అర్థం చేసుకోవచ్చు. అందుకుఎన్నో కారణాలున్నాయి. కానీ సమృద్ధిగా పంటల దిగుబడి లభించినా భారతావనిలో ఇతర సరుకులతోసహా బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతుపట్టడం లేదు. ఉప్పు, పప్పు, బెల్లాలేకాదు సామాన్యులకు అవసరమైన అన్ని సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పండుగల సీజన్ ముమ్మరం అయితే పరిస్థితి ఎలా ఉంటుందోనని అన్ని వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. మొత్తం మీద పెరిగినా, పెరుగుతున్న ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలుకూడా అల్లాడిపోతున్నారు. సమస్యలను ఇలానే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఎవరిని ప్రశంసిస్తున్నాం అన్నది గొప్ప విషయం కాదు. ఎవర్ని నిందిస్తున్నాం అనేదే బాధాకరమైన విషయం.



విలియం ఓస్లర్

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.



ఆడమ్ స్మిత్

# బాధ్యత ఎవరిది? వేలెత్తి చూపేదెవరిని?

**రైల్వే భద్రతకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు ఎప్పటికప్పుడు సమీక్షించబడాలి. భద్రతా విషయంలో ఎవరు బాధ్యత వహించాలో స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. రైల్వే కార్యాచరణ విభాగం నుండి వేరుగా ఒక స్వతంత్ర భద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయడం కూడా మంచి ఆలోచన. కొన్నిసార్లు ప్రజలు ప్రమాదకరమైన పనులను కూడా అలవాటుగా చేస్తారు. గేటు తెరిచి ఉన్నప్పుడు చాలా మంది డ్రైవర్లు దూసుకుపోతారు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజల్లో మార్పు రావాలంటే వారికి సరైన అవగాహన కల్పించాలి. ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజెప్పాలి. ఈ విధంగా సమగ్రమైన చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలను నివారించవచ్చు. కడలూరులో ప్రాణాలు కోల్పోయిన వారిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదు.**

డి జె మోహన రావు

తమిళనాడులోని కడలూరు జిల్లాలోని సెమ్మన్‌కుప్పంలో 8 జూలై 2025న రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద పాఠశాల వ్యాన్ ప్యాసింజర్ రైలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు విద్యార్థులు మరణించడం అత్యంత దురదృష్టకరం. ఇది భారతీయ రైల్వే వ్యవస్థలో భద్రతా లోపాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలియజేస్తుంది. ఇలాంటి ప్రమాదాలు మన దేశంలో కొత్తేమీ కాదు. గతంలో కూడా రైల్వే క్రాసింగ్‌ల వద్ద పాఠశాల బస్సులు, వ్యాన్‌లు ప్రమాదానికి గురైన ఘటనలు అనేకం ఉన్నాయి. 2014లో మెదక్ జిల్లాలోని మసైపేట్ ప్రమాదంలో పదహారు మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. కడలూరులో ఇది మానవ సహిత క్రాసింగ్ వద్ద జరిగినప్పటికీ ఇలాంటి ప్రమాదాలకు మానవ తప్పిదాలు, నిర్లక్ష్యం ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. గణాంకాలు చూస్తే భారతదేశంలో ఎక్కువ రైల్వే ప్రమాదాలు లెవెల్ క్రాసింగ్‌ల వద్దనే జరిగాయని తెలుస్తుంది. ముఖ్యంగా గేట్‌ను పర్యవేక్షించే సిబ్బంది తమ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించకపోతే ప్రమాదాలు జరుగుతాయి. గేటు వేయాల్సిన సమయంలో నిర్లక్ష్యంగా ఉండటం, నిద్రపోవడం వంటివి ప్రధాన కారణం. పై అధికారులు కూడా తమ సిబ్బంది పనితీరును క్రమం తప్పకుండా పరిశీలించాలి. కొన్నిసార్లు రైల్వే ట్రాక్‌ల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలైన అండర్‌పాస్‌లు లేదా ఓవర్‌బ్రిడ్జ్‌ల నిర్మాణం ఆలస్యం కావడం కూడా ప్రమాదాలకు దారితీస్తుంది. ఇక రోడ్డు వినియోగదారుల విషయానికి వస్తే వారు కూడా రైల్వే నిబంధనలను తప్పకుండా పాటించాలి. కడలూరు ఘటనలో వ్యాన్ డ్రైవర్ తొందరపాటు ప్రదర్శించాడని కొందరు చెబుతున్నారు. పాఠశాల యాజమాన్యాలు తమ విద్యార్థుల రవాణా కోసం ఉపయోగించే వాహనాలు మంచి స్థితిలో ఉన్నాయో లేదో, డ్రైవర్లకు తగిన శిక్షణ ఉందో లేదో నిర్ధారించుకోవాలి. స్థానిక ప్రభుత్వాలు కూడా రైల్వే భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి. భారతీయ రైల్వే తన భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఇప్పటికీ కొన్ని కీలకమైన లోపాలు ఉన్నాయి. మానవ సహిత క్రాసింగ్‌లు ఎక్కువగా మానవ సిబ్బందిపై ఆధారపడటం వల్ల వారి అలసట, ఏమరుపాటు, శిక్షణ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. చాలా లెవెల్ క్రాసింగ్‌లలో ఇంకా చేతితో పనిచేసే గేట్లు ఉండటం మానవ తప్పిదాలకు ఆస్కారం ఎక్కువ. అన్ని మానవ సహిత గేట్లకు సిగ్నలింగ్ వ్యవస్థతో అనుసంధానం లేకపోవడం కూడా ఒక పెద్ద లోపం. కడలూరులో జరిగిన ప్రమాదంలో ఇదే జరిగింది. గేట్‌కీపర్ల పనితీరును సరిగ్గా పర్యవేక్షించే వ్యవస్థ లేకపోవడం, సరైన కమ్యూనికేషన్ లేకపోవడం (కొన్నిసార్లు భాషా సమస్యల వల్ల), ఆధునిక భద్రతా సాంకేతికతలను పూర్తిగా ఉపయోగించకపోవడం వంటి కారణాల వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి విషా



దాలు జరగకుండా ఉండాలంటే రైల్వే శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా ఉన్న మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లన్నింటినీ తక్షణమే తనిఖీ చేయాలి. అక్కడ ఉన్న గేట్లు, సిగ్నలింగ్ వ్యవస్థలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చూడాలి. వీలైనంత త్వరగా అన్ని లెవెల్ క్రాసింగ్‌లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. గేట్ కీపర్లకు, ఇతర సిబ్బందికి భద్రతా నియమాలపై మళ్లీ శిక్షణ ఇవ్వాలి. స్థానిక ప్రభుత్వాలతో కలిసి పెండింగ్‌లో ఉన్న అండర్‌పాస్‌లు, ఓవర్‌బ్రిడ్జ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. పాఠశాల వాహనాలను కూడా తప్పనిసరిగా తనిఖీ చేయాలి. మధ్యకాలికంగా అన్ని మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లను సిగ్నలింగ్ వ్యవస్థతో అనుసంధానం చేయాలి. ఎక్కువప్రమాదం ఉన్న చోట్ల ఓవర్‌బ్రిడ్జ్‌లు లేదా అండర్‌బ్రిడ్జ్‌లు నిర్మించాలి. ఆధునాతన హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. రిమోట్ మానిటరింగ్ ద్వారా లెవెల్ క్రాసింగ్‌లను పర్యవేక్షించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలుతీసుకోవాలి. దీర్ఘకాలికంగా, ప్రధాన మార్గాల్లో అన్ని లెవెల్ క్రాసింగ్‌లను పూర్తిగా తొలగించాలి. భద్రతా సాంకేతికతను నిరంతరం అభివృద్ధి చేయాలి. రైల్వేలో భద్రతా సంస్కృతిని పెంపొందించాలి. ప్రజలకు కూడా రైల్వే భద్రతపై నిరంతరం అవగాహన కల్పిస్తూ ఉండాలి. లెవెల్ క్రాసింగ్ ప్రమాదాలను తగ్గించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలి. కవాచ్ వంటి స్వదేశీ సాంకేతికతను దేశవ్యాప్తంగా విస్తరించాలి. కృత్రిమ మేధస్సును ఉపయోగించి ప్రమాదాలను ముందుగానే గుర్తించాలి. డ్రోన్‌ల నిఘా ఏర్పాటు చేయాలి. అధునాతన సెన్సార్ల ద్వారా పట్టాలపై అడ్డంకులను గుర్తించాలి. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించవచ్చు. అయితే ఈ సాంకేతికతలను ఉపయోగించడానికి ఎక్కువ పెట్టుబడి పెట్టాలి. వాటిని నిర్వహించడానికి శిక్షణ పొందిన సిబ్బంది ఉండాలి. భద్రతా వ్యవస్థలు ఎంత బాగున్నా మానవ తప్పిదాలు జరిగే అవకాశం ఉంటుంది. డ్రైవర్లు గేట్లు ఎందుకు వేయరు? గేట్ కీపర్లు ఎందుకు నిద్రపోతారు? అనే విషయాలను అర్థం చేసుకోవాలి. ప్రజల్లో భద్రతా నియమాల పట్ల అవగాహన పెంచాలి. సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావచ్చు. రైల్వే భద్రతకు సంబంధించిన చట్టాలు, నిబంధనలు ఎప్పటికప్పుడు సమీక్షించబడాలి. భద్రతా విషయంలో ఎవరు బాధ్యత వహించాలో స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. రైల్వే కార్యాచరణ విభాగం నుండి వేరుగా ఒక స్వతంత్ర భద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయడం కూడా మంచి ఆలోచన. కొన్నిసార్లు ప్రజలు ప్రమాదకరమైన పనులను కూడా అలవాటుగా చేస్తారు. గేటు తెరిచి ఉన్నప్పుడు చాలా మంది డ్రైవర్లు దూసుకుపోతారు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజల్లో మార్పు రావాలంటే వారికి సరైన అవగాహన కల్పించాలి. ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజెప్పాలి. ఈ విధంగా సమగ్రమైన చర్యలు తీసుకుంటే, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలను నివారించవచ్చు. కడలూరులో ప్రాణాలు కోల్పోయిన వారిని మనం ఎప్పటికీ మర్చిపోకూడదు. ●

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం..బాధ్యతతో మెలగుదాం!

డాక్టర్. వై. సంజీవ కుమార్

ప్రపంచంలోనే అత్యున్నతమైన నగరాలలో హైదరాబాద్ మహానగరం ఒకట. కోటికిపైగా నివసిస్తున్న ప్రజలు, మరి అలాంటి మేటి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండటం, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకోవడం, సిగ్నల్స్ సరిగ్గా పనిచేయకపోవడం వంటి కారణాలు అందులో వాహనదారులు నియమనిబంధనలు పాటించకపోవడం. చాలా ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి దుకాణాలు లేదా ఇతర నిర్మాణాలు చేపట్టడం, తోపుడుబండ్లు రోడ్లపైననే నిలపడం వల్ల పాదచారులు రోడ్లపై నడవాల్సి వస్తుంది. వాహనాలు రోడ్ల మధ్యలో ఎదురెదురుగా నడిపిస్తున్నారు. విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. మరికొన్ని వాహనాలకు రద్దీగా ఉండే ప్రాంత్రాలలో రోడ్ల పక్కనే నిలిపివేస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకుంటున్నాము, కొత్త మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్తూనే ఉన్నారు. అమలు ఎప్పుడు అనేది భేతాళుని ప్రశ్నల మిగిలిపోయింది. ట్రాఫిక్ అధికారులు ప్రజల ఆరోగ్యం మీద దృష్టి పెట్టి హెల్మెంట్ లేనివాళ్లకు చలాన్లు విధిస్తున్నారు. మరి ట్రాఫిక్ నియంత్రణకు ఎంత వరకు చర్యలు తీసుకుంటున్నారు అనేది ప్రత్యేక్షంగా చూస్తున్న వాళ్ళకే అర్థం అవుతుంది. ప్రజల నుంచి పన్నులు వసులు చేయడంఎంత ముఖ్యమో, ప్రజలకు అందించాల్సిన విధులు కూడా అంతే అవసరం. వాహనదారులు ఎవ్వరివాళ్ళే ఒకటే పెనాలిటీ కదా, ఎవ్వరు చూడడం లేదు కదా అనే నిర్లక్ష్య ధోరణి ఎన్నో అవాంతరాలకు దారి తీస్తుంది. పెనాలిటీ కట్టే వాళ్ళు ఎదో ఒక రూపంలో ఇతరుల నుంచే వసూలు చేస్తారు. అంటే వాళ్ళుచేసే తప్పులకు ఇతరులకు భారం అవుతుంది అనే ఆలోచన చేయకపోవడం శోచనీయం. అధికారులు ఫొటోస్ తీయడం జరిమానాలు విధించడం, వేసిన జరిమానాలు వసూలు చేయడమే కాకుండా, పది జరిమానాలు ఉన్న వాహనాలను సీజ్ చేయగలిగితే వాహనదారులలో మార్పు వస్తుంది. కేవలం డబ్బే ప్రదానం కాదు, ప్రాణమే ముఖ్యం అనేది ప్రతి ఒక్కరు గుర్తెరగాలి. చిన్నారులను



వాహనాలలో పాఠశాలలు తీసుకెళ్లే తల్లిదండ్రులు ట్రాఫిక్ నియామలకు తగ్గట్టు ప్రవర్తించకపోవడం ఆ చిన్నారులకు పెద్దవాళ్లు చేసే చర్యలు సరైనవే అనే ఆలోచనలతో పెరుగుతారు. వాళ్లు అలానే ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ఉంటారు. ఈ చిన్న విషయాన్ని తల్లిదండ్రులు ఆలోచించకపోవడం పిలల్లకు పెనుశాపంగా మారుతుంది. వాళ్లు నియంత్రణ కోల్పోయి ప్రయాణం చేస్తారు. అనుకోని ప్రమాదాలు జరిగితే బాధపడటం తప్ప ఇంకా ఏమి మిగలదు. రోడ్లపైన ఉండే జీబ్రా లైన్స్ గురించి కూడా చాలా మందికి అవగాహన లేకపోవడం అనేది ఆశ్చర్యకరమైన విషయాలే. ఉన్నతమైన చదువులు చదివినవాళ్లు, ఉన్నతమైన ఉద్యోగాలుచేస్తున్న వాళ్లు సైతం జీబ్రా లైన్స్ మీద వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు బస్సు స్టాండ్ వద్ద ఆగకుండా రోడ్ల మధ్యలో నిలిపివేయడం వెనక ఉండే వాహనాలకు ఎంత తీవ్రమైన ఇబ్బంది అనేది గ్రహించకపోవడం కూడా ఆశ్చర్యకరమే అవుతుంది. ప్రజలు బస్సుస్టాండ్‌లో నిలువకుండా రోడ్ల మధ్యలో వచ్చి నిలబడం ఏకాల్సిన బస్సులు రోడ్ల మధ్యలో నిలువడం ఎందరికో ఇబ్బంది అని తెలిసినా కూడా అలానే ప్రవర్తించడం, ఫ్రీ లెఫ్ట్ వద్ద వాహనదారులు నిబంధనలు పాటించకపోవడం, ఎవ్వరికి వాళ్లు విపరీత ధోరణిలో వెళ్లడం ఆందోళన కలిగించే విషయమే. ట్రాఫిక్ అవగాహనా లేకుండా వాహనాలు నడపడం వలన ఇతర దేశాలలో, ఇతర రాష్ట్రాలలో హైదరాబాద్ నగరం మీద దురభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంటుంది. తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు పాటించకపోవడం అందరి నిర్లక్ష్య ధోరణికి అద్దంపడుతుంది. ప్రజలైనా, ప్రభుత్వమైనా వ్యాపార దృక్పథంతోకాకుండా సామజిక దృక్పథంతో ఆలోచిస్తే అనేక రకాల సమస్యలు రాకుండా నివారించే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నగర రోడ్ల అన్నిటికి ఒకవైపు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కలిపించి, మరోవైపు చిరువ్యాపారుల తోపుడుబండ్లకు అవకాశం ఇస్తే చాలావరకు ట్రాఫిక్ సమస్యలు నివారణ అవుతాయి. అన్ని ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ సిబ్బందిని అధికంగా నియమించి నిరంతరం ట్రాఫిక్ పర్యవేక్షణ జరిపితే కొంత వరకు ప్రజలలో మార్పు తీసుకరావడానికి అవకాశం ఉంటుంది. ట్రాఫిక్ నియమాల గురించి చిన్నతరగతి నుంచి కాలేజీ చదువుతున్న వారి అందరికి నిరంతరం ట్రాఫిక్ సమస్యలపట్ల అవగాహనాకలిపిస్తే వాళ్లలో బాధ్యతను పెంపొందించే అవకా శం ఉంటుంది. చిన్న ఆలోచన పెను మార్పులకు దారితీ స్తుంది. ట్రాఫిక్ నియంత్రణ ఎవ్వరికి వాళ్లు తీసుకునే చిన్న మార్పు. ●

# ఎరువుల కొరతకు కారకులెవరు?

డాక్టర్ మోటె చిరంజీవి

రాష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యా యి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రాష్ట్రంలో రానే వచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేటు డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపరించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. కాంగ్రెస్ సర్కారు ఏడాదిలోనే రైతులకు మళ్లీ ఎరువుల కరువు తెచ్చింది. సరఫరాపై చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు, కుస్తీలు మొదటికొచ్చాయి. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టం చేసింది. ఉమ్మడి పాలనలో ఎరువుల కోసం రైతులు పడ్డ గోసకు గత ప్రభుత్వం చరమగీతం పాడింది. సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నది. సీజన్‌కు ముందే ఎరువులు తెప్పించి జిల్లా కేంద్రాల్లో నిల్వ చేయించి వానలు కురియగానే రైతులకు అందించింది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది. నత్రజని, భాస్వరం, పొటాషియం, సల్ఫర్‌లకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది. 2023-2024 లో సబ్సిడీని తగ్గించడంతో పాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత ఏడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 330 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఏపి గత ఏడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 540 డాలర్ల కు తగ్గింది. నిరుడు కంటే ఈ ఏడు 42శాతం మేరా తగ్గిందని చెప్పవచ్చు. డీఏపీ ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది. పాస్పరిక్ యాసిడ్, అమోనియా ధరలు ఏడాది వ్యవధిలో 35 శాతం తగ్గాయి. గత ఆర్థిక సంవత్స రంతో పోలిస్తే ఈ ఏడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25శాతం కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్‌కు నత్రజని, భాస్వరం, పోటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబర్ 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే, ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57 కోత విధించింది. ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు



తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచి పెడుతున్నది. రైతుల్లో 95శాతం చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. వీరిపై ఎరువుల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కొన్ని ఏళ్లగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరిగింది. తద్వారా రసాయన ఎరువుల వాడుకం కూడా పెరిగింది. సేంద్రీయ సాగును ప్రోత్సహించే పీఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్‌కు 57శాతం కోత విధించడం మూలాన రైతులు ఇబ్బంది పడుతున్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా, ఆర్థిక సంవత్సరం రూ. 1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది. ఈ పథకం అమలు ద్వారాక్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సాహిస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశ చూపింది. ఎక్కువ రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు కెసిఆర్ ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముందు, ఎరువుల షాపుల ముందు క్యూలైన్లు దర్శనమిస్తున్నాయి. ఎరువుల అవసరాలకు సంబంధించిన అంచనాలకు, వాస్తవ పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తున్నది. ఈ సీజన్‌లో అన్ని ఎరువులు కలిపి సుమారు 23లక్షల టన్నులు అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది. 2025 ఏప్రిల్‌నుంచి జూలై వరకు అన్ని ఎరువులు కలిపి 16.52 లక్షల టన్నుల మేర కంపెనీలు సరఫరా చేయాలి. ప్రస్తుతానికి 7.8లక్షల టన్నుల ఎరువులను మాత్రమే సరఫరా చేసిన కంపెనీలు 8.72 లక్షల టన్నులకు కోతపెట్టాయి. యూరియా కొరత రాకుండా గత ప్రభుత్వం రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి, ఆ మేరకు నిల్వ ఉండేలాచర్యలు తీసుకున్నది. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్‌స్టాక్‌ను మూడు లక్షల టన్నులకు తగ్గించినట్లు సమాచారం. అందుకే గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుతో పంట విస్తీర్ణం ఎప్పుడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. అలాగే రాష్ట్రములో ఇప్పుడున్న ప్రభుత్వం వ్యవసాయ విస్తీర్ణం పెరిగింది అని చెప్పుతున్నప్పటికీ అందులో వాస్తవం లేదు. ప్రస్తుత ప్రభుత్వం ముందస్తుగా మేలుకోలేదు. ముందుగానే ఎరువుల గురించి ఆలోచిస్తే రైతులకు ఈ ఇబ్బంది వచ్చేది కాదు. ఏది ఏమైనాప్పటికీ కూడా లైన్లో నిలబడటం గాని, చెప్పులుపెట్టి ఎరువుల కోసం ఎదురు చూడటం గత ప్రభుత్వ హాయంలో చూడలేదు. కానీ ఇప్పుడు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో బారులు తీరడం జరుగుతుంది. అందుకు అనుకూలంగా ఎరువుల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉండదు. అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని మొసలి కన్నీరు కారుస్తుంది కేంద్రప్రభుత్వం. ఈఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మళ్లుతున్నట్టువిశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ●

# ప్రజావాక్కు



## ఒత్తిడి లేని శిక్షణా కార్యక్రమాలు జరగాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానోపాధ్యాయులకు జరుగుతున్న స్కూల్ లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శిక్షణా కార్యక్రమాలలో రిసోర్స్ పర్సన్ అయిన ఒక ప్రధానోపాధ్యాయులు ఒత్తిడికి లోనై గుండె పోటుతో మరణించారు. గతంలోకూడా ఉపాధ్యాయ శిక్షణాకేంద్రాలలో అనేకమంది ఉపాధ్యాయులు మరణించిన విషయం అందరికీ తెలిసిందే. శిక్షణా కార్యక్రమాలకు ఎవరికీ మినహాయింపు లేదు. అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని విద్యాశాఖ అధికారులు హెచ్చరికలు జారీచేయడంతో అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమాలకు హాజరై మృతి చెందుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు తప్పనిసరి చేయరాదు. తమకు ఇష్టమైతేనే ఉపాధ్యాయులు హాజరయ్యేందుకు వీలుగా మార్చాలి. ఉపాధ్యాయులకు ఒత్తిడి లేని శిక్షణా కార్యక్రమాలు జరపాలి. నిర్బంధ శిక్షణ కార్యక్రమాలు రద్దు చేయాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## నివేదికలలో నిజమెంత?

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదికలలో ఆదాయ అసమానతలు తగ్గాయి అని ఒక రిపోర్టు విడుదల చేసింది. మరి ఆ నివేదిక కరెక్ట్ అనుకుందాం. అట్లా అయితే మహారాష్ట్రలో గడిచిన సంవత్సర కాలంగా రైతు ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయి. ఇవ్వాళ దేశంలో ప్రతి రైతు అప్పుల ఊబిలో ఎందుకు కూరుకొని పోతున్నారు? ఇవ్వాళ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత దేశం రూపొందింది అని ప్రభుత్వాలు మీడియా సంస్థలు ఊదరకొడుతున్న నిజం ఆవ గింజ అంత మందం కూడా లేదు అనేది వాస్తవం.

- భారత అవినాష్, జనగామ

## ప్రతినిధులకు విద్యా అర్హతలు

ప్రజా ప్రతినిధులకు విద్యా అర్హతలు నిర్ణయించాలి. ప్రభుత్వ శాఖల పని తీరుపై పరిశీలించడానికి విద్య అవసరం. రాయడం, మాట్లాడడం కోసం విద్యా అవసరం. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యాఅవసరం ఉంది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ చైర్మన్ కు విద్యాఅర్హతలు నిర్ణయించాలి. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

## ఫారెక్స్ నిల్వలు ఆర్థిక స్థిరత్వానికి పునాది

**భారతదేశం** తన ఆర్థిక ప్రయాణంలో మరో కీలక ఘట్టాన్ని చేరుకుంది. ప్రపంచంలో అత్యధిక విదేశీమారక నిల్వలు కలిగిన నాలుగవ దేశంగా భారత్ అవతరించడం దేశ ఆర్థిక బలాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ఇటీవల ఆర్బీఐ ప్రకటించిన ప్రకారం, భారత ఫారెక్స్ నిల్వలు మళ్లీ 700 బిలియన్ డాలర్లకు చేరువయ్యాయి. ఇది జీవితకాల గరిష్టానికి మరింత దగ్గరగా ఉందని చెప్పవచ్చు. విదేశీ కరెన్సీ ఆస్తుల విలువ పెరగడం, బంగారం ధరల పెరుగుదల, ఎగుమతుల వృద్ధి, విదేశీ పెట్టుబడులు, అంతర్జాతీయ మార్కెట్లలో స్థిరతవంటి అంశాలు ఈ పురోగతికి ప్రధాన కారణాలు. రూపాయి విలువలో స్థిరత్వం, దేశీయ ఆర్థిక వ్యూహాల ప్రభావం కూడా దీనిని బలపరిచాయి. భారీ ఫారెక్స్ నిల్వలు దేశ ఆర్థిక స్థిరతకు పునాది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## తక్షణమే జనాభా పెంచవలసిన పని లేదు

**అమెరికా**, చైనా వంటి అభివృద్ధి చెందిన, పారిశ్రామిక దేశాల్లో జననాల రేటు, యువత సంఖ్యతగ్గిపోతుంది. గనుక ఆంధ్రప్రదేశ్‌కి ఆ పరిస్థితి రాకూడదనీ, ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ముఖ్యమంత్రి చెబుతున్నారు గానీ భవిష్యత్తులో మనకు ఆ అవసరం ఏర్పడదు. అమెరికా దేశ జనాభా 34 కోట్లు యూపీ, బీహార్ రాష్ట్రాల అంత. అమెరికాలో కూడా నేడు నిరుద్యోగం పెరిగి పోతుందనేకదా, విదేశీయుల ప్రవేశంపై ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ ఎన్నో ఆంక్షలు విధిస్తున్నాడు. ఇక చైనా జనాభా 141 కోట్లు. విస్తీర్ణంలో మాత్రం మన దేశం ఆ దేశాలలో సగం కూడా లేదు. స్వాతంత్ర్యం పిమ్మట 40 కోట్ల లోపు వున్న మన దేశ జనాభా నేడు 143 కోట్లకు పెరిగింది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

## వింత ప్రయోగాలు

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో, ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో వింత వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వం మూడు, నాలుగు, ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేశారు. ఇప్పటి ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలను ప్రవేశపెట్టారు. పదవ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలలోమార్పులు తీసుకురావాలనిభావించడం, అసలు పదవ తరగతికు ఏడు పేపర్లు, ఏడు సబ్జెక్టులకు ఎగ్జామినేషన్స్ ఎందుకు చేపడుతున్నారో అర్థం కావడం లేదు. దశాబ్దాలుగా ఆరు పేపర్లు ,ఆరు సబ్జెక్టుల విధానమే ఉన్నది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విజయవాడ వార్త

## అమరావతి నిర్మాణంలో పర్యావరణ, సామాజిక రక్షణ చర్యలపై అవగాహన

**విజయవాడ,జూలై17,(ప్రభాతవార్త):** రాజధాని అమరావతి నిర్మాణ పనులలో అమలవుతున్న పర్యావరణ సామాజిక రక్షణ చర్యలు(నిళీలీ) గురించి జూలై 15 నుంచి 17వ తేదీ వరకు వరుసగా 3 రోజులపాటు ఏపీ సిఆర్డిఏ.. అమరావతి వాసులకు అవగాహన సమావేశాలు నిర్వహించింది. అమరావతిలోని ప్రధాన ప్రాంతాలలో 3 రోజులపాటు జరిగిన ఈ సమావేశాలలో స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సిఆర్డిఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సామాజిక సంక్షేమ విభాగం, సామాజిక పర్యావరణ(నిళీలీ) సిబ్బంది ఆధ్వర్యంలో ఈ సమావేశాలు జరిగాయి.రాజధాని నిర్మాణంలో పాటిస్తున్న భద్రతా నిబంధనలు, పర్యావరణ పరిరక్షణ, మహిళా కార్మికుల సంక్షేమం, వలస కార్మికుల భద్రతకు చేపట్టిన చర్యలను సిఆర్డిఏ అధికారులు వివరించారు. సమావేశాలకు హాజరైనవారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. గ్రామస్తులు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానమిచ్చారు. రాజధాని పనుల కారణంగా ఎలాంటి అసౌకర్యం కలిగినా గ్రామంలోని సిఆర్డిఏ ఫెసిలిటేటర్‌కు సమాచారం అందించాలని అధికారులు కోరారు. రాజధాని ప్రాంతంలో తిరుగుతున్న భారీ వాహనాల కారణంగా దుమ్ము ఎగరకుండా నీళ్ల చల్లాలని, సీడ్ యాక్సిస్ రహదారిపై అతివేగంగా వాహనాలు వెళ్లకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. స్థానికులు తెలియజేసిన ఆయా అంశాలపై వెంటనే చర్యలు తీసుకుంటామని సమావేశం నిర్వహించిన అధికారులు తెలియజేశారు. రాజధాని నిర్మాణ పనులలో స్థానికులకు ఉపాధి కల్పించాలంటూ పలు గ్రామాలలో చేసిన విజ్ఞప్తులను పరిశీలిస్తామన్నారు. రాజధాని యువత, మహిళలకు ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## ఫోక్సో కోర్టు పిపిగా న్యాయవాది 'గడ్డం రాజేశ్వరరావు'

**విజయవాడ,జూలై 17,(ప్రభాతవార్త):** విజయవాడ ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గడ్డం రాజేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఈయన 1989లో న్యాయవాద శాస్త్రంలో విద్యనభ్యసించి అనంతరం బేతనభట్ల సదాశివశాస్త్రి వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేసి ఆద్యంతం మెళుకువలను ఆకళింపు చేసుకున్నారు. అనంతరం మూడు సంవత్సరాల పాటు 12వ అదనపు జిల్లా కోర్టులో



అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. మరో మూడు సంవత్సరాల పాటు 8వ అదనపు జిల్లా కోర్టులో డిపాజిట్ దారులకు సంబంధించిన కేసులకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలందించారు. ఈ ఆరు సంవత్సరాల కాలంలో ఆయన ఎన్నో కేసుల్లో నేరం చేసిన వారికి శిక్షలు వేయించడంలో తన వాదనాపటిమతో పధాన పాత్ర పోషించారు. 2017లో రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఎపిపిగా అవార్డును అందుకున్నారు. వీటిని పరిశీలన లోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం ఫోక్సో కోర్టుకి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నూతనంగా పిపిగా నియామకమైన స్పెషల్ పిపి గడ్డం రాజేశ్వరరావుకు టిడిపి లీగల్‌సెల్ సీనియర్ నాయకులు చేకూరి శ్రీపతిరావు,బార్ మాజీ అధ్యక్షులు మట్టా జయకర్,కొండపల్లి సత్యన్నారాయణ, వి.గురునాథం, గోగుశెట్టి వెంకటేశ్వరరావు, టిడిపి పార్టీ ఎన్టీర్ జిల్లా న్యాయవిభాగ సభ్యులు,విజయవాడ సెంట్రల్ న్యాయ విభాగ సభ్యులు,బెజవాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఫోక్సో కోర్టుకు నియామకమైన గడ్డం రాజేశ్వరరావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కూటమి ప్రభుత్వానికి,విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వర రావుకు, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని,రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థకు అత్యాధునిక వైద్యపరికరాలు

**అమరావతి, జూలై 17, (ప్రభాతవార్త :** ఇండియన్ ఆయిల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థకు రు.22.01 కోట్ల గ్రాంట్‌ను మంజూరు చేసింది. దీంతో ప్రపంచస్థాయి డయాగ్నస్టిక వ్యవస్థల ఏర్పాటుకు సుగమమయ్యింది. కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రి హర్దీప్‌సింగ్ పూరి వర్చువల్‌గా మాట్లాడుతూ రు.14కోట్లతో 3టెస్లా ఎంఆర్ఐ స్కానర్, రు.8కోట్లతో 4డీ సిటి సిమ్యులేషన్ సిస్టం లను అందించడంతో శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞానసంస్థలో ఆరోగ్య సేవల సామర్థ్యం మరింత మెరుగుపడి ఏటా 2.5లక్షల మంది రోగులకు సేవలందిస్తున్నారు. కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ మార్కెటింగ్ వి సతీష్‌కుమార్, టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల నాయుడు, టుడా ఛైర్మన్, టిటిడి బోర్డు సభ్యుడు డాలర్ దివాకర్‌రెడ్డి, శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ డైరెక్టర్, వైస్‌ఛాన్సలర్ డా ఆర్‌వి కుమార్, ఇండియన్ ఆయిల్ వాహ్‌ఆర్ విభాగంఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎఆర్‌వి బద్రీనాథ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## బెజవాడ జంట హత్యల కేసులో రౌడీషీటరు కోసం జల్లెడ పడుతున్న పోలీసులు

**విజయవాడ, క్రైం,జూలై 17,(ప్రభాతవార్త):** విజయవాడ,గవర్నర్‌పేటలో జరిగిన జంట హత్య కేసులో పలు కీలక విషయాలు పోలీసుల విచారణలో వెలుగుచూసాయి.విజయవాడనగరానికి చెందిన గాదె వెంకటనారాయణ,విజయవాడకు చెందిన ఎం.రాజు గవర్నర్‌పేటలో రాము అనే మేస్త్రి వద్ద క్యాటరింగ్ పనులకు వెళుతుండేవారు. డీటీ రావు వీధి లోని ఒక భవనంలో గదిని వీరిద్దరు అద్దె_కు తీసుకున్నారు. కొత్తపేటలో ఉండే జమ్ము కిషోర్ అనే రౌడీషీటర్ కూడ క్యాటరింగ్ పనులకు వెళ్తుండేవాడు. అప్పుడప్పుడు వీరి గదికి వస్తుండేవాడు. ఈ నేపథ్యంలో అతను బుధవారం వీరి గదికి వచ్చాడు. అనంతరం వీరు ముగ్గురు కలిసి గదిలో మద్యం తాగారు. కొద్ది సేపటికే వారి మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తడంతో వారు వేసిన కేకలు,అరుపులు సమీపంలోని గదుల్లో నివసిస్తున్న వారికి వినపడ్డాయి. వారి గది నుండి జమ్ము కిషోర్ కంగారుగా బయటకు వెళ్ళిపోతుండగా చూసినట్టు ఆ గదుల్లో నివసించే భాషా అనే వ్యక్తి చెప్పాడు. అతను సదరు గదిలోకి వెళ్ళగా రాజు,వెంకట నారాయణలు రక్తపు మడుగులో పడి ఉన్నారు.భాషా పోలీసులకు సమాచారం అందించడంతో గవర్నర్‌పేట పోలీసులు అక్కడకు చేరుకున్నారు. గవర్నర్‌పేట పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చేటప్పటికి గదంతా రక్తం మడుగుతో గడ్డ కట్టి ఉంది. క్లూస్ టీం వేలిముద్రలు,ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించిన అనంతరం వాటిని ల్యాబ్‌కు పంపించారు. ఈ నేపథ్యంలో డీటీ రావు వీధిలో సిసి పుటేజీలు కూడ సేకరిస్తున్నామని ఎసిపి డి.పవన్‌కుమార్ తెలిపారు. ప్రత్యేక బృందాలను నిందితుడి ఆచూకీ కోసం ఏర్పాటు చేసామన్నారు. అక్కడ ఇరుకు గదుల్లో పదుల సంఖ్యలో పలువురు అద్దెకు నివసిస్తున్నారు. వారి నుండి ఎటువంటి ఆధారాలు లేకుండానే ఇల్లు అద్దెకు ఇస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అయితే వీరి మధ్య ఘర్షణకు కారణం ఏమిటనేది ఎవరూ చెప్పలేక పోతున్నారు. నిందితుడైన కిషోర్ దొరికితే కాని ఈ హత్యలకు గల కారణం తెలియదని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు హత్య కేసు నిందితుడైన కిషోర్ కుటుంబ సభ్యులను పోలీసులు విచారించినట్లు సమాచారం.

**కిషోర్ నివాసం గొల్లపాలెం గట్టు**

కేసులో నిందితుడైన కిషోర్ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో ఉంటున్నట్లు పోలీసుల విచారణలో తేటతెల్లమైంది. గతంలో మహంతిపురం ప్రాంతానికి చెందిన సరగడ కుమార్ అలియాస్ కుమార్ రెడ్డిని పాత గొడవలు,జూదం కారణంగా రేగిన వివాదంలో 2001లో కత్తితో పలుపోట్లు పొడిచి హత్య చేశాడు. ఈ కేసులో అతనికి పదేళ్లు జైలు శిక్ష పడిందని పోలీసులకు సమాచారం అందింది. అనంతరం ఆయుధాలుతో బెదిరించినట్లు అతనిపై కేసు నమోదైంది. పలు బైండోవర్ కేసులతో పాటు 2011లో స్త్రీలను వేధించడంతో ఇతనిపై కేసులు నమోదయ్యాయని తెలియవచ్చింది. ప్రస్తుతం క్యాటరింగ్ చేస్తూ అద్దె మంచాలు తీసుకొని నిద్రించడం,తెలిసిన వారి వద్ద ఉండటం చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేటతెల్లమైంది .ఏది ఏమైనప్పటికి మరో రెండు రోజుల్లో ఈ కేసులో చిక్కుముడి వీడనుందని పోలీసులు భావిస్తున్నారు.

## ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన దిక్స తో స్థిరమైన జీవనోపాధి

**విజయవాడ, జూలై 17, ప్రభాతవార్త :** ధాల్మియా భారత్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగం దాల్మియా భారత్ ఫౌండేషన్ ప్రధాన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం దిక్స (దాల్మియా ఇన్సిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ స్కిల్ హార్నెస్సింగ్) ద్వారా గ్రామీణ భారత ప్రజల జీవితాలను మార్చడానికి కడప కేంద్రంలో స్థానిక యువతకు పరిశ్రమ, నైపుణ్యాలను అందిస్తూ వారికి స్థిరమైన జీవనోపాధి, గౌరవం, స్వావలంబనను అందిస్తున్నట్లు దాల్మియా భారత్ ఫౌండేషన్ సిఇఓ అశోక్‌కుమార్ గుప్తా తెలిపారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన వివాహిత పోకుల ప్రసన్న తమ కేంద్రంలో చేరి నేర్చుకున్న నైపుణ్యంతో గాయ త్రి గైనకాలజి హాస్పటల్లో రు.15వేలు అందించే ఉద్యోగం సంపాదించుకుందన్నారు. ఇప్పటివరకు ఆరోగ్య, విద్యుత్, కస్టమర్ రిలేషన్, మేనేజ్‌మెంట్ రంగాల్లో 386 మందికి శిక్షణ ఇచ్చామన్నారు.

## చింతలపాడులో ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు

**తిరువూరు, జులై 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు డివిజన్‌లోని తిరువూరు మండలము చింతలపాడు గ్రామములోని శ్రీ ఆంజనేయ మెనూర్స్ అండ్ జనరల్ మర్చంట్‌ను తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురి మండల వ్యవసాయ అధికారితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.



# స్వచ్ఛ సర్వేక్షన్ 2024కు ఏపీలోని ఐదు నగరాలు ఎంపిక

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్న మంత్రి నారాయణ**

**స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కారం రావడం గర్వకారణమన్న మంత్రి నారాయణ**

**గార్బేజ్ ఫ్రి సిటీ సెవన్ స్టార్‌ను అందుకున్న విజయవాడ నగరం**

**విజయవాడ కార్పొరేషన్,జూలై 17,(ప్రభాతవార్త):** న్యూ ఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం ఉదయచం స్వచ్ఛ సర్వేక్షన్ 2024 పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్ పొంగూరు నారాయణ,విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి,కమీషనర్ ధ్యానచంద్రలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల జనాభా ఎక్కువగా ఉన్న జాబితాలో విజయవాడ నగరపాలక సంస్థ,ఇండోర్,చసూరత్,నవీ



ముంబై తర్వాత చేరుకోవడం ఇదే మొదటిసారని,విజయవాడకు మరో పురస్కారం గార్బేజ్ ఫ్రీ సిటీ కేటగిరిలో సెవన్‌స్టార్ రేటింగ్ వచ్చిందని, 3 లక్షల నుండి 10 లక్షల జనాభాలో గుంటూరు,50 వేల నుండి మూడు లక్షల జనాభా కేటగిరిలో తిరుపతి ఈ పురస్కారాలను అందుకున్నాయన్నారు. స్పెషల్ కేటగిరిలో జీవీఎంసీ, మినిస్టీరియల్ అవార్డు కేటగిరిలో రాజమండ్రి అవార్డును అందుకుందన్నారు. రాష్ట్రంలో ఐదు నగరాలకు అత్యుత్తమ పురస్కారమైన స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కారం రావడం ఎంతో గర్వకారణమన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 2021 తర్వాత మళ్ళీ 2024లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకోవడం ఇది రెండోసారన్నారు. ఇప్పటి వరకు విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ ఉత్తమ స్థానాల్లోనే నిలుస్తున్నందున సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారం దక్కిందని, దీనికి ముఖ్య కారణమైన ప్రజలు,పారిశుద్ధ్య కార్మికులు,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు.కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ సూపర్ స్వచ్ఛత లీగ్‌లో స్థానం దక్కించుకోవాలంటే గత మూడు సంవత్సరాల్లో కనీసం ఒక్క సారైనా ప్రథమ మూడు స్థానాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును గెలిచి ఉండాలని,2024 సంవత్సరం వరకు మొదటివ 20 స్థానాల్లో నగరం ఉండాలని, ఈ నిబంధనలకనుగుణంగా విజయవాడ నగరపాలక సంస్థకు అర్హతలు ఉన్నందున సూపర్ స్వచ్ఛత లీగ్‌లో అత్యుత్తమ స్థానాల్లో ఉన్న ఇండోర్,సూరత్,నవీ ముంబైతో పాటు విజయవాడ నగరపాలక సంస్థ కూడ స్థానం దక్కించుకుందన్నారు. ఈ పురస్కారం తనకు దక్కినప్పటికీ గత మూడు సంవత్సరాలుగా విజయవాడ నగరపాలక సంస్థను ఉత్తమ స్థానాల్లో నిలిపిన కమీషనర్లు ప్రసన్న వెంకటేష్,స్వప్నల్ దినకర్ పుండ్కర్‌ల పాత్ర కూడ ఎంతో ఉందన్నారు. ఇప్పటికే విజయవాడ నగరానికి వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ ఉందని,స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా గార్బేజ్ ఫ్రీ సిటీలో సెవన్‌స్టార్ వచ్చిందన్నారు. 2024 బుడమేరు వరదల్లో తీవ్ర విపత్తు సందర్భాన్ని ఎదుర్కొన్న విజయవాడ నగరపాలక సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా త్వరగా కోలుకుందని, ముఖ్యమంత్రి కలెక్టరేట్ లోనే 15 రోజుల ఉంటూ విజయవాడ నగరం కోసం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ దీనికి నిదర్శనమన్నారు. మున్సిపల్ అడిమినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి పొంగూరు నారాయణ విపత్తు సమయంలో రాష్ట్రంలో ఉన్న పలు ప్రాంతాల నుండి 32 సీనియర్ మోస్ట్ ఐఎఎస్ ఆఫీసర్లు,200 మంది అధికారులను,10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో విజయవాడ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకై ప్రత్యేక శ్రద్ధ వహించడం,సూపర్ స్వచ్ఛత లీగ్‌లో పురస్కారం అందుకోవడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ముఖ్యంగా ఎంఎ యుడి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్, డాక్టర్ పి.సంపత్‌కుమార్,స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఎండి వి.అనీల్‌కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాక 2024లో స్వచ్ఛ సర్వేక్షన్‌లో సహకరించిన ప్రజలు,ఎన్జీఓలు, రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీలు,సిబ్బంది,అధికారులు,మీడియా మిత్రులు,విజయవాడ నగరంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డెలిగేషన్‌లో భాగంగా అడిషనల్ కమీషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి.చంద్రశేఖర్,ఎస్‌ఈ ప్రాజెక్ట్స్ పి.సత్యకుమారి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస ,పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ రజియా సబీనా, శానిటరీ సూపర్‌వైజర్ శివరాంప్రసాద్,శానిటరీ ఇనస్పెక్టర్ బిఏ ప్రసాద్,శానిటరీ వర్కర్స్ శ్యామ్యూల్,ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ రామారావులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

**జగ్గయ్యపేట,జులై 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రధాన కారకులైన ఆర్యవైశ్య నాయకుడు అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం



ఏర్పాటుకు రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల భూమిని కేటాయించటంపట్ల శ్రీవాసవీ సేవాసమితి ప్రతినిధులు హర్షం వ్యక్తంచేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. శ్రీవాసవీ సేవాసమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు పేరూరి నరసింహారావు, జిల్లా అధ్యక్షులు యన్నాకుల రాంబాబు, కార్యదర్శి పెనుగొండ రామకృష్ణ, కురివెళ్ళ వాసు, మాజీ శివాలయ చైర్మన్ గెల్లా పూర్ణచంద్రరావు, యర్రా వెంకటేశ్వరరావు, వీరవల్లి శ్రీనివాసరావు, క్లబ్ ప్రతినిధులు చిన్నం ప్రసాదు, కొత్తా సురేష్, రాయపూడి శ్రీకాంత్, కర్లపాటి వెంకటేశ్వర్లు (కొండ), కొత్తా కృష్ణారావు, డి సందీప్, వూటుకూరి అలేఖ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు పేరూరి నరసింహారావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటను నిలబెట్టిన సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటి శాఖ మ ంత్రి నారా లోకేష్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మన్ను తింటున్న మారాజులు... పట్టించుకోని అధికారులు !?

**జగ్గయ్యపేట, జూలై 17, ప్రభాతవార్త :** కాదేదీ కవితకు అనర్హం అని ఒక కవి అన్నట్లు మన్ను తిని బొజ్జలు పెంచుకోవచ్చు, జేబులు నింపుకోవచ్చునని అక్రమార్కులు నిరూపిస్తున్నారు. అదుపుచేసే వారు లేకుంటే అవినీతికి వేయిపడగలు ఉంటాయన్న ద్వారా వ్యాపారం బాగుంటుందనే యోచన దళారులకు వచ్చింది. అంతే జగ్గయ్యపేట మండల పరిధిలోని పలు గ్రామాలకు ఈ చెరువు మట్టి ట్రాక్టర్లలో రవాణా అవుతోంది. రోజూ అసంఖ్యాక లోడ్ల మట్టి అక్రమంగా తరలిపోతోంది. ఇరిగేషన్,



చందాన చివరికి మట్టిని కూడా భోంచేస్తున్న వారు, వారికి సపోర్టు చేస్తున్న వారు పట్టపగలే తమ అవినీతిని బాహాటంగా కొనసాగిస్తున్న వైనం జగ్గయ్యపేట ప్రాంతంలో వేళ్ళూనుకుంది. చెరువుల్లోని పాటిమట్టి రైతులకు ఎంతగానో ఉపయోగపడు తుందని కూటమి ప్రభుత్వం ఇటీవల రైతులు తమకు అవసరమైన మట్టిని పొందవచ్చునని ఇందుకు సంబంధిత అధికారుల ద్వారా ఉచితంగా మట్టిని సేకరించుకోవచ్చునని ప్రకటించింది. అయితే జగ్గయ్యపేట పట్టణ శివారులో పద్మావతి నగర్ నుండి జయంతిపురం గ్రామానికి పోవుదారిలో గల ఊర చెరువు మట్టికి రెక్కలొచ్చాయి. దాదాపు పది రోజులుగా మట్టి మైనింగ్ కొనసాగుతోంది. ఈ మట్టిని ఇటుకలు తయారు చేసే పరిశ్రమలకు సరఫరా చేయటం మత్స్యశాఖ, రెవిన్యూ, పంచాయితీరాజ్, మైనింగ్, పోలీస్‌శాఖలు ఈ అవినీతిని అడ్డుకోవచ్చు. కాని ఏ శాఖ కూడా ఈఅక్రమాన్ని ఆపేందుకు సాహసించటంలేదు. ఏశాఖను ప్రశ్నించినా సంబంధిత శాఖ ఉండగా తాము ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవటం సాధ్యం కాదంటూ దాటవేస్తున్నాయి. అయితే రాజకీయ పలుకుబడి ఉండటం వల్లనే ఈ అవినీతి కొనసాగు తున్నట్లు సమాచారం తెలుసో_ంది. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే పనులు బాహాటంగా జరుగుతున్న నేపథ్యంలో పాలకులైనా స్పందిం చాల్సివుంది. పాలకుల దృష్టిలేకుండా ఇలాంటి పనులు పగటి వేళల్లోనే ఎలా జరుగుతాయంటూ పలువురు ప్రశ్నిస్తు న్నారు. జిల్లాస్థాయి ఉన్నతాధి కారులైనా స్పందిస్తారేమో వేచి చూడాల్సివుంది మరి !?

## భారీ వర్షంతో రైతన్నల ఆనందం

### - పత్తి పంటకు జీవం.. రైతుల ఆనందం

**ఎ కొండూరు, జులై 17, ప్రభాతవార్త :** ఈ వానా కాలంలో సీజన్‌లో ప్రజలను ఎండలు ఠారెత్తిస్తున్న తరుణంలో ఎండవేడిమి అధిక ఉష్ణోగ్రతను తట్టుకోలేక అల్లాడిపోతున్న జనానికి అలాగే గురువారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఈదురు గాలులతో భారీ వర్షం కురవడంతో ఎ కొండూరు మండల ప్రాంత ప్రజలకు ఉపశమనం కలుగగా, రైతులకు ముఖ్యంగా పత్తి రైతులకు ఈ భారీవర్షంతో పత్తికి జీవం పోసినట్లు ఉందని పత్తిసాగు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఇదే పెద్ద వర్షం కావడంతో రైతుల్లో ఆనందం పెల్లుబికింది. ఈ ఖరీఫ్ సీజన్‌లో వరి నారుమళ్లు వేసిన ఖరీఫ్ అన్నదాత వరిపొలాలు దుక్కులు దున్ని దమ్ములు చేసి వరిపంట సాగుకు ఉపక్రమించే ఏర్పాట్లు చేస్తున్నారు.

## కానూరులో వెలగపూడి లక్ష్మణ్‌దత్ విగ్రహావిష్కరణ

**పెనమలూరు జూలై17,ప్రభాతవార్త :** విద్య,పరిశ్రమలు మరియు సమాజం కోసం ఆయన చూపిన అపరిమిత సహకారాలు ప్రజలకు సేవ చేయాలనే తన జీవితలక్ష్యాన్ని కనబరుస్తుందని కెసిపి లిమిటెడ్ ఛైర్‌పర్సన్,మేనేజింగ్ డైరెక్టర్ వి.ఎల్ ఇందిరాదత్ అన్నారు.గురువారం కానూరు సిద్దార్థ డీమ్డ్ యూనివర్సిటీలో డాక్టర్ వెలగపూడి లక్ష్మణ్‌దత్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు.మాజీ పార్లమెంటుసభ్యుడు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ విద్యాసమాజాభివృద్ధిని పెంపొందించడంలో ఆయన చూపిన అచంచల నిబద్ధతకు నివాళులర్పించారు.సిద్దార్థ అకాడమీ కార్యదర్శి పి.లక్ష్మణరావు,అధ్యక్షుడు ఎం.రాజయ్య, వైస్‌ఛాన్సలర్ పి.వెంకటేశ్వరరావు,రిజిస్ట్రార్ రవిచంద్,లుపాల్గొన్నారు.



## వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా భీమవరపు కోటిరెడ్డి

**పెనమలూరు జూలై17,ప్రభాతవార్త :** వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు యెడుగూరి సందింటి జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు. అందులో భాగంగా పెనమలూరు నియోజక వర్గానికి చెం దిన భీమవరపు కోటిరెడ్డిని నియమించడం జరిగింది. ఈయన మాట్లాడుతూ నిబద్ధతతో సయమపాలన మరచి ప్రజల కొరకు పనిచేసేవారిని పార్టీ గుర్తించి వారికి పదవులను అలంకరింపజేస్తుం దని తెలిపారు. నియోజకవ ర్గంలో పార్టీకార్య కలాపాలను ఎప్పటికప్పుడు బాధ్యతతో అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళి ప్రజా సంక్షేమం, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



## మక్కా పవిత్ర హజ్‌యాత్రకు ముస్లీం సోదరులు దరఖాస్తు చేసుకోవాలి

**ఎ కొండూరు, జులై 17, ప్రభాతవార్త :** మక్కాలోని పవిత్ర హజ్ యాత్రకు ఆసక్తి కలిగిన ముస్లీం సోదరులు ధరఖాస్తులు చేసుకోవాలని ఎపి స్టేట్ హజ్ కమిటీ మెంబర్ షేక్ అబ్దుల్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. హజ్ యాత్రకు వెళ్లాలని ఆశించే ముస్లీం సోదరులు ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని హజ్ 2026కు ఆసక్తి గల యాత్రీకులు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని ఆసక్తి గల హజ్ యాత్రీకులు రాష్ట్రానికి కేటాయించిన పూర్తి కోటాను సద్వినియోగం చేసుకోవాలని ఎపి స్టేట్ హజ్ కమిటీ మెంబర్ షేక్ అబ్దుల్ కోరారు. దరఖాస్తుకు ఇంటర్నేషనల్ పాస్‌పోర్ట్ వ్యాలీడ్ అప్ టు 31-12-2026 రెసిడెన్షియల్ ప్రూఫ్ ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో విత్ వైట్ బ్యాక్ గ్రౌండ్ బ్లడ్ గ్రూప్ బ్యాంక్ పాస్‌బుక్ ఆర్ క్యాష్‌లెస్ చెక్ నిమినీ డిటైల్స్ ధృవపత్రాలు సమర్పించాలని కాంటాక్ట్ డిటైల్స్ మస్జీద్ ఎ.అబూబకర్ టైం 10 టు 1 పిఎం, 5 టు 8 పిఎం మధ్య 9848626266 నంబర్‌లో సంప్రదించాలని జనాబ్ అబ్దుల్ హుస్సేన్ పేర్కొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేసిన ఆర్డీవో



**తిరువూరు, జులై 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులోని శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ (ఐవోసి డీలర్)ని గురువారం తిరువూరు ఆర్డీవో కె.మాదురి ఆకస్మిక తనిఖీ చేసి సంబంధిత యజమానులకు సూచనలు చేశారు.

## కియా కారెన్స్ క్లావిస్ ఈవి ఆవిష్కరణ

**విజయవాడ, జూలై 17, ప్రభాతవార్త :** తమ మొట్టమొదటి తొలి స్వదేశీ మేడీన్‌ఇండియా ఎలక్ట్రిక్ వాహనం కారెన్స్ క్లావిస్ ఇవిని ఆవిష్కరించినట్లు కియా ఇండియా ఎండి గ్వాంగు లీ తెలిపారు. సమగ్ర డిజైన్, సాటిలేని పనితీరు తో తెలివైన, పర్యావరణానుకూల, ఆచరణాత్మక డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. స్నేహితులు, కుటుంబసభ్యులతో సుదీర్ఘ రోడ్ ట్రిప్ లేదా త్వరిత వారాంతపు విహారయాత్ర, సాధారణ నగర ప్రయాణానికి అనువుగా నిర్మించామన్నారు.

## స్కోడా ఇండియా దేశంలో 300 టచ్‌పాయింట్లు

**విజయవాడ, జూలై 17, ప్రభాతవార్త :** తాము భారతదేశంలో 300 టచ్‌పాయింట్లు అధిగమించినట్లు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్‌గుప్తా తెలిపారు. భారతదేశంలో 25 వసంతాలు, ప్రపంచవ్యాప్తంగా 130 సంవత్సరాలను వేడుక చేసుకుంటున్న సందర్భంగా 2025 మొదటి అర్ధభాగపు అత్యధిక అర్ధవార్షిక అమ్మకాలను సాధించామన్నారు. దేశంలో 172 నగరాల్లో సేవలందిస్తున్నామన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పోరేట్ వైద్యం

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జూలై 17,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యశాలల్లో కూడా కార్పోరేట్ తరహాలో వైద్య సేవలను అందిస్తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ పేదలెవరైనా కార్పోరేట్ వైద్యశాలలో వైద్యసేవలు పొదినట్లయితే అందుకు సంబంధించిన రశీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకొంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయనిధిని అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచనా విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండేటువంటి వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినప్పుడు ఆ కుటుంబం ఎంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అలాంటి నిరుపేద కుటుంబాలకు కూడా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో సహాయం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి



సహాయనిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు లబ్దిదారులు కృతజ్ఞతులు తెలిపారు. పట్టణ పరిధిలోని కొంగల వినీతకు రూ.30,028, కోట శశాంత్‌కు రూ.72,250, పదుమూర్తి సారికకు రూ.58,590, మూకిరి విజయలక్ష్మికి రూ.1,05,452, మన్నె కవితకు రూ.28,176, షేక్ జై బున్‌కు రూ.25,240 అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామానికి చెందిన నర్రా శ్రీహరికి రూ.1,32,570, కట్టెంపూడి గ్రామానికి చెందిన వడాలశెట్టి రాంబాబుకు రూ.1,55,564, గోపిశెట్టి సుధారాణికి రూ.74,160, యక్కటి అంకమ్మరావుకు రూ.85వేలు, యేపూరి వీర రాఘవమ్మకు రూ.30,280, చిన ఇటికంపాడు గ్రామానికి చెందిన మాతురాజు శ్రీకాంత్‌కు రూ.2.56లక్షలు, జూపూడి గ్రామానికి చెందిన మల్లంపాటి కోటేశ్వరమ్మకు రూ.59,995, బిక్కి సుభాషినికి రూ. 30,786, మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన శిరిగిరి సుబ్బారావుకు రూ.30,786, సూదా శివపార్వతికి రూ.42,919, దొప్పలపూడి గ్రామానికి చెందిన ఉప్పు ్ర ఆవులూరి ధర్మతేజకు రూ.35వేలు, మన్నవ గ్రామానికి చెందిన పుల్లవెలుగు సామియేలుకు రూ.1,76,510, తాళ్ళపాలెం గ్రామానికి చెందిన పోలిశెట్టి కోటమ్మకు రూ.70వేలు అందజేశారు. ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు కూడా ఆర్థిక సహాయాన్ని అందించారు. వారిలో మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామానికి చెందిన జీతం గోపికృష్ణ తండ్రి శోభనాద్రికి రూ.లక్ష, పట్టణలోని కొమరగుంట రవీంద్రకుమార్ భార్య స్వీటీకి రూ.లక్ష, నరసింగ వెంకటేశ్వర్లు భార్య అంకమ్మకు రూ.లక్ష అందజేశారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, ఆకుల సాంబశివరావు, షేక్ బాబ్జి, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజీసాహెబ్, మొవ్వా వెంకటకృష్ణ, కత్తుల రవికిరణ్, బలరాం, టి.సుధీర్, యక్కటి పద్మారావు తదితరులున్నారు.

# కార్యకర్తల సంక్షేమమే తెదేపా ధ్యేయం : పగడాల

**రాజుపాలెం, జూలై 17 ప్రభాతవార్త :** కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయమని టిడిపి సీనియర్ నాయకులు పగడాల శ్రీనివాసరావు అన్నారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు అంచుల నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు



కార్యక్రమాన్ని రాజుపాలెంలోని జయంతి కాలనీలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వారు ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తల్లికి వందనం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇప్పటికే అందిస్తున్నట్లు వివరించారు. త్వరలో అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతాయని, ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసి ఉపాధ్యక్షులు చొక్కా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు చొక్కా మల్లికార్జునరావు, లంకా వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి వాసా వెంకటేశ్వర్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కొజ్జా శ్రీనివాసరావు, మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి దుదుకు రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పెమ్మా అంకమ్మరావు, మాజీ సర్పంచ్ సఖినాల వలిరాజు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు జంగం రాజేశ్వరరావు, గ్రామ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుడారి గంగారావు, యూనిట్ ఇన్‌చార్జి సఖినాల ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# బడి పిల్లలకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన

**యడ్లపాడు, జులై 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కారుచోల గ్రామంలోని ఎంపిపిఎస్, జెడ్పీ పాఠశాలలో బడి పల్లలకు వ్యక్తిగత శుభ్రత మంచి అలవాట్లుపై నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ అధ్వర్యంలో గురువారం అవగాహన



కార్యక్రమం నిర్వహించారు. విద్యార్ధులను అడిగిన ప్రశ్నలకు సరిఅయిన జవాబు చెప్పిన వారికి బహుమతులు అందజేసారు. ఇందులో ప్రధానంగా ప్రతిరోజు స్నానము, నోటి శుభ్రత, చేతులు ఎప్పుడు కడుక్కోవాలి దానివలన కలుగు ఉపయోగాలు, అరుబయట మలవిసర్జనము వల్ల వచ్చే వ్యాధులు, మూతలేని అహార పదార్ధాలు తీసుకోవడం వలన వచ్చే వ్యాధులు, దగ్గు, తుమ్ము వచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సరియైన వేళకు అహారము ఎన్నిసార్లు తీసుకోవాలి, రాత్రి వేళ తీపి పదార్ధాలు తీసుకున్నప్పుడు నోటిని ఏవిధముగా శుభ్రపర్చుకోవాలి, మరుగుదొడ్డి వాడుట వలన ఉపయోగాలు, కంటిలో నలుసు పడినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు, గృహ పరిశరాలలో నీటి నిల్వ వల్ల కలుగు ఇబ్బందులు, ఈగలు వాలిన పదార్ధాలు తీసుకోవటం వలన వచ్చు వ్యాధులు, నివారించటానికి జాగ్రత్తలు తదితర అంశాలపై విద్యార్ధులకు వివరించారు. కార్యక్రమంలో ఎల్ఇ స్కూల్ హెచ్ఎం పద్మ, ఎంపిపిఎస్ యూ హెచ్ఎం డి జరీనా, ఎంపిపిఎస్ యూపి ఇంచార్జ్ హెచ్ఎం షేక్ సఫారీ, జెడ్పీ హెచ్ఎం ఎంఎస్ రవికుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 16వ సిఎస్‌సి దివాస్ అవార్డు అందుకున్న మండల వాసి

**యడ్లపాడు, జులై 17, ప్రభాతవార్త :** 16వ సిఎస్‌సి దివాస్ 2025సంవత్సరంకు గాను ఢిల్లీలోని యస్‌హూ భూమి కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అత్యధికంగా ట్రాన్‌సెక్షన్ సిఎస్‌సి ద్వారా



జరిపిన దానిలో ఇండియా మొత్తం మీద కేవలం 20మంది అవార్డ్స్ రావడం జరిగింది. ఇందులో భాగంగా అంధ్రప్రదేశ్‌కి రెండో స్ధానం దక్కిందని, మొదటి స్ధానం గుజరాత్ దక్కిందని, సుమారు ఇండియా మొత్తం మీద 5లక్షల 60వేలు సిఎస్‌సి సెంటర్స్ ఉండగా అందులో గ్రామస్ధాయిలో 4లక్షల 24వేల సిఎస్ఇ సెంటర్స్ ఉండగా అందులో కేవలం 20మంది మాత్రమే అవార్డు వరించడం జరిగింది. అంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాకు యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామానికి సంబంధించిన శ్రీ సాయి గణేష్ సిఎస్సి సెంటర్ రెండవ స్ధానం దక్కింది, దీనికి గాను సీఎస్సి సీఈవో సంజయ్‌కుమార్, రాకేష్ చేతులమీదుగా మండల సెంటర్ నిర్వాహకులు వడ్డేపల్లి నరసిహారావు మమెంటో మరియు ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. దానికిగాను చాలా అనందకరంగా ఉందని అయన తెలియజేశారు.

# 1200 ఓటర్లు దాటిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో నూతనంగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు

## -నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి రమేష్

**చిలకలూరిపేట,జులై17,ప్రభాతవార్త:** 1200 ఓటర్లు పైబడిన పోలింగ్ కేంద్రాలలో నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్న మార్గదర్శకాల మేరకు పట్టణంలో 27 పోలింగ్ కేంద్రాలు, చిలకలూరిపేట రూరల్ మండలం పరిధిలో 4 పోలింగ్ కేంద్రాలు, నాదెండ్ల మండల పరిధిలో 3 పోలింగ్ కేంద్రాలు నూతనంగా ఏర్పాటు చేయనున్నట్లు ఈఆర్ఓ రమేష్ తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 242 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. గత ఎన్నికల సమయంలో 239 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఎన్నికల అనంతరం ఎన్నికల సంఘం వారు తీసుకున్న చర్యల మేరకు 1500 ఓటర్లు పైబడి ఉన్న పోలింగ్ కేంద్రాల స్ధానంలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ పరిధిలో 3 పోలింగ్ కేంద్రాలలో 1500 ఓటర్లు పైబడి ఉన్న కారణంగా నూతనంగా 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కారణంగా ప్రస్తుతం 242 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అయితే ఇటీవల ఎన్నికలసంఘం వారు తీసుకున్న చర్యలలో బాగంగా 1200 ఓటర్లు పైబడిన పోలింగ్ కేంద్రాలలో సైతం నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటుచేయాలన్న మార్గదర్శకాలను ఎన్నికల సంఘం పేర్కొంది. దీనితో పట్టణంలో 27, చిలకలూరిపేట మండలంలో 4, నాదెండ్ల మండలంలో 3 అదనంగా పెరగనున్నాయి. ఈ నేపద్యంలో ఎన్నికల సంఘం వారు ప్రతినెలా



జరిపే రాజకీయపార్టీల సమావేశంలో బాగంగా గురువారం తహసిల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. నూతనంగా ఏర్పాటుచేసే పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అధికారులు అందచేశారు. ఈ సమావేశంలో టిడిపి పార్టీ ప్రతినిధులు మురకొండ మల్లిబాబు, షేక్ అజారుద్దిన్, వైసిపి పార్టీలకు చెందిన విడదల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీకి చెందిన యం రాధాకృష్ణ,జనసేన పార్టీకి చెందిన కోట సాంబశివరావు, సుభాని, నవతరం పార్టీకి చెందిన రావు సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు. అధికారులు ఎఈఆర్ఒలు, చిలకలూరిపేట తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్, మున్సిపల్ కమీషనర్ పతి శ్రీహరిబాబు, నాదెండ్ల తహసిల్దార్ చంద్రశేఖర్,యడ్లపాడు తహసిల్దార్ విజయశ్రీలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**అమరావతి, జులై 17 ప్రభాతవార్త :** అమరావతిలో గంటలమ్మ చెట్టు వద్ద గురువారం సైబర్ మోసాలపై ఎయిర్టెల్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమరావతి ఎస్.ఐ. అమీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్




యుగంలో సైబర్ మోసాలు తీవ్రమవుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫోన్ కాల్స్, ఫేక్ లింకులు, క్యూఆర్ కోడ్‌లు, అనధికార ఏపీకే ఫైల్స్ ద్వారా మోసగాళ్ళు వ్యక్తిగత, బ్యాంక్ సమాచారం దోచుకుంటున్నారని తెలిపారు. ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు ధృవీకృత వెబ్‌సైట్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 ను సంప్రదించాలని చెప్పారు. అలాగే ఎయిర్టెల్ స్పామ్ 2.0 అప్లికేషన్ ద్వారా సైబర్ మోసాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఐఓబి బ్యాంక్ మేనేజర్ జయప్రకాష్, ఎయిర్టెల్ డిజిఎం రాకేష్, డిస్ట్రిబ్యూటర్ పూర్ణచంద్రరావు, హైకోర్టు న్యాయవాది బెల్లపు సుబ్బారావు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : సీఐ శ్రీనివాసరావు

**కారంపూడి, జులై 17 ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కారంపూడి సీఐ టీవీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు వాడకంతో జీవితాలు నాశనమై భవిష్యత్తు లేకుండా



పోతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యతోపాటు మంచి ఆరోగ్యం కోసం నిత్యం యోగా, వ్యాయామం చేయాలన్నారు. మండలంలో డ్రగ్స్ సరఫరా చేసినా, వాడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# వాసవీ జాగృతి క్లబ్ అధ్యక్షులుగా కరాలపాటి ఆదినారాయణ

కారంపూడి, జులై 17 ప్రభాతవార్త: కారంపూడి వాసవీ జాగృతి కన్లబ్ నూతన అధ్యక్షులుగా కరాలపాటి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి మహేష్, ట్రెజరర్‌గా ఆత్కూరి భాస్కర్‌ను క్లబ్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ జాగృతి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో



ఆర్డినేటర్ భవిరిశెట్టి రామారావు, వాసవీ దేవస్థానం అధ్యక్షులు మద్దు హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి కొత్తమాసు రామ్మోహనరావు, గౌరవ అధ్యక్షులు చీతిరాల వెంకట కోటేశ్వరరావు, నగరేశ్వరస్వామి, ధర్మకర్త యక్కల శ్రీనివాసరావు, వాసవీ జాగృతి సభ్యులు గుండా వెంకట ఉమామహేశ్వర్, కర్నాటి నరసింహారావు, సూరె ఈశ్వర్‌కుమార్, వెచ్చా వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఛానల్స్ ప్రసారాలు నిలిపివేయటంపై వైకాపా నేతల ఫిర్యాదు

**తెనాలి, జులై 17 (ప్రభాతవార్త) :** ఎస్ ఛానల్‌లో పలువార్త ఛానల్స్ రాష్ట్ర ప్రభుత్వం మీడియాకు సంబంధించి పలువార్తల ఛానల్స్ ప్రసారాలు నిలిపివేతపై పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు సాక్షి ఛానల్, టీవీ 9 ఛానల్స్‌ను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకులు స్థానిక కేబుల్



గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీడియా ఛానల్స్‌పై ఉక్కుపాదం మోపుతుందని స్థానిక కేబుల్ టీవిలో ప్రత్యేకంగా కొన్ని వార్త ఛానల్స్‌ను నిలిపివేయటం పత్రికా భావప్రకటన స్వేచ్ఛను హరించటమేనని, ప్రధానంగా పట్టణంలో స్థానిక కేబుల్ టీవీ ఛానల్స్ ఐన సిటీకేబుల్, హెచ్‌సివి, ఆపరేటర్లను, ఎంఎస్ఓ మీద ఒత్తిడి తెచ్చి ఈ విధంగా ఛానల్స్ నిలుపుదల చేయటం, ప్రజలకు వైసీపీ పార్టీని దూరం చేసే ఆలోచనే అని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, తాడిబోయిన రమేష్, వైసీపీ పట్టణ అధ్యక్షులు దేసు శ్రీనివాసరావు, మన్నవ ప్రభాకర్, పలువురు పాల్గొన్నారు.

# ఈ సంవత్సరం నల్లబర్లీ పొగాకు సాగుచేయవద్దు

## -పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎడిఎ

**చిలకలూరిపేట,జులై17,ప్రభాతవార్త:** మండలంలోని గోపాళంవారిపాలెం, రాజాపేట గ్రామాలలో వ్యవసాయశాఖ వారు పొలం పిలుస్తొంది రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ అధికారి కెవి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎడిఎ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ సీజన్‌లో నల్లబర్లీ పొగాకు సాగుచేయరాదని తెలిపారు. వీటిని అతిక్రమించి నల్లబర్లీ పొగాకు సాగుచేసిన యెడల పంట ఏ దశలో ఉన్నా తొలగించడం జరుగుతుందని ఆయన వివరించారు. అలాగే కౌలు రైతు గుర్తింపు కార్డుయొక్క ప్రాధాన్యతను గుర్తిస్తూ చిన్న రైతులు, అసలు భూమి లేనివారు కౌలుకు పొలం వేస్తున్నట్లు, అయితే ప్రభుత్వం నుంచి వచ్చే



ప్రతిఒక్క పధకానికి వారు కూడా అర్హులవుతారని ఆయన చెప్పారు. కావున కౌలుచేసే ప్రతి రైతు ఈసిసిఆర్‌సి కార్డును పొంది ఉండాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి సిహెచ్ సరిత మాట్లాడుతూ పంటల భీమా పథకం గురించి రైతులకు వివరించారు. ప్రధానమంత్రి పసల్‌భీమా యోజన ఆధారంగా తుఫానులు, కరువు, అకాలవర్షాల వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించిన పంట నష్టాన్ని అంచనావేసి బీమా పరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జులై 31లోపు రైతులందరూ ప్రీమియం చెల్లించి పియంఎఫ్‌బివైలో నమోదు చేయించుకొని రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిదంగా పొగాకు అమ్మే రైతులు షెడ్యూల్ తదితర అంశాల గురించి ఎపి మార్క్‌ఫెడ్ వారిని సంప్రదించవలసినదిగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ ఎస్ ప్రవీణ్, గ్రామ వ్యవసాయ సహయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కారంచేడు కన్నీటి వ్యధకు 40 ఏళ్ళు

**మంగళగిరి, జులై 17, ప్రభాతవార్త :** 4 దశాబ్దాల నాటి కారంచేడు మాదిగ సామాజిక వర్గం పై ఓ సామాజిక వర్గం సాగించిన దమనకాండ మారణకాండకి, నేటికి 40 సంవత్సరాలు అయిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఆర్పిఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ పేర్కొన్నారు. మాదిగ సామాజిక వర్గ గర్భిణీ స్త్రీల, పిల్ల తల్లులపై కారంచేడు మాదిగపల్లె ప్రజలపై పట్టపగలే మారణాయుధాలతో వేటాడి వెంటాడి మారణ హోమం సృష్టించారని ఆరోపించారు. నిందితులునేరగాళ్లను వదిలేసి సిగ్గూ లజ్జా లేకుండా బాధితులు, నిరసనకారులపై పోలీస్ వ్యవస్థ సాగించిన దాష్టీకం దమనకాండ చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోయిందన్నారు.సనాతన ధర్మాన్ని భారత దేశంలో బహిష్కరించాలి బ్యాన్ చెయ్యాలని చిలువూరు నాగరాజు మాదిగ పిలుపు ఇచ్చారు. నేపథ్యంలో సనాతన ధర్మం పేరుతో రాష్ట్రంలో మనువాద హిందూ మతోన్మాద విష బీజాలు వెదజల్లుతూ మత సామరస్యానికి విఘాతం కలుగజేస్తున్న డిప్యూటీ సీఎం పైముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన చర్యలు తీసుకోవాలని చిలువూరు నాగరాజు మాదిగ విజ్ఞప్తి చేశారు.

# జగజ్జీవన్‌రామ్ సినిమా షూటింగ్‌కు రండి

## -హోం మంత్రి అనితను ఆహ్వానించిన సినీ దర్శకుడు దిలీప్‌రాజా

**తెనాలి, జులై 17 (ప్రభాతవార్త) :** నిర్మాణంలో ఉన్న బాబు జగజ్జీవన్‌రామ్ సినిమా షూటింగ్‌కు రావలసిందిగా రాష్ట్ర హోమ్ మంత్రి అనితను కోరినట్లుగా సినీ దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. గురువార తెనాలిలో హోమ్‌మంత్రి అనితను దర్శకుడు దిలీప్‌రాజా, నటుడు మిలటరీ ప్రసాద్, హరి కలిశారు. జగజ్జీవన్ రామ్ సినిమా ప్రోగ్రేస్‌ను హోమ్ మంత్రికి వివరించినట్లుగా దిలీప్‌రాజా చెప్పారు.



దిలీప్‌రాజా దర్శకత్వంలో గతంలో నిర్మించిన అంబేద్కర్ 100భాగాల ధారావాహిక సీరియల్లో దుర్గాభాయ్, దేశ్‌ముఖ్ పాత్రలో హోమ్ మంత్రి అనిత నటించినట్లు దిలీప్‌రాజా గుర్తు చేశారు. దాదాపు వంద సంవత్సరాల క్రితం జరిగిన జగజ్జీవన్‌రామ్ జీవిత చరిత్రను తెరకెక్కించటానికి మరో ఆరు మాసాలు సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు.

# హెచ్ఐవి నివారణ అందరి బాధ్యత

## జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మంజుల

**నరసరావుపేట టౌన్, జులై 17 ప్రభాతవార్త :** హెచ్ఐవి నివారణ అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.మంజుల అన్నారు. గురువారం సమీక్షా సమావేశాన్ని పల్నాడు జిల్లా మెడికల్ అండ్ హెల్త్, ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐసిటిసి కేంద్రాలు, ఏఆర్‌టి సెంటర్‌లు, స్వచ్ఛంధ సంస్థలతో రివ్యూ మీటింగ్ జరిగింది. డాక్టర్ మంజుల మాట్లాడుతూ ప్రతి రోజూ మందులు క్రమం తప్పకుండా వాడాలన్నారు. వైరల్ లోడ్ పరీక్షలలో 200 కన్నా తక్కువ కాపీలు వస్తే హెచ్ఐవి వ్యాప్తిచెందదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు డాక్టర్ మురళీకృష్ణ, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ సయ్యద్ జానీబాషా, సూపర్‌వైజర్ జ్యోతుల వీరాస్వామి, ప్రాజెక్ట్ ఆఫీసర్ రత్నకుమార్, శశిధర్‌రెడ్డి, స్వచ్ఛంధ సంస్థలు రీడ్స్, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# న్యాయవాద వృత్తికే వన్నెతెచ్చిన చలువాది

**సత్తెనపల్లి, జూలై 17 ప్రభాతవార్త :** న్యాయవాద వృత్తిని సీనియర్ న్యాయవాది చలువాది సత్యనారాయణ వన్నె తెచ్చారని పలువురు న్యాయవాదులు, ప్రముఖులు కొనియాడారు. 35 సంవత్సరాలుగా న్యాయవాదిగా కొనసాగుతున్న ఆయనను పొట్టి శ్రీరాములు పార్కు ఫ్రెండ్స్ అసోసియేషన్



ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు అండగా ఎన్నో సలహాలను అందించారని తెలియజేశారు. వివిధ బ్యాంక్‌లలో రుణాలు తీసుకున్న రైతులకు, ఖాతాదారులకు సైతం వారి సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజవరపు శివనాగేశ్వరరావు, విజయ్‌కుమార్, జక్కుల లక్ష్మీనారాయణ, ఎలినేడి పట్టాభి రామారావు, మక్కపాటి ప్రసాద్, లింగంశెట్టి సుబ్బారావు, రఘు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరించుకోవచ్చు

## -బ్యాంకు మేనేజర్ విజయ చైతన్య

**పొన్నూరు, జూలై 17,ప్రభాతవార్త:** కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వ న్యాయనిపుణుల



సహాయాన్ని పొందాలని బ్యాంకు మేనేజర్ డి.విజయ చైతన్య సూచించారు. పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, పూర్తి అదనపు బాధ్యతల న్యాయాధికారి పవన్‌కుమార్ ఏకా ఆదేశాల మేరకు జెకె వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ విజయ చైతన్య మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయస్థానాలు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో పాటు మధ్యవర్తిత్వ న్యాయనిపుణుల సలహాలతో కూడా మరికొన్ని కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. స్థానిక సివిల్ కోర్టు నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, మీడియేషన్ న్యాయవాది పి.విజయకుమార్, కోర్టు సూపరింటెండెంట్ అంబటి రాజ్యలక్ష్మి, మగ్బుల్‌బేగ్, జి.శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాస రావు, కృష్ణ యామా, న్యాయవాదులు, న్యాయవాది గుమాస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికే రైతు బంధు పథకం

## -మార్కెట్ యార్డు కార్యదర్శి సుబ్బారావు

**తెనాలి, జులై 17 (ప్రభాతవార్త) :** రైతు సంక్షేమమే వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ ధ్యేయంగా పని చేస్తుందని, వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి సుబ్బారావు వెల్లడించారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంట రక్షణకు రైతు బంధు పథకం కార్డును తీసుకుంటే పంటను మార్కెట్ యార్డు గోదాములో నిల్వ ఉంచి, గిట్టుబాటు ధర వచ్చినప్పుడు పంటను అమ్ముకోవచ్చని, అంతే కాకుండా నిల్వ చేసిన సరుకునకు భీమా సౌకర్యం ఉంటుందని, అవసరమైనప్పుడు నామ మాత్రపు వడ్డీతో ఋణం పొందే సౌకర్యం కలదని, కావున తెనాలి పరిసర ప్రాంత రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యార్డ్ కార్యదర్శి తెలిపారు.

# ఈశ్వర్ కళాశాలలో డిప్లమో విద్యార్థులకు అవగాహన సదస్సు

**నరసరావుపేట టౌన్, జులై 17 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఛైర్మన్ షేక్.మీరావలి, కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్.నజీమా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా క్రమశిక్షణతో తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమన్నారు. మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన ముక్తియార్, జెబీన్, మణికుమార్‌లకు నగదు బహుమతులను అందజేశారు.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల

సత్తెనపల్లి, జూలై 17 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో గురువారం జరిగిన షేక్ సుల్తాన్ కుమార్తె షహీరాబాద్ వివాహ కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల, నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ మనోవిజ్ఞాన శిక్షణా,నైపుణ్య తరగతులు

**పొన్నూరు, జూలై 17,ప్రభాతవార్త:** సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్(స్పెల్టో) ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ శనివారం నుంచి ఉపాధ్యాయ మనోవిజ్ఞాన, శిక్షణా నైపుణ్యాల తరగతులు పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నట్లు స్పెల్టో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య తెలిపారు. ప్రతి శనివారం ఏదో



ఒక అంశంపై మాజీ శాసనమండలి సభ్యుడు కె.ఎస్.లక్ష్మణరావు నేతృత్వంలో విజయవాడలోని పోరంకి ఎడ్యుకేషన్ కౌన్సిలింగ్ రీసెర్చ్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి శనివారం మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శనివారం మంచి ఉపాధ్యాయునికి ఉండవలసిన లక్షణాలపై మాజీ శాసనమండలి సభ్యుడు కెఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తారన్నారు. ఉపాధ్యాయుల మనోవిజ్ఞాన నైపుణ్యాలు, కౌన్సిలింగ్ విధానంపై ప్రొఫెసర్ కె.ఆర్.శేషాద్రిరావు ప్రసంగిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని అవసరమైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాగయ్య కోరారు. పూర్తి వివరాలకు సెల్ నెం.994 9929674, 9494997098, 94946 23764 (గుంటూరు), 8885472618(కృష్ణా), 986622 5144(పల్నాడు), 9346404004 (బాపట్ల) సంప్రదించాలని కోరారు.

# మిద్దె తోటల పెంపకం ప్రదర్శనపై విద్యార్థులకు అవగాహన

**నరసరావుపేట టౌన్, జులై 17 ప్రభాతవార్త :** పట్టణంలోని నారాయణ ఇ-టెక్నో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు గురువారం మిద్దె తోటల పెంపకం, ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు ఇంట్లోనే పండించుకునే విధానాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ షేక్.బాష మాట్లాడుతూ కిలారు మల్లికార్జునరావు ఇంటిపై 15 రకాల కూరగాయలను పండిస్తున్నారని తెలియజేశారు. సేంద్రీయ వ్యవసాయ ప్రదర్శన గురించి తెలియజేశారు. ఇంటి పరిసరాలలో కూరగాయల పెంపకం చేపట్టాలన్నారు. ఎరువులు, పురుగు మందులు లేనటువంటి తాజా కూరగాయలను ఇంటి వద్దనే పండించుకొని రుచికరమైన ఆహారం తీసుకోవాలన్నారు. తెగుళ్ళు నివారించేందుకు వేపనూనె, పులిసిన మజ్జిగ పిచికారి చేస్తే కూరగాయలు మంచిగా దిగుబడి వస్తాయన్నారు.

# వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

**నరసరావుపేట, జులై 17 ప్రభాతవార్త :** వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణా తరగతులను గురువారం నిర్వహించారు. నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో రావిపాడురోడ్డులో 7వ ఉచిత యోగా శిక్షణా శిబిరం నిర్వహించారు. యోగాచార్యులు గెల్లి శ్రీనివాసరావు, విపశ్యనా ధ్యానం చేయించారు. రామాంజిరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులకు హాజరైన ప్రతి ఒక్కరికీ ఉచిత షుగర్ టెస్ట్‌లను నిర్వహించారు. సహాయక గురువు బండి కొండారెడ్డి, వై.నాగేశ్వరరెడ్డి, తియ్యగూర వీరారెడ్డి పాల్గొని యోగా అభ్యాసనాలను తెలియజేశారు.

# మహిళా రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు

**నరసరావుపేట క్రైం, జూలై 17 ప్రభాతవార్త :** మహిళా రక్షణ చట్టాలపై, మహిళా శక్తి పై అవగాహన సదస్సును గురువారం స్థానిక పిఎన్‌సి అండ్ కెఆర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. టూటౌన్ సి.ఐ. హైమారావు, ఎస్.ఐ.లు హరిబాబు, లేఖ ప్రియాంక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మహిళల పట్ల సమాజంలో



జరుగుతున్న నేరాలను ఉదాహరణలుగా తెలియజేశారు. ఆపదలో ఉన్న సమయంలో వారు పోలీసులకు సమాచారం అందించడం ద్వారా ఎటువంటి రక్షణ పొందవచ్చో వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వం 181 టోల్‌ఫ్రీ నెంబర్‌ను కేటాయించడం ద్వారా గృహ హింస, వరకట్న వేధింపుల గురించి ఫిర్యాదు చేయవచ్చన్నారు. 112 డయల్ చేయడం ద్వారా అత్యవసర సేవలను పొందవచ్చన్నారు. 1091 కి ఫోన్ చేయడం ద్వారా మహిళా వేధింపులు, అక్రమ రవాణాను అరికట్టవచ్చన్నారు. 1008 కి ఫోన్ చేసి పిల్లలపై లైంగిక వేధింపుల సమాచారం, 1930కు ఫోన్ చేసి సైబర్ నేరాలు అరికట్టడం, 1972కు ఫోన్ చేసి గంజాయి, మత్తు పదార్థాల సమాచారం తెలియజేయవచ్చని పోలీస్ అధికారులు వివరించారు.

# డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆధ్వర్యంలో బాలల హక్కులు, చట్టాలపై అవగాహన

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం బాలల హక్కులు – చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని




స్థానిక హార్డ్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట డివిజన్ పరిధిలో ఉన్న వివిధ ప్రాజెక్టల సిడిపివోలు, చైల్డ్ వెల్ఫేర్ పోలీస్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, సచివాలయాల ఎంఎస్‌కెలు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాలల హక్కులను ఏ విధంగా కాపాడుతుందో తెలియజేశారు. చిన్నారులను దత్తత తీసుకోవడానికి కావాల్సిన అర్హతలను వివరించారు. తప్పనిసరిగా బాలికలకు విద్య అందించాలని తెలియజేశారు. బాల్య వివాహాలను అరికట్టాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

# వ్యవసాయ సొసైటీలకు నూతన అధ్యక్షులు ఎంపిక

రొంపిచర్ల, జూలై 17 ప్రభాతవార్త : మండలంలోని సుబ్బయ్యపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షునిగా ఇంటూరి



వెంకటప్రసాద్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అభినందించారు. సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే అరవింద్‌బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల నాయకులు గాడిపర్తి సురేష్, పల్లెల నాగిరెడ్డి, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఇక్కుర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా కొల్లి వెంకటేశ్వర్లు...**

ఇక్కుర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా కొల్లి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు అఫిషియల్ పర్సన్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవికుమార్ కొల్లి వెంకటేశ్వర్లుకు బాధ్యతలను అప్పగించా రు. కార్యక్రమంలో సిఈవో కంటు శ్రీనివాసరావు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ బొడ్డపాటి పేరయ్య, గ్రామ నాయకులు కనుమూరి రమేష్, గిరిధర్, రాఘవ పాల్గొన్నారు.

# జిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ నల్లపాటి చంద్రశేఖరరావుకు ఎమ్మెల్యే నివాళి

**నరసరావుపేట టౌన్, జూలై 17 ప్రభాతవార్త :** జిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ నల్లపాటి చంద్రశేఖరరావుకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నివాళులర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము నివాసానికి వెళ్ళి పరామర్శించారు.



చంద్రశేఖరరావు మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చంద్రశేఖరరావు జిడిసిసి బ్యాంక్ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని రైతులకు, పేద వర్గాలకు అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గుర్తు చేశారు. ఆయన వెంట ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, నాయకులు ఉన్నారు.

**వరవకట్ట మసీదును సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ...**

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురువారం వరవకట్టలో నిర్మాణంలో ఉన్న మసీదును సందర్శించారు. ఆగిపోయిన నిర్మాణాలను పరిశీలించారు. నిర్మాణ కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అనుమతులకు సంబంధించి వివరాలు తీసుకున్నారు. మసీదు నిర్మాణాన్ని పూర్తి చేసి వేగంగా ముస్లిం సోదరులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన జడ్పిటీసి ఎంపీపీల శిక్షణ

**గుంటూరు తూర్పు, జులై 17 (ప్రభాతవార్త) :** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మూడు రోజుల పాటు జడ్పీటీసీలు ఎంపీపీలకు శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. కార్యక్రమాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయితీరాజ్ వ్యవస్థ ఎన్నికైన మహిళ ప్రజాప్రతినిధుల పాత్ర, విధులు, బాధ్యత,



గ్రామసభ, విధానాలు, భావవ్యక్తీకరణ, నైపుణ్యం, నాయకత్వం ప్రభావం, కార్యాచరణ ప్రణాళిక అనే అంశాలపై శిక్షకులు ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. గురువారం చివరి రోజు ప్రజాప్రతినిధులు అందరితో కలిసి జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జడ్పీ సీఈవో జ్యోతిబసు గ్రూప్ ఫోటో దిగారు. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# యంఏ ఎకనామిక్స్ ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై17, ప్రభాతవార్త:** వర్సిటీ పరిధిలో ఏప్రిల్‌లో నిర్వహించిన యంఏ ఎకనామిక్స్ కోర్సుల 4వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు గురువారం విడుదల చేశారు. 21కి 21 మంది ఉత్తీర్ణత సాధించారని ఆయన పేర్కొన్నారు. అలాగే యంఏ ఆర్కియాలజీ కోర్సు ఫలితాలను కూడా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ కోర్సులో19కి 19మంది ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. రీవాల్యుయేషన్‌కు రూ1860, పర్సనల్ వెరిఫజకేషన్‌కు రూ.2190లను ఈనెల 23వ తేదీలోగా చెల్లించి దరఖాస్తులు చేసుకోవచ్చునని సూచించారు.

# ఉద్యోగి మృతికి సంతాపం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై17, ప్రభాతవార్త:** వర్సిటీలోని బాలుర వసతిగృహాల్లో దినసరి వేతన ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న కె. ప్రత్యగాత్మ మృతికి వర్సిటీ సంతాపం వ్యక్తం చేసింది. తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, బాలుర వసతిగృహాల తాత్కాలిక ఛీఫ్ వార్డెన్ ఆచార్య కె.మల్లిఖార్జునలు ప్రత్యగాత్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గురువారం బాలుర వసతిగృహంలో సంతాపసభ ఏర్పాటుచేసి నివాళులు అర్పించారు. 15ఏళ్ళుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారని అకాలమరణం ఆ కుటుంబానికి తీరనిలోటని అన్నారు. ఈ సందర్భంలో అడిషనల్ చీఫ్ వార్డెన్ డాక్టర్ డి.శ్రీనివాస్, సూపరింటెండెంట్ భానుప్రసాద్, రెసిడెన్షియల్ వార్డెన్స్, వసతిగృహాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి దాతలు సహకారం అభినందనీయం

## -ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి

**కొల్లిపర,జూలై 17 ప్రభాతవార్త:** విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు సహకారం అందించటం అభినందనీయమని ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి అన్నారు.గురువారం మండల




పరిధిలోని మున్నంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్నేహ హస్తాలు పౌండేషన్ అందజేసపిన పెన్నులు..నోట్ పుస్తకాలను ఉపాధ్యాయులతో కలసి ఆమె పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి వెంకాయమ్మ, బి.నాగూర్,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలి

## -మండల వైద్యాధికారి నేహ

కొల్లిపర,జూలై 17 ప్రభాతవార్త: దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ప్రతి నెల తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి నేహ అన్నారు.గురువారం మండల పరిధిలోని తూములూరు సుగాలీ కాలనీలో వైద్యాధికారులు ప్యామిలీ పిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ బీపీ,షుగర్ వ్యాదిగ్రస్తులు వైద్యుల సలహాల మేరకు మందులు వాడుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ లలిత,డీఈవో బొమ్ము కోటిరెడ్డి,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా జీవించాలి

## గుంటూరు సౌత్ జోన్ డిఎస్పి భానోదయ

**పెదనందిపాడు జులై 17 (ప్రభాతవార్త) :** గ్రామాలలో ప్రజలు కక్షలు కార్పన్యాలు పక్కనపెట్టి శాంతియుతంగా జీవించాలని గుంటూరు సౌత్ జోన్ డిఎస్పి భానోదయ అన్నారు. బుధవారం రాత్రి పెదనందిపాడు మండలం రావిపాడు లో పెదనందిపాడు



పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లెనిద్ర కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజలతో మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలన్నారు. వారి బాధ్యత ఉపాధ్యాయులు పైనే కాకుండా తాము కూడా అనుక్షణం పరివేక్షించాలన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలని. ప్రతి చిన్న విషయానికి గొడవలు పడి కేసులు నమోదు చేసుకోరాదు అన్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసికట్టుగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామాలలో ఏవైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లయితే వెంటనే 100. ఫోన్ కానీ. లేదా పోలీసులు కానీ సమాచారం తెలియజేయాలన్నారు. వారి వెంట పెదనందిపాడు ఎస్. ఐ. అద్దంకి మధు పవన్ ఉన్నారు.

# గాదె యువసేన ఆధ్వర్యంలో ఘనంగా గాదె మధుసూదన రెడ్డి జన్మదిన వేడుకలు

**పిట్టలవానిపాలెం,జులై17,ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోగల వైయస్‌ఆర్ ఐలాండ్ సెంటర్ నందు వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన రెడ్డి జన్మదిన వేడుకలు గాదె యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాదె యువసేన,అభిమానుల ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్, కర్లపాలెం మాజీ శ్రీగిరి మరుప్రోలు శివారెడ్డి, కుంచల వీరరాఘవరెడ్డి,దేగల రవి రెడ్డి,అలవల అశోక్ రెడ్డి, పులుగు గోపిరెడ్డి,గోవతోటి అజయ్,దోమ శ్రీనివాసు రెడ్డి, చేబ్రోలు రవికుమార్,దేగల దుర్గారెడ్డి,పులి దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సాటిలేని ఆఫర్లతో సామ్‌సంగ్ డేస్ సేల్

**విజయవాడ, జూలై 17, ప్రభాతవార్త :** ఈనెల 12 నుండి 18 వరకు సామ్‌సంగ్.కాం, సామ్సంగ్‌యాప్, సామ్సంగ్‌స్టోర్లలో సామ్‌సంగ్‌డేస్ సేల్‌ను అందిస్తున్నట్లు సామ్‌సంగ్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. తాము ఏఐ ఆధారిత సాంకేతికతపై దష్టిపెట్టామన్నారు. స్మార్ట్‌ఫోన్లు, టివిలు, టాబ్లెట్లు, రిఫ్రిజిరేటర్లు, ల్యాప్‌టాప్లు, వాషింగ్ మెషిన్లపై ఉత్తమ ఆఫర్లు, ప్రత్యేక ఎక్స్చేంజ డీల్స్ అందిస్తామన్నారు.

# వసతి గృహాల్లోని విద్యార్థుల చదువులు మెరుగుపడాలి

**బాపట్ల,జులై17,ప్రభాతవార్త:** వసతి గృహాల్లోని విద్యార్థుల చదువులు మెరుగుపడాలని వారి సంక్షేమమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగుల సంక్షేమ ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణపై ఆ శాఖల జిల్లా అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. వసతి గృహాలలోని విద్యార్థులను మీ సొంత పిల్లలుగా భావించాలన్నారు. వారి చదువుల కొరకు ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధులు వృధా కారాదన్నారు. వసతి గృహాలలో మంచిగా చదువుకోవడానికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థుల సంరక్షణ బాధ్యత వసతి గృహ సంక్షేమ అధికారులదేనన్నారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు, ఏటిబిసిడబ్ల్యూఓ లు ప్రతిరోజు ఒక వసతి గృహాన్ని విధిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా సంక్షేమశాఖల అధికారులు వారంలో మూడు వసతి గృహాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. 25 ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలోని 1,474 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. అలాగే జిల్లాలోని 10 ఎస్టీ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మొత్తం 779 మంది విద్యార్థులు ఉండగా, 27



బిసి వసతి గృహాలలో 827 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థుల హాజరు, ఎఫ్ ఆర్ ఎస్ వివరాలు ప్రతిరోజు కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. వసతి గృహాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను హెచ్ డబ్ల్యు ఓ లు, జిల్లా సంక్షేమ అధికారుల ఫోన్లకు అనుసంధానించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో అడ్మిషన్లు పెరగడానికి వారం రోజులపాటు గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భావితరాల కొరకు వసతి గృహాలను సమర్థంగా నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పక్కాగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అధిక పోషక విలువలు ఉండేలా ప్రభుత్వమే మెనూ జారీ చేసిందన్నారు. ఆప్రకారమే నాణ్యమైన భోజనం, అల్పాహారం విద్యార్థులకు అందించాలన్నారు. నాణ్యత లోపిస్తే విద్యార్థులు రోగాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వంటశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం కలుషితం గాకుండా చూసుకోవాలన్నారు. భోజనం తయారీలో నాణ్యత లోపించినా, నిర్లిప్తంగా వ్యవహరించిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాలుగో తరగతి ఉద్యోగుల పనితీరు సరిగా లేకపోతే తక్షణమే నివేదిక పంపాలన్నారు. వసతి గృహాలలో పరిశుభ్రమైన తాగునీరు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వో ప్లాంట్లు చక్కగా వినియోగించుకోవాలన్నారు. వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పంచాయతీ అధికారులు చేపట్టాలన్నారు. వసతి గృహాలను నెలలో రెండు పర్యాయాలు వైద్యాధికారులు పరిశీలించాలన్నారు. అనుమతి లేకుండా విద్యార్థులను ఎట్టి పరిస్థితులలో బయటకు పంపరాదని హెచ్చరించారు. సచివాలయంలోని మహిళా పోలీస్ ప్రతిరోజు తమకు కేటాయించిన వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజాదిబోరా, బిసి సంక్షేమ అధికారిని శివలీల, ఎస్టి సంక్షేమ శాఖ అధికారి ప్రకాష్ రావు, మహిళ, శిశు సంక్షేమశాఖ పిడి రాధా మాధవి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి సువార్త, సహాయ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ళు రావడం లేదంటూ ఎమ్మెల్యే నసీర్‌కు ప్రగతినగర్ వాసుల వినతి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు, జులై 17 (ప్రభాతవార్త) :** నమస్తే సార్, మేము నగరంలోని ప్రగతి నగర్ నుంచి సార్...ఈ రోజు మాకు నీళ్ళు రాలేదయ్యా బాగా ఇబ్బంది ఉంది. అంటూ గురువారం ఉదయాన్నే ఎమ్మెల్యే నసీర్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్ వచ్చిన పది నిమిషాల్లో తమ సిబ్బందితో కలిసి



ఎమ్మెల్యే నసీర్ ప్రగతినగర్ ప్రాంతానికి వెళ్ళారు. తనకు కాల్ చేసిన మహిళలతో మాట్లాడార. అసలు మంచి నీళ్ళు ఎందుకు రావడం లేదనే అంశంపై వివరాలు తీసుకున్నారు. సంబంధిత అధికారులకు వెంటనే పిలిపించాలని ఆదేశాలిచ్చారు. మంచినీటి సరపరాలో గల అంతరాయం ఏమిటి, ఎక్కడ సమస్య వచ్చింది అని ఆరా తీస్తూనే తక్షణ చర్యగా మంచినీటి ట్యాంకర్లు తెప్పించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే నసీర్ ఆ ప్రాంతంలో అడుగుపెట్టిన 30 నిమిషాల్లోనే ట్యాంకరు రావడం ప్రారంభమయ్యాయి. మంచినీళ్ళు లేవంటూ గొంతెండిన మహిళల కళ్ళల్లో ఆనందాలు కనిపించాయి. ఇదిగో అక్కా ట్యాంకర్ వచ్చింది రండి నీళ్ళు పట్టుకుందాం అంటూ పరుగు పరుగున మహిళలు కదిలివచ్చారు. ట్యాంకర్ల ద్వారా నీళ్ళు పట్టుకుని అయ్యా నసీర్‌బాబు ఒక్క ఫోన్ చేసిన వెంటనే నీళ్ళు తెప్పించారు. ధన్యవాదాలు అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఇలా ప్రగతినగర్‌లో 16లైన్లకు మంచినీటి ట్యాంకర్లను తెప్పించారు. ఆ ప్రాంతంలో అందరికీ మంచినీటి సరఫరా జరిగే వరకు ఎమ్మెల్యే నసీర్ అక్కడే ఉండి పర్యవేక్షించారు. ఇదే సమయంలో సంబంధిత అధికారులను పిలిపించి ఈ ప్రాంతానికి మంచినీటి సరఫరాలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మళ్ళీ ఇలాంటి పరిస్థితి రాకూడదని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రజలకు తాను ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటానని, ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు కనీస వసతులు కల్పించేందుకు స్థానిక పార్టీ నాయకులు చొరవ చూపాలన్నారు. ఇక్కడ సమస్యలు ఏమైనా ఉంటే ముందుగానే పార్టీ కేడర్ తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్స్ ఎల్లావుల అశోక్, మీరావలి, బట్ట రాజా, ఐలా శ్రీనివాసరావు, మాదాసు శేఖర్, కొండలు, కొలగాని సుబ్బారావు, పసుపులేటి సైదా, షేక్ ఖలీల్, లింగారవు, దొంతుపోయిన పవన్, కొలగాని శివరామకృష్ణ, మల్లాది కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా చర్యలు తీసుకోవాలి : ఇన్‌చార్జి కమీషనర్ చల్లా ఓబులేసు

**గుంటూరు తూర్పు, జులై 17 (ప్రభాతవార్త) :** నగరపాలక సంస్థ పరిధిలో ప్రజారోగ్యానికి భంగం కల్గిస్తున్న సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి కమీషనర్ చల్లా ఓబులేసు అన్నారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరంలోని హోటల్స్, చికెన్, మటన్‌స్టాల్స్, కర్రీపాయింట్స్ నిర్వాహకులతో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వినియోగం నిషేదంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కమీషనర్ మాట్లాడుతూ సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన ప్రజారోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతుందన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించేలా ప్రజలు చికెన్



లేదా మటన్ షాప్‌లకు వెళ్ళే వారు ఇంటి నుండి స్టీల్ బాక్స్‌లు తెచ్చుకుంటే వారికి కిలోకి రూ.10లు తగ్గించడానికి ఆయా స్టాల్స్ అసోసియేషన్ ప్రతినిదులు ఆమోదం తెలపడం అభినందనీయమన్నారు. చికెన్, మటన్‌షాప్స్, కర్రీస్ పాయింట్స్ దగ్గర సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేదించామని బోర్డ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజారోగ్య సిబబంది, అధికారులు, శానిటేషన్ కార్యదర్శులు తమ పరిధిలో ప్రజలు సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా అవగాహన కల్గించడం, విక్రయించే షాప్స్‌కి అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఆరోగ్య రక్షణకు సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ కవర్లను వాడకుండా గుడ్డ లేదా జ్యూట్ సంచులను వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ కమీషనర్, ఇన్‌చార్జి సిఎంఓహెచ్ టి.వెంకటకృష్ణయ్య, ఇన్‌ఛార్జి ఎంహెచ్ఓ సోమశేఖర్, ప్రజారోగ్య అధికారులు, చికెన్, మటన్‌షాప్స్, హోటల్స్, కర్రీ పాయింట్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# పొట్టిశ్రీరాములుకు కూటమి ప్రభుత్వం ఘన నివాళి


**మాచర్ల, జులై 17 ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు పేరిట కూటమి ప్రభుత్వం స్మృతివనం ఏర్పాటు చేసి ఆయనకు ఘన నివాళి అర్పించిందని మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. గురువారం స్థానిక పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలూరి నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసి అమరజీవి పొట్టి శ్రీరాములును గుర్తుంచుకునేందుకు ఆయన పేరిట స్మృతి వనం ఏర్పాటు చేసి అందులో పొట్టి



శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. పొట్టిశ్రీరాములు ప్రాణ త్యాగాన్ని స్మరించుకునేందుకు కూటమి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు పేరిట స్మృతివనం ఏర్పాటుకు స్థలం కేటాయించడం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మేడం సాంబశివరావు, శ్రీవాసవీ అమ్మ వారి దేవాలయ అధ్యక్షులు భవనాశి వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు మేడం నాగేశ్వరరావు, ఓరుగంటి చెన్నకేశవరావు, తిరువీధుల నాగేశ్వరరావు, ఓబులశెట్టి మల్లికార్జునరావు, బచ్చు శ్రీనివాసరావు, చీదెళ్ళ ఆంజనేయులు, గట్ల కోటిరెడ్డి, ఎస్ఐసీ కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.


# విజ్ఞాన్స్‌వర్సిటీకి రూ.58.27లక్షల ప్రాజెక్టు మంజూరు

**పొన్నూరు, జూలై 17,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్




సైన్సెస్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆర్.చరణ్‌రాజుకు న్యూఢిల్లీలో గల ఏఎన్‌ఆర్‌ఎఫ్-పీఎంఈసీఆర్‌జీ(అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్-ప్రైమ్ మినిస్టర్స్ ఎర్లీ కెరియర్ రీసెర్చ్ గ్రాంట్) నుంచి రూ.58.27లక్షల విలువ గల ప్రాజెక్టు మంజూరైందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్టడీ ఆఫ్ యాంటీ-లీష్మానియల్ యాక్టివిటీ ఆఫ్ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఐసోలేటెడ్ ఫ్రమ్ సీడ్స్ ఆఫ్ కారికా పపాయ అగెనెస్ట్ లీష్మానియా డోనోవాని అనే అంశంపై పరిశోధనకు గాను రాబోయే మూడు సంవత్సరాలకు ప్రాజెక్టు గ్రాంటు మంజూరైందన్నారు. ఏఎన్‌ఆర్‌ఎఫ్-పీఎంఈసీఆర్‌జీ ప్రాజెక్టు గ్రాంట్ సాధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఆర్.చరణ్ రాజును విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసి పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

# బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో జగన్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండించిన నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం



చిలకలూరిపేట,జులై17,ప్రభాతవార్త: బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో జగన్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం గురువారం ఖండించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక హోదా విషయంలో ప్రజలను మోసం చేశారని, అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడమే లక్ష్యమని మాట ఇచ్చి, అధికారం ఉన్నప్పటికి కేంద్రం మీద వత్తిడి చేయకుండా మోసం చేశారని అన్నారు. అదేవిదంగా నిరుద్యోగ యువతను, అభివృద్ధి అవకాశాల పరంగా రాష్ట్రాన్ని నష్టపరిచారని ఆయన తెలిపారు. రాజధాని విషయంలో మోసం చేశారని, నిర్మాణపు సంక్షోభాన్ని సృష్టించారని, జగన్ అరాచకం వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదని, పెద్దపెద్ద కంపెనీలు, లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేవారు వేరే రాష్ట్రాలకు తరలివెళ్లారని, అమరావతి విషయంలో రైతులను, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. అదేవిధంగా పోలవరం లాంటి ప్రాజెక్ట్‌ను కూడా ముందుకు సాగనీయకుండా అన్ని దశలలో రివర్స్ టెండరింగ్ పేరుతో నిలిపివేశారని అన్నారు. మద్యం విషయంలో కూడా ప్రజలను జగన్ మోసం చేశారని అన్నారు. దశలవారీగా మద్యనిషేదం చేస్తానని అది చేయకుండా చీప్ లిక్కర్ ప్రజలకు బలవంతంగా అంటగట్టి వారి ప్రాణాలతో ఆడుకున్నారని చెప్పారు. ఈ మద్యం విషయంలో అవినీతికి పాల్పడి వేలకోట్ల రూపాయిలు జగన్ దోచుకున్నాడని సుబ్రహ్మణ్యం ఆరోపించారు. ఈ అంశాలన్ని జగన్ పాలనలో రాష్ట్రం అన్నిరంగాలలో వెనక్కిపోవడానికి కారణమయ్యాయని అన్నారు. జగన్ చెప్పే కల్లబొల్లి మాటలు నేడు ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన తెలిపారు.

# తెర

## పంచమి ... ఓ శక్తి



హరి హర వీరమల్లు అనేది ఒక భారీ చిత్రం. ఇందులో నటించే అవకాశం రావడమే గొప్ప విషయం. అలాంటిది నాకు పంచమి అనే శక్తివంతమైన పాత్ర లభించిందని హరి హర వీరమల్లు కథానాయిక నిధి అగర్వాల్ చెప్పుకొచ్చారు. జూలై 24న విడుదల కానున్న హరి హర వీరమల్లు సినిమా టీం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. అందులో భాగంగా తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన కథానాయిక నిధి అగర్వాల్.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. క్రిష్ నా పాత్ర గురించి, కథ గురించి వివరించారు. ఆయన చెప్తున్నప్పుడే ఈ సినిమా చేయాలనుకున్నాను. ఈ పాత్రలో ఎన్నో కోణాలున్నాయి. పవన్ కళ్యాణ్‌కి, నాకు మధ్య సన్నివేశాలు బాగుంటాయి. అలాగే నా పాత్ర కనిపించే పాటల్లో కూడా వైవిధ్యం ఉంటుంది. పంచమి పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. వేరే వంద సినిమాలు చేసినా ఒకటే.. పవన్ కళ్యాణ్‌తో ఒక్క సినిమా చేసినా ఒకటే. పవన్ కళ్యాణ్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. క్రిష్ నన్ను పంచమి పాత్రకు ఎంపిక చేశారు. అలాగే జ్యోతి కృష్ణ సరైన సమయానికి దర్శకత్వ బాధ్యతలు తీసుకొని సినిమాని పూర్తి చేశారు. ఇద్దరూ నాకు స్పెషల్. జ్యోతి కృష్ణ సాంకేతికంగా గొప్పగా ఆలోచిస్తారు. సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకొని.. ఈ తరానికి తగ్గట్టుగా పని చేస్తారు. ఎ.ఎం. రత్నం గొప్ప నిర్మాత. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. సినిమాని నమ్మి ఇన్నేళ్లు బలంగా నిలబడ్డారు. చిత్రాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. రత్నంలా అందరూ ఉండలేరు. ఐదేళ్ల పాటు ఈ సినిమాని తన భుజాలపై మోశారు. ఆయనకు హ్యాట్సాఫ్.ట్రైలర్ రాకముందు కొందరు ఈ సినిమా ఎలా ఉంటుందనే అనుమానాలు వ్యక్తం చేశారు. అందరి అనుమానాలను ట్రైలర్ పటాపంచలు చేసింది. మేము ఊహించిన దానికంటే ట్రైలర్‌కి ఇంకా అద్భుతమైన స్పందన లభించింది. ఎంత పెద్ద స్టార్స్ అయితే అంత హంబుల్‌గా ఉంటారేమో అని పవన్ కళ్యాణ్, ప్రభాస్‌లను చూస్తే అనిపించింది. పవన్ కళ్యాణ్ పాత్రలో సులభంగా ఒదిగిపోతారు. ప్రభాస్ చాలా మంచి మనిషి. అందరూ చెప్పినట్టుగానే ఆయన నిజంగానే డార్లింగ్. హరి హర వీరమల్లులో భరతనాట్యం నేపథ్యంలో ఒక సన్నివేశం ఉంటుంది. ఆ సన్నివేశం చిత్రీకరణ సమయం ఛాలెంజింగ్‌గా అనిపించింది. పీరియడ్ సినిమాలకు కీరవాణి పెట్టింది పేరు. పైగా ఆస్కార్ విజేత. వీరమల్లుకి అద్భుతమైన సంగీతం అందించారు. ముఖ్యంగా నేపథ్య సంగీతం గురించి అందరూ మాట్లాడుకుంటారు. ఈ సినిమాలో తార తార, కొల్లగొట్టినాదిరో గీతాలు నాకు బాగా నచ్చాయి. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో ఓ కల్పిత పాత్రను తీసుకొని హరి హర వీరమల్లు కథ రాశారు. పవన్ కళ్యాణ్ రాబిన్ హుడ్ తరహా పాత్రలో కనిపిస్తారు. ఓ రకంగా ఇండియానా జోన్స్ సినిమాకి ఇండియన్ వెర్షన్ లాగా ఈ సినిమా ఉంటుందని చెప్పవచ్చు. పవన్ కళ్యాణ్‌తో సహా టీం అందరం ఎంతో కష్టపడి పనిచేశాం. అందరం కలిసి ఓ మంచి సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఈ చిత్రానికి ప్రేక్షకులు ఘన విజయాన్ని అందిస్తారని నమ్మకం ఉంది అని చెప్పుకొచ్చారు నిధి అగర్వాల్ .

## మానవజాతికి పురుడు పోసిన బ్రహ్మారా..

# ప్రణమిల్లరా...



అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం పరదా. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సంగీత, దర్శన రాజేంద్రన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా పరదా సినిమా నుంచి మొదటి లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. యత్ర నార్యస్తు పూజ్యంతే రామంతే తత్ర దేవతా అంటూ సాగిన ఈ సాంగ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఆడది ఎవరు.. ? ఆమెకు ప్రపంచంలో ఉన్న స్థానం ఏంటి.. ? కానీ, సమాజం ఆమెను ఎలా చూస్తుంది.. ? అసలు ఆడదాన్ని సమాజం ఎలా చూడాలి.. ? అనే విషయాలను మొత్తం ఈ ఒక్క పాటలో పొందుపరిచారు. యత్ర నార్యస్తు పూజ్యంతే రామంతే తత్ర దేవతా అంటే.. ఎక్కడ స్త్రీలను గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. కానీ, కొన్ని మూఢనమ్మకాల వలన చాలామంది అసలు ఆడదాన్ని మనిషిగా చూడడం లేదని ఈ సాంగ్‌లో చెప్పుకొచ్చారు. వనమాలీ అందించిన లిరిక్స్ ఒక్కో పదం ఒక్కో తూటాలా కనిపిస్తుంది. ఇక ఆ లిరిక్స్‌ను అంతే పవర్ ఫుల్ వాయిస్‌తో ఆలపించాడు సింగర్ అనురాగ్ కులకర్ణి. మానవజాతికి పురుడు పోసిన బ్రహ్మారా.. ప్రణమిల్లరా. అమృతమూర్తిగా అవతరించిన అమ్మరా.. అపరంజిరా అనే లైన్స్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. ఇక వీడియోలో అనుపమ భర్త చనిపోతే.. ఆమెను కూడా సతీసహగమనం చేయడానికి తీసుకెళ్తున్నట్లు చూపించారు. అనుపమను కాపాడడానికి సంగీత, రాగ్ మయూర్ ప్రయత్నిస్తున్నట్లు చూపించారు.

## లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు థియేటర్లు దొరకవా?

### అనుపమ ఎమోషనల్

లేడీ ఓరియెంటెడ్ సినిమాలు అంటే చాలు అందరూ వెనక్కి వెళ్ళిపోతారని, థియేటర్లు దొరకవని ప్రముఖ నటి అనుపమ ఆవేదన వ్యక్తం చేసారు. అప్పుడెప్పుడో షూటింగ్ కంప్లీట్ చేసుకున్న పరదా చిత్రం లేట్ అవుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ మూవీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయింది. ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈవెంట్‌లో అనుపమ ఎమోషనల్‌గా మాట్లాడారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు థియేటర్లు దొరకడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా ఒక ఏడాది ముందే పూర్తయినా, విడుదల కోసం చాలా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు. ఇది చిన్న సినిమా కాదని, ఇందులో చెప్పే విషయం చాలా పెద్దదని ఆమె అన్నారు. ఈ సినిమా గురించి చివరగా జనవరిలో మాట్లాడుకున్నాం. ఆల్మోస్ట్ ఆరు నెలల తర్వాత ఇప్పుడు ఈవెంట్ చేస్తున్నాం. చాలా టైం పట్టింది. ఏం చేయగలం. ప్రతిసారి మేమేదో ఒక మంచి డేట్ అనుకుని రిలీజ్ చేయాలని భావిస్తాం. ప్రమోషన్‌కి అంతా రెడీ అయేటప్పటికి వేరే సినిమాలు వస్తాయి. పెద్ద సినిమాలు వస్తే మాకు థియేటర్లు దొరకట్లేదు. మేం నెక్స్ట్ వీక్ రిలీజ్ చేద్దాం అనుకుంటే, ఈ సినిమాలు పుష్ అవుతాయి. మళ్ళీ మా సినిమా డిలే అవుతుంది. చాలా రోజుల నుంచి ఇది ఒక లూప్ లో జరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేసారు. హీరో సత్యదేవ్, నిర్మాత సురేష్ బాబు హాజరయ్యారు.

## అంతా కలలాగే కరిగే

# చిన్నతనమే ఏమై పోయే..

విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్డమ్. ఇదొక స్పై యాక్షన్ థ్రిల్లర్. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ పాన్ ఇండియా మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. ఇందులో భాగ్యశ్రీ భోర్సే హీరోయిన్‌గానటిస్తుండగా.. సత్యదేవ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ మెటీరియల్ ఆడియన్స్‌ను ఆకట్టుకోగా.. తాజాగా అన్నా అంటేనే అనే సాంగ్ రికల్ వీడియోని లాంచ్ చేశారు. చిన్నతనమే ఏమై పోయే.. నన్ను ఒదిలే నీదే చేయే.. అంతా కలలాగే కరిగే అంటూ సాగిన 'అన్నా అంటేనే' పాట మ్యూజిక్ లవర్స్‌ను అలరిస్తోంది. అనిరుధ్ రవిచందర్ ఈ పాటకు బ్యూటిఫుల్ మెలోడియస్ ట్యూన్ కంపోజ్ చేయడమే కాదు, ఎంతో అద్భుతంగా ఆలపించారు. అన్నదమ్ముల మధ్య అనుబంధాన్ని చాటిచెప్పేలా లిరిసిస్ట్ కృష్ణ కాంత్ సాహిత్యం అందించారు.



ఉత్సాహవంతమైన గీతాలతో అందరినీ ఉర్రుతలూగిస్తున్న అనిరుధ్ రవిచందర్.. కింగ్‌డమ్‌కోసం ఈ భావోద్వేగ గీతాన్ని స్వరపరిచారు. ఈ అద్భుతమైన గీతం హృదయాలను హత్తుకునేలా ఉంది. సోదరభావానికి ఒక వేడుకలా అన్న అంటేనే గీతముంది. వినోదాన్ని అందించే పాటలు ఎన్నో ఉంటాయి. కానీ, బంధాలను గుర్తుచేసే పాటలు, మనసుని తాకే పాటలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన గీతమే అన్న అంటేనే.. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటలోని భావోద్వేగ లోతుని చక్కగా పండించారు. ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంది. ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కింగ్‌డమ్ కోసం అద్భుతమైన కథను ఎంచుకొని, ఆ కథను అంతే అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చి.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ అంచనాలను పెంచుతూనే ఉంది.

తాజాగా విడుదలైన అన్న అంటేనే గీతం దర్శకుడి బలమైన భావోద్వేగ దృష్టిని ప్రతిబింబిస్తుంది.



### ఆయన వలనే

## వైరల్ వయ్యారి నయ్యా

నిజంగా ఈరోజు నాకు వైరల్ వయ్యారి ట్యాగ్ వచ్చిందంటే, అది మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ వల్లే. డీఎస్పీ వైరల్ అయితే.. నేను వయ్యారిని.. అని కథానాయికగా నటిస్తున్న శ్రీలీల అన్నారు. గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి హీరోగా పరిచయమవుతున్న జూనియర్ సినిమాలో ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ప్రపంచ వ్యాప్తంగా 1000కి పైగా స్క్రీన్స్‌లో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడారు. మామూలుగా ఒక సాంగ్ ఇచ్చిన తర్వాత వాళ్ళ బాధ్యత అయిపోతుందని చాలామంది అనుకుంటారు. కానీ ఆయన పాట బయటికవచ్చిన తర్వాత కూడా ఆ ఫాంట్ ఎలా ఉండాలి.. ఆ స్టెప్ ఎలా ఉండాలి అని.. సాంగ్ షూట్ జరిగేటప్పుడు సెట్‌కి వచ్చి మా అందరికి ఒక గ్లూకోస్ ఇస్తారు. అందుకే ఆయనొక రాక్ స్టార్. ఇలాంటి పాటలు ఇచ్చినందుకు దేవికి థ్యాంక్స్. సెంథిల్ కుమార్ నా మెంటర్ నా కౌన్సిలర్. జీవితంలో ఎవరికైనా ఏ బాధ ఉన్నా ఆయనతో రెండు నిమిషాలు మాట్లాడితే వాళ్ళు చల్లగా అయిపోతారు. ఆయన చుట్టూ ఒక డివైన్ ఆరా ఉంది. షూటింగ్ అయిపోయిన తర్వాత నిజంగా ఆయన్ను నేను చాలా మిస్ అయ్యాను. ఎన్ని కష్టాలు ఉన్నా ఈ సినిమా కోసం ఆయన ఎంత స్ట్రాంగ్ గా ఉన్నారో నాకు తెలుసు. ఆ దేవుడు ఎల్లప్పుడు ఆయనతో ఉండాలని కోరుకుంటున్నా అని పేర్కొన్నారు.

# మై బేబి కంట తడిపెట్టిస్తుంది




నిమిషా సాజయాన్ హీరో హీరోయిన్లు గా నెల్సన్ వెంకటేశన్ దర్శకత్వంలో నటించిన తమిళ సూపర్ హిట్ మూవీ డీఎన్ఏను మై బేబి పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సురేష్ కొండేటి. ఆయన యష్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ తో కలిసి తన ఎస్ కే పిక్చర్స్ పై మై బేబి చిత్రాన్ని ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాకు సురేష్ కొండేటి నిర్మాతగా, దుప్పాడిగట్టు సారిక రెడ్డి, పి.సాయిచరణ్ తేజ కో ప్రొడ్యూసర్స్ గా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత సురేష్ కొండేటి మాట్లాడుతూ మై బేబి సినిమా తమిళ వెర్షన్ డీఎన్ఏ చూశాక ఈ సినిమాను ఎలాగైనా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలి అనిపించింది. వాళ్లు చాలా ఎక్కువ రేట్ చెప్పారు. నేను గతంలో చేసిన సినిమాల గురించి వాటి సక్సెస్ గురించి చెప్పాను. అప్పుడు నా మీద నమ్మకంతో వాళ్లు ఈ సినిమా రైట్స్ మా సంస్థకు ఇచ్చారు. ఈ చిత్రానికి నాతో పాటు యష్ ఫిలిం ఫ్యాక్టరీ నుంచి సాయిచరణ్ గారు తోడయ్యారు. ప్రీమియర్ షో వేశాం. మురళీ మోహన్ లాంటి సీనియర్ నటులు చూసి కంటతడి పెట్టుకున్నారు. అప్పుడే ఈ మూవీ ఎంత పెద్ద సక్సెస్ అవుతుంది అనేది అర్థమైంది. ఈ చిత్రానికి అన్ని ఏరియాల నుంచి క్రేజీగా బిజినెస్ జరిగింది. నేను ప్రొడ్యూస్ చేసిన చిత్రాల్లో అన్నింటికన్నా ఎక్కువ థియేటర్స్‌లో మై బేబి రిలీజ్ కాబోతోంది. దాదాపు 350 స్క్రీన్స్‌లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా విడుదలకు వస్తోంది. నైజాంలో 130కి పైగా స్క్రీన్స్ పడుతున్నాయి. ఇన్ని థియేటర్స్ లో నా సినిమా రావడం హ్యాపీగా ఉంది. ఈ నెంబర్స్ ఇంకా పెరుగుతాయి. మంచి మదర్ సెంటిమెంట్ ఉండి, అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న చిత్రమిది. ఐదు అద్భుతమైన ఫైట్స్ ఉంటాయి. డీఎన్ఏ అనే టైటిల్ మనకు రీచ్ కాదని, మై బేబి అనే టైటిల్ పెట్టాం. ఈ టైటిల్ గురించి చెబితే ఒరిజినల్ మూవీ ప్రొడ్యూసర్స్ కూడా ఈ టైటిల్ మేము పెడితే మా మూవీ ఇంకా పెద్ద సక్సెస్ అయ్యేది అన్నారు. మై బేబి సినిమా ట్రైలర్ లాంఛ్‌కు వచ్చిన భరద్వాజ గారికి థ్యాంక్స్. ఆయన ఎంతో బిజీగా ఉన్నా మా కోసం వచ్చారు. మై బేబి సినిమాను థియేటర్స్‌లో చూసి ఆదరించాలని కోరుతున్నా. అన్నారు. దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ సురేష్ కొండేటి ఎన్నో మంచి చిత్రాలను మనకు అందించాడు. అప్పట్లో ఓటీటీలు లేవు కాబట్టి మరో భాషలోని సినిమా మనం చూడాలంటే డబ్బింగ్ లోనే చూడాలి. అలా సురేష్ కొండేటి చేసిన చిత్రాలన్నీ మంచి సక్సెస్ అందుకున్నాయి. "మై బేబి" సినిమా కూడా ప్రీమియర్ షోస్ నుంచి అద్భుతమైన టాక్ తెచ్చుకుంటోంది. ట్రైలర్ చూస్తే స్ట్రాంగ్ కంటెంట్ ఉన్న చిత్రమిదని తెలుస్తోంది. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందాలి, సురేష్ కు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా.. అన్నారు. కో ప్రొడ్యూసర్ సాయిచరణ్ తేజ మాట్లాడుతూ మంచి మూవీస్ ప్రొడ్యూస్ చేయాలని ప్రయత్నిస్తున్న క్రమంలో సురేష్ కొండేటి గారు పరిచయమయ్యారు. ఆయన జడ్జిమెంట్ ను మేము నమ్ముతున్నాం.'మై బేబి' సినిమా పెద్ద విజయం సాధిస్తుందనే ఆశిస్తున్నాం. ఇకపై కూడా సురేష్ గారితో కలిసి సినిమాలు చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఇది మా సంస్థకు తొలి సినిమా. ఈ ప్రయత్నంలో విజయం సాధించేలా మీరంతా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నా.. అన్నారు.



## ఓజి ఆగేది లేదు..

టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్స్‌లో ఒకరైన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి రాబోతున్న చిత్రాల్లో అత్యధిక అంచనాలు ఉన్న సినిమా ఓజి. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ భారీ ప్రాజెక్ట్ విడుదల తేదీ ఆల్రెడీ సెట్ చేసుకొని సిద్ధంగా ఉంది. అయితే ఈ రిలీజ్ డేట్ పై వస్తున్న ఊహాగానాలపై నిర్మాత డీవీవీ దానయ్య లేటెస్ట్‌గా క్లారిటీ ఇచ్చేసారు. డీవీవీ దానయ్య ఇటీవల మాట్లాడుతూ ఓజి సినిమా చెప్పిన డేట్ సెప్టెంబర్ 25నే వస్తుంది అని కన్ఫర్మ్ చేసేసారు. అయితే ఇదే డేట్‌లో బాలయ్య భారీ చిత్రం అఖండ 2 ఉండేసరికి క్లాష్ ఉంటుంది ఏదొక సినిమా తప్పుకోవాలి అని అనుకున్నారు చాలా మంది. కానీ ఈ క్లాష్ అద్న వాయిదాల విషయంలో తమ ఓజి మాత్రం వెనక్కి వెళ్లడం లేదు అని క్లారిటీ ఇచ్చేసారు. సో అనుకున్న సమయానికే ఓజి బ్లాస్ట్ ఉంటుంది. ఇక ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే.

# నేనే కావాలని వచ్చేశావ్..

వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటిస్తున్న రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా సార్ మేడమ్..ఎ రెగ్యులర్ లౌ స్టోరీ అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విదిదలైన సార్ మేడమ్ టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సార్ మేడమ్ ట్రైలర్ రిలీజ్ చేశారు. నాతో వస్తే లైఫ్ ఎలా ఉంటుందో ఆలోచించకుండా నేనే కావాలని వచ్చేశావు. మా అమ్మానాన్నే నన్ను ఇలా చూసుకోలేదని వాళ్ళే తిట్టుకునే విధంగా నిన్ను చూసుకుంటా అని విజయ్ సేతుపతి డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి, నిత్యామీనన్ మధ్య వచ్చే గొడవలు చాలా ఎంటర్టైనింగ్ గా ఉన్నాయి. పెళ్లి చూపులు, పెళ్లి లాంటి బ్యూటిఫుల్ ఎమోషన్‌తో మొదలైన ట్రైలర్ మమ్మల్నిద్దర్నీ విడదీసేయండి అని నిత్యామీనన్ చెప్పిన డైలాగ్‌తో ఊహించని మలుపు తీసుకోవడం ఇంట్రెస్టింగ్గా ఉంది. పరోటా మాస్టర్‌గా విజయ్ సేతుపతి కనిపించిన సీన్స్ నవ్వులు పూయించాయి. ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లో మాస్ యాక్షన్ కూడా ఉండడం మరింత క్యూరియాసిటీ పెంచింది.



## ప్రపంచవ్యాప్తంగా

# బకాసుర రెస్టారెంట్

ఈ ఆగస్టు 8న తెలుగు సినీ ప్రియులకు బకాసుర రెస్టారెంట్ పేరుతో ఓ విందుభోజనం రెడీ అవుతోంది. ఈ సినిమా చూసిన వాళ్లకు ఓ మంచి విందు భోజనం ఆరగించిన ఫీల్ కలగబోతుందని చెబుతోంది చిత్ర టీమ్. తన నటనతో, డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాందించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం బకాసుర రెస్టారెంట్, ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమోతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. దర్శకుడు మాట్లాడుతూ ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ హంగర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రతి సన్నివేశం



ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది. సినిమా ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మీ హృదయాలను హత్తుకునే ఎమోషన్‌ను ఇస్తుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే సంతృప్తిని పొందుతారు అన్నారు. ఆగస్టు 8న అత్యధిక థియేటర్స్‌తో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రవీణ్, వైవా హర్ష, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్ధస్త్ అప్పారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్‌ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు, నిర్మాతలు: లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి, దర్శకత్వం: ఎస్‌జే శివ .

18-7Pg5.qxd:18-7Pg5.qxd 01/01/01 7:28 AM Page 1



# ఆర్సీబీ అతివల్లే 'చిన్నస్వామి' తొక్కిసలాట



## కర్ణాటక హైకోర్టుకు సర్కారు నివేదిక

**బెంగళూరు, జూలై 17:** బెంగళూరులోని చిన్న స్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ సభకు పోలీసుల అనుమతి తీసుకోకుండానే ప్రజలను ఆర్సీబీ ఆహ్వానించినట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై హైకోర్టుకు కర్ణాటక ప్రభుత్వం నివేదిక సమర్పించింది. 2009 నాటి నగర ఉత్తర్వుల ప్రకారం, పబ్లిక్ ఈవెంట్స్‌కు ముందుగా పోలీసుల నుంచి అధికారిక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆర్సీబీ కేవలం పోలీసులకు సమాచారం మాత్రమే ఇచ్చింది. అనుమతి కోరలేదు. అందుకే పోలీసులు అనుమతి నిరాకరించారు. అయితే పోలీసులను సంప్రదించకుండానే ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పలుమార్లు పోస్టు పెట్టింది. జూన్ 4న ఉదయం 7:01 గంటలకు తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఆ తర్వాత ఉదయం 8 గంటలకు మళ్లీ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. అదేరోజు 8:55 గంటలకు, విరాట్ కోహ్లీ వీడియో సందేశం ద్వారా బెంగళూరు వాసులను వేడుకలకు ఆహ్వానించారు. 3:14 గంటలకు చివరి పోస్టులో విజయోత్సవ ర్యాలీ విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం దాకా సాగుతుందని పేర్కొన్నారు. ఇందులోనే ఆర్సీబీలో ఉచిత పాస్‌లు లిమిటెడ్ ఎంట్రీలో అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

అంతకు ముందు పోస్టులు ఆధారంగా చూస్తే ఈవెంట్‌కు అందరికీ ఉచితం విషయం అర్థమవుతోందని హైకోర్టుకు సమర్పించిన నివేదికలో కర్ణాటక సర్కార్ వెల్లడించింది. ఆర్సీబీ చేసిన ఆ పోస్టులకు విపతరీతమైన స్పందన లభించిందని నివేదికలో పేర్కొంది. మొదటి పోస్టుకు 16 లక్షలు, రెండవ పోస్టుకు 4.26లక్షలు, మూడవ పోస్టుకు 7.6 లక్షలు, నాలుగోవ పోస్టుకు 17 లక్షల వ్యూస్ వచ్చాయి. అంచనాలకు మించి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చారు. జూన్ 4న మధ్యాహ్నం 3:14 గంటలకు రద్దీ ఎక్కువగా ఉంది. అదే సమయంలో నిర్వాహకులు అకస్మాత్తుగా పాసులు అవసరమని ప్రకటించారు. దీంతో అప్పటికే అక్కడికి చేరుకున్నవారు గందరగోళానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో వేడుక నిర్వాహకులు గేట్లుతెరిచే క్రమంలో తొక్కిసలాట జరిగింది. ఆర్సీబీ, ఈవెంట్ నిర్వహణ సంస్థ డీఎన్ఏ, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ మధ్య సరైన సమన్వయం లేకపోవడమే ప్రధాన కారణం అని నివేదికలో పేర్కొంది. ఈ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం జూన్ 5న ఉన్నతాధికారులను సస్పెండ్ చేసింది. దీనిపై దర్యాప్తు చేసేందుకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. తొక్కిసలాటలో 11 మంది మృతి చెందారు.



# బిజెపి పక్షపాతి ఎన్నికల సంఘం: -రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,జూలై 17:** కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఎన్నికల సంఘం బిజెపికి పక్షపాతంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. బీహార్‌లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట ఓట్లను తొలగిస్తున్నట్లు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇసి ఎలక్షన్ కమిషన్‌లా కాకుండా పూర్తిగా బిజెపి ఎలక్షన్ చోరీబ్రాంచ్‌గా మారిపోయిందని విమర్శించారు. అజిత్ అంజుమ్ అనే యూట్యూబర్ బీహార్ ఓటర్ జాబితాపై నిర్వహిస్తున్న సిరీస్‌ను పోస్ట్‌చేశారు. ఓటర్లకు సంబంధించిన వివరాలు తెలుసుకోకుండానే సంతకం చేసి జాబితా నుంచి తొలగిస్తున్న అధికారుల దృశ్యాలను అందులో షేర్ చేశారు. కాగా కేవలం 6.85శాతం ఓటర్లు మాత్రమే ఎన్యూమరేషన్ పత్రాలను నింపేవారు మిగిలి ఉన్నారని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసి, ఎన్యూమరేషన్ పత్రాలను ఎన్నికల సంఘానికి సమర్పించేందుకు ఇంకా 9 రోజుల సమయం ఉందని చెప్పింది. బీహార్‌లోని మొత్తం 7.89 కోట్ల మంది ఓటర్లలో 6.99 కోట్లకు పైగా ఓటర్లు పత్రాలను సమర్పించినట్లు వెల్లడించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ 9 రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో ఈ ప్రకటన విడుదలచేసింది. ఇప్పటి వరకు 88.65 శాతం ఓటర్ల వివరాలను సేకరించినట్లు చెప్పింది. వీరితోపాటు మొత్తం ఓటర్లలో 1.59 శాతం మంది ఓటర్లు మృతిచెందగా, 2.2 శాతం మంది రాష్ట్రం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయినట్లుగాగుర్తించింది. మరో 0.73 శాతం మందికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్నట్లు ఇసి తెలిపింది. ముసాయిదా ఓటర్ జాబితాను 2025 ఆగస్టు 1న ప్రకటిస్తామని వెల్లడించింది. ఈ ప్రక్రియలో పాల్గొన్న ఓటర్లకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ధన్యావాదాలు తెలిపారు.




## భారత్ దౌత్యంవల్లనే నిమిష మరణశిక్ష వాయిదా

**న్యూఢిల్లీ,జూలై 17:** కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియకు జులై 16న యెమన్‌లో విధించాల్సిన మరణశిక్ష వాయిదా పడిందని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. తాము నిరంతరం జరుపుతున్న దౌత్యం వల్లే ఇది సాధ్యమైందని ఎంఇఎ తెలిపింది. నిమిష ప్రియ కుటుంబానికి, యెమన్‌కు చెందిన బాధిత కుటుంబానికి మధ్య పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు జరుపుతున్న చర్చల వల్లే మరణశిక్షను వాయిదా వేశారని పేర్కొంది. ఇది సున్నితమైన అంశమని, నిమిష ప్రియ కుటుంబానికి భారత ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉందని, చేయూతను అందిస్తోందని విదేశాంగశాఖ వెల్లడించింది. న్యాయవాదిద్వారా న్యాయ సహాయాన్ని అందించడంతో పాటు అక్కడి అధికార యంత్రాంగంతో, నిమిష ప్రియ కుటుంబీకులతో భారత రాయబార కార్యాలయ సిబ్బంది నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు తెలిపింది. ఈఅంశంపై యెమన్‌కు సన్నిహితంగా ఉండే కొన్ని మిత్రదేశాలతోనూ సమన్వయం చేసుకుంటున్నట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొంది.

# అమెరికా పౌరసత్వం ఉన్న చిన్నారికి భారత్‌లో దత్తత హక్కులు ఇవ్వలేం



## పిటిషన్ తిరస్కరించిన బాంబే హైకోర్టు

**ముంబయి,జూలై 17:** అమెరికా జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకునే ప్రాథమిక హక్కు భారతీయులకు లేదని బొంబాయి హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. సంరక్షణ, భద్రత అంశాలు లేదా చట్టపరమైన వివాదం లేని సమయంలో బంధువులైనా సరే దత్తతకు అవకాశం లేదని తెలిపింది. జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, భద్రత) చట్టం, దత్తత నిబంధనల ప్రకారం ప్రస్తుత కేసులోని చిన్నారి వీటి పరిధిలోకి రాదని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ రేవతి మొహితే దేరే, జస్టిస్ నీలా గోఖలేతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పును ఇచ్చింది. జన్మతః అమెరికా పౌరుడైన తమ బంధువుల చిన్నారిని దత్తత తీసుకునేందుకు అనుమతించాలంటూ భారతీయ జంట దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. విదేశీ పౌరసత్వం కలిగిన చిన్నారిని బంధువులైనా సరే దత్తత తీసుకోవడానికి జువెనైల్ జస్టిస్ చట్టంలో లేదా దత్తత విధానంలో ఎలాంటి నిబంధన లేదు. ఆ చిన్నారికి సంరక్షణ అవసరమని భావించినప్పుడు తప్పితే దత్తతకు అవకాశం ఉండదు అని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే దత్తతకు అనుమతి ఇచ్చేందుకు తన అసాధారణ అధికార పరిధిని వాడేందుకు కూడా ధర్మాసనం నిరాకరించింది. అమెరికన్ జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకోవడానికి పిటిషనర్లకు ప్రాథమిక హక్కు లేదని తేల్చి చెప్పింది.

**అక్కడ దత్తత తీసుకున్నాకే ఇక్కడికి**

ఈ కేసుకు సంబంధించిన చిన్నారి 2019లో అమెరికాలో జన్మించింది. పిటిషన్ దాఖలు చేసిన జంట నెల సమయంలోనే చిన్నారిని భారత్‌కు తీసుకువచ్చారు. అప్పటి నుంచి చిన్నారి వారితోనే నివసిస్తుండగా, తాజాగా అతడిని దత్తత తీసుకునేందుకు ప్రయత్నాలు చేపట్టింది. అయితే, అమెరికన్ చట్టాలు, నిబంధనల ప్రకారం అక్కడి జాతీయులైన చిన్నారిని దత్తత తీసుకోవడానికి అవసరమైన ప్రక్రియను పిటిషనర్ జంట పూర్తి చేయాల్సి ఉంటుందని ధర్మాసనం తెలిపింది. అక్కడ దత్తత పూర్తయ్యాకే ఆ విదేశీ బిడ్డను దేశానికి తీసుకురావడానికి కావాల్సిన ప్రక్రియను చేపట్టాలని హైకోర్టు పేర్కొంది. అమెరికా జాతీయుడైన చిన్నారిని దత్తత తీసుకునేందుకు సరైన నిబంధనలు లేని కారణంతో పిటిషనర్ జంట పేరును చేర్చేందుకు సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఏజెన్సీ నిరాకరించింది. చిన్నారికి సంరక్షణ, భద్రత లేదా చట్టంతో వివాదం నడుస్తున్న సమయంలోనే దత్తత తీసుకునేందుకు జువైనల్ చట్టం అనుమతి ఇస్తుందని తెలిపింది. ఈ క్రమంలోనే అమెరికా చట్టాల ప్రకారం చిన్నారిని అక్కడ దత్తత తీసుకోకుండా భారత్‌లో దత్తత తీసుకునేందుకు అనుమతి ఇవ్వలేమని హైకోర్టుకు చెప్పింది. దీంతో దత్తతకు అనుమతించడానికి తాము సుముఖంగా లేమని పేర్కొంటూ బొంబాయి హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది.

# షాపింగ్‌మాల్‌లో అగ్నిప్రమాదం

## 61 మంది మృతి

**బాగ్దాద్, జూలై 17:** ఇరాక్‌లోని షాపింగ్‌మాల్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఆ దుర్ఘటనలో 61మంది ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన వారిలో మహిళలు, చిన్నారులే ఎక్కువమంది ఉన్నారు. కుట్ నగరంలో బుధవారం రాత్రి ఈ ఘటన జరిగింది. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, కట్ నగరంలో బుధవారం రాత్రి నూతనంగా ప్రారంభమైన ఐదంతస్థులు భవనంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో చాలా మంది ఊపిరాడక మరణించారు. వారిలో 14మంది మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. భవనంలో చిక్కుకున్న 45 మందిని అధికారులు కాపాడగలిగారు. మరికొందరి ఆచూకీ లభించడం లేదు. 48 గంటల్లో ప్రాథమిక దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఈ ఘటన నేపథ్యంలో ఆభవనం, షాపింగ్ మాల్ యజమానులపై పలు కేసులు నమోదయ్యాయి. భవనం నిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఇరాక్‌లో తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. మరోవైపు అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికివెళ్లి దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఇరాక్ ప్రధానమంత్రి మహ్మద్ షియా అల్‌సుదానీ తెలిపారు. ఇదిలా ఉండగా, దేశవ్యాప్తంగా మూడు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించినట్లు ప్రావిన్ గవర్నర్ వెల్లడించారు. అగ్నిప్రమాదానికి గల కారణం గురించి విచారణ జరుగుతోందని తెలిపారు. ఈ దుర్ఘటనకు బాధ్యులైనవారిపై కఠినంగాచర్యలు తీసుకుంటామని గవర్నర్ స్పష్టం చేశారు. అయితే ఈ షాపింగ్ మాల్‌ను కేవలం ఒక వారం క్రితమే ప్రారంభించారు. దీనిలో రెస్టారెంట్, సూపర్ మార్కెట్‌లు కూడా ఉన్నాయి. సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో మాల్‌లో చాలాభాగం మంటల్లో చిక్కుకుపోయినట్లుకనిపించింది. భవనంనిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసు కోకపోవడం వల్ల ఇరాక్‌లో తరచూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు అంటున్నారు. 2021 జులైలో ఇరాక్ నగరం సిరియాలోని ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో 60 నుంచి 92 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు.

# 125 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్



## బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఎన్నికల వరాలు

**పాట్నా,జూలై 17:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ గురువారం రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రకటించారు. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున నితీష్‌కుమార్ ఒక్కొక్కటిగా ఎన్నికల వరాలు ప్రకటిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ లేదా నవంబర్‌లో ఎన్నికలు జరగవచ్చని సమాచారం. ఈ నేపథ్యంలోనే సిఎం రాష్ట్ర ప్రజలపై వరాలజల్లు కురిపించారు. మేము ప్రారంభం నుంచి చౌకధరకే విద్యుత్తును అందిస్తున్నాము. 2025 ఆగస్టు 1 నుంచి, అంటే జులై బిల్లు నుండే, రాష్ట్రంలోని అన్ని గృహ వినియోగదారులు 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని బీహార్ ముఖ్యమంత్రి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్‌చేశారు.

రాష్ట్రంలోని మొత్తం 1 కోటి 67 లక్షల కుటుంబాలకు ఈపథకం ప్రయోజనం చేకూరుస్తుంది. అలాగే గృహ వినియోగ దారుల సమ్మతితో ఇంటి పైకప్పులపై లేదా సమీపంలోని బహిరంగ ప్రదేశాలలో సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గురించి కూడా ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈనిర్ణయం రాబోయే మూడు సంవత్సరాలలో అమలు చేయడం జరుగుతుందని సిఎం నితీశ్ కుమార్ చెప్పారు. కుటిర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటుంబాలకు సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అయ్యే మొత్తం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది, మిగిలిన వాటికి తగిన సహాయాన్ని అందిస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను గుర్తించి, ఉపాధ్యాయ నియామక పరీక్షను వీలైనంత త్వరగా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలని నితీశ్ కుమార్ బుధవారం విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యా యుల ఖాళీలను గుర్తించి, అర్హత పరీక్షను త్వరగా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాలని విద్యా శాఖకు ఆదేశాలు జారీ చేశాం. ఈ నియా మకాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ల ప్రయోజనం బీహార్ నివాసితులకు ఇవ్వబడుతుం దని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిందని సీఎం బుధవారం తన సోషల్‌మీడియా ఖాతాలో వివరించారు.

# సంక్షిప్తంగా

## బిఎల్ఎ దాడిలో 27 మంది పాక్ సైనికులు హతం



**ఇస్లామాబాద్, జూలై 17:** బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి ఆడనివ్వడం లేదు. గత రెండురోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. బిఎల్ఎకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటుచేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఇడి పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బిఎల్ఎ వెల్లడించింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఇడి పేల్చి నలుగురు సైనికులను, బుధవారం గుర్జోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు బిఎల్ఎ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు చెప్పింది.

## దుబాయ్‌లో పెళ్లికోసం ప్రత్యేక సెలవులు

**దుబాయ్, జూలై 17:** సాధారణంగా చాలా కంపెనీలు మాతృత్వపు సెలవులు, పితృత్వపు సెలవులు ఇస్తుంటాయి. ఇప్పుడు పెళ్లికోసం కూడా ప్రత్యేకంగా సెలవులు ఇస్తోంది దుబాయ్ ఉద్యోగుల సంక్షేమం, కుటుంబ విలువలను ప్రోత్సహించే దిశగా ఈ వినూత్న నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల పెళ్లికి 10 రోజుల వేతనంతో కూడిన సెలవులు ప్రకటించింది. ఈ మేరకు దుబాయ్ పాలకుడు, యుఎఇ ప్రధానమంత్రి షేక్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తుమ్ దీనిపై డిక్రీ జారి చేశారు. అయితే ఈ కొత్త పాలసీ ఈ యేడాది జనవరి నుంచే అమల్లోకి వచ్చినట్లు అందులో పేర్కొన్నారు. వర్క్,లైఫ్ బ్యాలెన్స్, సమాజ ఐక్యతను పెంపొందించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దుబాయ్ అన్ని ప్రభుత్వ విభాగాలు, న్యాయసంస్థలు, మిలిటరీ సిబ్బంది, దుబాయ్ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సెంటర్ తదితర డిపార్ట్‌మెంట్‌లలో పనిచేసే ఉద్యోగులందరికీ ఈ సెలవులు వర్తించనున్నట్లు ఆ డిక్రీలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇతర విభాగాలకు కూడా దీన్ని విస్తరించాలని నిర్ణయించారు.

## కన్నడ నటి రన్యారావుకు యేడాది జైలు శిక్ష!



**బెంగళూరు, జూలై 17:** అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన కన్నడనటి రాన్యరావు కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రన్యారావుకు ఏడాది జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండారు రాజు, సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షాకాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు జైల్లోనే ఉండాల్సి ఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది.

## ఎరువుల కోసం డిమాండ్, రైతుపై లాఠీచార్జి!

**లక్నో, జూలై 17:** ఎరువుల కోసం డిమాండ్ చేసిన రైతుపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. కర్రలతో అతడ్ని కొట్టారు. ఆ రైతు తల్లిపై కూడా పోలీసులు దాడి చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. బిజెపి పాలిత ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఈ జిల్లాకు చెందిన చిన్నకారు రైతులు ప్రభుత్వ ఎరువుల షాపుల వద్ద బారులు తీరారు. తమకు యూరియా అందలేదని వాపోయారు. ధనిక రైతులకు ఎరువులతో నిండిన లారీలు పంపుతున్నారని ఆరోపించారు. రోడ్డును దిగ్బంధించి నిరసన తెలిపారు. అక్కడకు చేరుకున్న పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జి చేశారు.

## అలస్కాలో 7.3 తీవ్రతతో భూకంపం సునామీ హెచ్చరికలు

**వాషింగ్టన్, జూలై 17:** అమెరికాలోని అలస్కా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.3 తీవ్రతగా దీన్నిగుర్తించారు. దీంతో యుఎస్ జియోలాజికల్ సర్వే సునామీ హెచ్చరికలు చేసింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టానికి సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. ముందస్తు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని అధికారులు సూచనలు జారీ చేశారు. అక్కడి కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.37 గంటలకు ఇది చోటుచేసుకుంది. 20 కి.మీ. దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. స్యాండ్ పాయింట్ సిటీకి 87 కి.మీ. దూరంలో దీని ఎపిసెంటర్ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. దక్షిణ అలస్కా, అలస్కా పెనిన్సులా ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. గంట తర్వాత హెచ్చరికలు విరమించుకున్నారు. భూకంపాలు తరుచుగా వచ్చే పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో అలస్కా ఉంది. 1964లో ఈ ప్రాంతంలో 9.2 తీవ్రతతో భూకంపం వచ్చింది. దీంతో 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

## ఉత్తరాఖండ్ ప్రభుత్వ స్కూళ్లలో విధిగా గీతాపఠనం!


**డెహ్రాడూన్,జూలై 17:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో భగవద్గీతపఠనం చేయాలని ఉత్తరాఖండ్‌ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఉదయం పూట పాఠశాలకు వచ్చినవెంటనే ముందు భగవద్గీత శ్లోకాలను పఠించాలని వివరించారు. స్వీయక్రమశిక్షణ; నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతోపాటు విద్యార్థినీ విద్యార్థుల్లో ఉద్వేగభరిత లక్షణాలను నియంత్రించుకునేందుకు భగవద్గీత పఠనం తప్పనిసరి అని వెల్లడించింది. మాధ్యమిక విద్యాశాఖ డైరెక్టర్ డా.ముకుల్‌కుమార్ సతి ఈమేరకు ఈనెల 14వ తేదీనే ఆదేశాలు జారీచేసారు. ప్రతిరోజు ఒక గీతాశ్లోకం చదవాలని ఆయన ఆలేఖలో వివరించారు. ఆశ్లోకం శాస్త్రీయ వివరణను కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలన్నారు. అలాగే ఈ వారం శ్లోకం అని టీచర్లు ఎంపికచేసి పాంశాల నోటీసు బోర్డులో వాటిని ప్రదర్శించాలని దీనివల్ల విద్యార్థులు గీతాపఠనంపై దృష్టిసారించే అవకాశం ఉందన్నారు. ఆతర్వాత ఫీడ్‌బ్యాక్ కూడా ప్రభుత్వానికి నివేదించాలనిసూచించారు.

# ఉత్తరాదిలో భారీ ఎత్తున మిల్క్ మిక్సింగ్

## ఎఫ్ఎస్ఎస్ఎఐ భారీ దాడులు, పలు ఉత్పత్తులు స్వాధీనం

**అహ్మదాబాద్,జూలై 17:** గుజరాత్‌లో పాల కల్తీ పెచ్చుమీరిపోతోంది. తరచూ పాలల్లో 20శాతం నీళ్లుకలపడంవల్ల ఆహార ఉత్పత్తుల తయారీలో కొంతమేర వ్యయభారం తగ్గుతుందని వ్యాపారులు, అధిక మొతాదులో విక్రయించుకునేందుకు పాలడీలర్లు కూడా ఈ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అంచనా. కొంతమంది తినుబండారాల తయారీదారులు కూడా వ్యయం తగ్గించుకోడంతోపాటు ఇలా పాలల్లో మిక్సింగ్ వల్ల మరింత ఆకర్షణీయంగా చేయవచ్చని వీటికి పాల్పడుతున్నారు. నీళ్లుకలిపితే పర్వాలేదు కానీ ఇతరత్రా కల్తీలు జోడిస్తుండటంతో అధికారులు మాటువేసి వీరిని కట్టడిచేసారు. ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) కూడా ఇటీవలే దేశవ్యాప్తంగా తనిఖీలు ముమ్మరంచేసింది. ప్యాకేజింగ్, ఉత్పత్తి, విక్రయాల్లోకూడా భద్రతా ప్రమాణాలు తగ్గితే చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇటీవలే ఉత్తరప్రదేశ్ ఎఫ్ఎస్‌డిఎ అధికారులు అక్రమ పాలమిక్సింగ్ ఆపరేషన్ కొనసాగుతుంటే ఆగ్రాపరిసరాల్లో దాడులుచేసి పట్టుకున్నారు. ట్యాంకర్‌నుంచి నేరుగాపట్టుకున్న పాలను పారబోయిస్తున్న ట్యాంకర్ల చిత్రాలను కూడా ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారులు విడియోలు వైరల్‌చేసారు. దర్యాప్తు పూర్తిఅయ్యాక వారిపై చర్యలు తీసుకుంటామని ఎఫ్ఎస్‌డిఎ వెల్లడించింది.

# దొంగతనాలు, దోపిడీలు చేస్తే శాశ్వత ఆంక్షలు తప్పవు



## అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరిక

**వాషింగ్టన్, జూలై 17:** యుఎస్ వీసాలకు దరఖాస్తు చేసుకునే వారిని ఉద్దేశిస్తూ భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తాజా హెచ్చరికలు జారీ చేసింది. చోరీలు, దోపిడీలు వంటి నేరాలకు పాల్పడేవారు అగ్రరాజ్యానికి వచ్చే అవకాశం లేకుండా శాశ్వత ఆంక్షలకు గురవుతారని హెచ్చరించింది. అమెరికాలో ఓ భారత టూరిస్ట్..దుకాణంలో చేస్తూ దొరికిపోయిన నేపథ్యంలో ఎంబసీ ఈ పోస్టు చేసింది. 'అమెరికాలో దాడులు, చోరీలు, దోపిడీలు వంటి నేరాలకు పాల్పడితే న్యాయపరమైన సమస్యలే కాదు.. దానివల్ల మీ వీసా రద్దయ్యే ప్రమాదం ఉంది. అంతేకాదు.. భవిష్యత్తులో అగ్రరాజ్య వీసాలకు దరఖాస్తు చేసుకునే అర్హతను కోల్పోతారు. శాంతి భద్రతలకు అమెరికా అత్యంత విలువనిస్తుంది. విదేశీయులు కూడా అమెరికా చట్టాలను తప్పనిసరిగా పాటించాలని ఆశిస్తుంది' అని యుఎస్ ఎంబసీ తమ పోస్టులో రాసుకొచ్చింది.

భారత్‌కు చెందిన ఓ పర్యాటకురాలు ఇల్లినాయిస్ స్టోర్‌లో చోరీ చేస్తూ దొరికిపోయింది. స్థానికంగా ఉన్న 'టార్గెట్' రిటైల్ స్టోర్‌కు వెళ్లిన ఆమె.. దాదాపు 7 గంటలపాటు అక్కడే తిరుగుతూ కన్పించింది.

అనుమానం వచ్చిన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చేలోపు ఆమె వెనకవైపు ఉన్న గేటు నుంచి వెళ్లేందుకు ప్రయత్నించింది. కానీ, పోలీసులు అప్పటికే అక్కడికి చేరుకుని ఆమెను పట్టుకున్నారు. దాదాపు 1300 డాలర్ల విలువైన (రూ. 1.11 లక్షలు) వస్తువులను ఆమెను స్టోర్ నుంచి చోరీ చేసేందుకుయత్నించింది. ఆమెను అరెస్టు చేసిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆ పర్యాటకురాలిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# చట్టసభలలో ఒబిసిల రిజర్వేషన్లకై సిఫార్సు చేయండి

## నబిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకరరావు

**గుంటూరు ప్రభాతవార్త ప్రతినిధి** జాతీయస్థాయిలో జరుగు జనగణతో పాటే సమగ్ర కులగణన జరుపుటకు సంబంధించిన విధి విధానాలతో పాటు,చట్టసభలలో ఒబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ కై కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలియజేశారు. ఈరోజు వారు ఆ మేరకు పలువురు బీసీ నాయకులతో కలిసి, బిజెపి రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్ హన్స్ రాజ్ గంగారాం అహిర్ కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అనాదిగా సామాజిక అన్యాయానికిఆర్థిక దోపిడీకి గురైన ఒబీసీల సాధికారితకు పలు డిమాండ్ల అమలుకై కేంద్రానికి సిఫారసు చేయాల్సిందిగా అందులో కోరారు. బీసీ మహిళకు సబ్ కోటానిస్తూ, మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి అమలు చేయాలని కోరారు. ప్రపంచీకరణ ఆర్థిక సరళీకరణ విధానాల నేపథ్యంలో ప్రభుత్వ రంగం కంటే ప్రైవేటు రంగంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న క్రమంలో, ఒబీసీలకు ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లను అమలు జరపాలని కోరారు. ఇంకా కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఒబిసి సబ్ ప్లాన్ రూపొందించి,ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని వారు కోరారు.ఇంకా వారు క్రిమిలేయర్ ఎత్తేయాలని, ఒబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కేటాయించాలని,ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, మండల సిఫారసులన్నింటినీ సక్రమంగా అమలు పరచాలని కోరారు. ఈ డిమాండ్లన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ఆమోదించి,అమలు జరిపేలా ఒప్పించుటకు తమ పరపతిని వినియోగించాలని శంకరరావు కమిషన్ ఛైర్మన్ గంగా రామ్ కు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమార్ క్రాంతి కుమార్, రాష్ట్ర నాయకులు కేసన కోటేశ్వరరావు, విష్ణు, పలువురు బీసీ నాయకులు పాల్గొని ఛైర్మన్ హంసరాజ్ గంగారామ్‌ను ఘనంగా సత్కరించారు.

# జగన్ రెడ్డి కాదు.. రప్పా రప్పా రెడ్డి : మంత్రి సత్యకుమార్‌యాదవ్

**'విజయవాడ,జులై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లో హింసాత్మక చర్యలకు పాల్పడటంలో తప్పేమీ లేదు. మేము అధికారం లోకి వచ్చాక ప్రతీకారం తీర్చుకుంటాం'అని మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఎబ్బీ, ఎక్స్ సామాజిక వేదిక లుగా తప్పు బట్టారు. 'జగన్‌రెడ్డి తన సైకో నైజాన్ని వెల్లడించి రప్పా రప్పా రెడ్డిగా తనను తాను ఆవిష్కరించుకున్నారు. చీకట్లోనే ప్రత్యర్థులను లేపాయాలన్న పేర్ని నాని వ్యాఖ్యలను సమర్థించేలా పట్టపగలే అలా చేయాలని జగన్ వ్యాఖ్యానించడం హింసాత్మక భావజాలానికి ప్రతీక... జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది.జగన్ మాటే శాసనంగా అతిక్రమణలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన పిన్నెల్లి,చెవిరెడ్డి భాస్కరరెడ్డి,కాకాణి గోవర్ధనరెడ్డి, మిథున్‌రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, సంజయ్ కుమార్‌లను పునీతులుగా పేర్కొనడం విడ్డూరంగా ఉంది. హామీల అమలులో వైకాపా ప్రభుత్వ వైఫల్యం వల్ల ప్రజలు ఎంత నష్టపోయారో జగన్‌రెడ్డి వెల్లడించాలి. ఐదేళ్ళ పాలనలో రైతు ఆదాయం పెంచడానికి ఒక్క ఎకరాకు కూడ కొత్తగా నీరివ్వని జగన్ రైతుల సమస్యలపై మొసలి కన్నీరు కార్చడం ఏమిటి? 2019 ఎన్నికల్లో 151 సీట్లు దక్కించుకున్న జగన్...2024లో కనీసం 11 సీట్లకు ఎందుకు పతనం అయ్యారో ఆత్మవిమర్శ చేసుకోవాలి' అని మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు.

# రాష్ట్రంలో ల్యాండ్‌పూలింగ్ వల్ల రూ.7లక్షల కోట్ల నష్టం

### - సిబిఐ, ఇడిలతో విచారణ చేయించి ఖజానాకు జమచేయించాలని రాష్ట్రపతికి ఏఆర్‌పిఎస్ వినతి

**విజయవాడ, జూలై 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ వల్ల ఖజానాకు రావాల్సిన నిధులు వృథా అవుతున్నాయని ఈ వృథాను అరికట్టాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా సమితి(ఏఆర్‌పిఎస్) ఫౌండర్, ప్రెసిడెంట్ పెళ్ళకూరు సురేంద్ర రెడ్డి రాష్ట్రపతికి, సుప్రీంకోర్టు ప్రదాన న్యాయమూర్తికి వినతిపత్రం పంపారు. అమరావతి రాజధాని నిర్మాణానికి 30వేల ఎకరాలు సేకరించిన ప్రభుత్వం అసెంబ్లీ, సెక్రటేరియట్లు తదితర ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నందున పెరుగుతున్న భూమి ధరలు కూడా ప్రభుత్వ ఖజానాకు చేరాలని దీనిపై రాష్ట్రపతి స్పందించి వెంటనే ఈ లాండ్‌పూలింగ్ పై న్యాయవిచారణ చేయించి ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన నిధులు దారి మళ్ళకుండా ఖజానాకు చేరేలా చేయాలని వినతించారు. ప్రభుత్వం ల్యాండ్‌పూలింగ్ కాకుండా రైతులకు రెండురెట్ల ధర చెల్లించినా (రు.20లక్షలు ఎకరాకు) 35వేల ఎకరాలు రు.7వేల కోట్లకు మించి అయ్యేది కాదని కానీ ప్రభుత్వం చేసిన లాండ్‌పూలింగ్ వల్ల ఖజానాకు అమరావతిలో పెరిగిన భూముల ధరలకు సంబంధించి రావాల్సిన రు.5లక్షల కోట్లు వృథాగా పోతున్నాయని వాటిపై వెంటనే సిబిఐ, ఇడిలతో తగు విచారణ చేయించి ప్రభుత్వ ఖజానాకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఢిల్లీలో మారిన లిక్కర్ పాలసీ వల్ల జరిగిన కుంభకోణంపై విచారణ జరిగిందని , అదేరీతిలో లిక్కర్ పాలసీ మార్పు జరిగినందున ఏపిలో కూడా సిబిఐ, ఇడిలతో న్యాయవిచారణ చేయించాలని కోరారు.

# త్వరలో ఉద్యోగ నోటిఫికేషన్‌లు, ఎపిపిఎస్సీకి చేరిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్లు

### - అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన జారీ

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఏపీపీఎస్సీ) నుంచి త్వరలో ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్‌లు రాబోతున్నాయి. ఎస్సీ వర్గీకరణ అమల్లో భాగంగా సంబంధిత ప్రభుత్వ శాఖల నుంచి రోస్టర్ పాయింట్లు వచ్చినందున సిద్ధంగా ఉన్న నోటిఫికేషన్‌లు ఇచ్చేందుకు ఎపీపీఎస్సీ సిద్ధమవుతోంది. అటవీ శాఖ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,అసిస్టెంట్ బీట్ ఆఫీసర ఉద్యోగాల భర్తీ (మొత్తం పోస్టులు-691)కి ఈ నెల 14న నోటిఫికేషన్(06/2025) జారీ చేసింది. ఇవి కాక...అటవీ శాఖ లోనే 100 సెక్షన్ ఆఫీసర్ పోస్టులు,అదనంగా ఇతర శాఖలకు చెందిన మరో 75 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌లు ఇవ్వాల్సి ఉంది. అటవీ శాఖ లోని సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ మాత్రం వారం రోజుల్లో ఏపీపీఎస్సీ ఇవ్వనుంది.శాఖల వారీగా పోస్టులు,మున్సిపల్ శాఖలో జూనియర్ ఎకౌంట్స్ ఆఫీసర్ కేటగిరీ-2,సీనియర్ ఎకౌంటెంట్ కేటగిరీ-3,జూనియర్ ఎకౌంటెంట్ కేటగిరి-4-11( ఊడు కేటగిరీలు కలిపి),టెక్నిక్ అసిస్టెంట్( భూగర్భ నీటిపారుదల)-04, అసిస్టెంట్ ఇనస్పెక్టర్ (మత్స్య శాఖ)-03, హార్టికల్చర్ ఆఫీసర్ (ఉద్యానవన) రెండు వరకు ఉన్నాయి,అగ్రికల్చర్ ఆఫీసర్(వ్యవసాయ శాఖ)-10, కార్యనిర్వహణ అధికారి(దేవాదాయ )-07,జిల్లా సైనిక అధికారి-07,గ్రంథ పాలకులు (ఇంటర్ విద్య)-02,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్-01(క్యారీ ఫార్వర్డ్),జూనియర్ అసిస్టెంట్-టైపిస్టు-1(ప్రిజన్స్) (క్యారీ ఫార్వర్డ్-1)ఇతర శాఖల్లో ఇంకొన్ని పోస్టులు ఉన్నాయిరానున్నారు.ఈ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లు వెలువడేందుకు కాస్త సమయం తప్పనిసరి.ఆయా పోస్టుల భర్తీ సిలబస్‌ను అనుసరించి....ఉమ్మడిగా పరీక్షలు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలపై పరిశీలన జరుగుతోంది. అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు,ఇతర పోస్టుల భర్తీలో ఇదే విధానాన్ని ఏపీపీఎస్సీ అనుసరించింది. అయితే...ఒకే అభ్యర్థి రెండు,మూడు పోస్టుల భర్తీకి ధరఖాస్తు చేస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉమ్మడి పరీక్షా విధానంలో తలెత్తే సమస్యలు,తీసుకోవాల్సిన చర్యలపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది.

# మెట్టప్రాంత అభివృద్ధికి కృషిచేస్తాం


### దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు జేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే :మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**వరికుంటపాడు (నెల్లూరు), జూలై 17, ప్రభాతవార్త :** తన రాజకీయ జీవితం ప్రారంభమైనప్పటినుంచి ఎక్కువ కాలం మెట్టప్రాంత ప్రజలతోనే ముడిపడివున్నదని అందువల్లనే తాను మెట్టప్రాంత అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం వరికుంటపాడు మేజర్ పంచాయతీలో అంద్రవారిపల్లి,వరికుంటపాడు ఎస్‌సి కాలనీలలో ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ఆద్వర్యంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నాడు.మండలపార్టీ కన్వీనర్‌చంద్ర మధుసూదన్‌రావు ఆద్వర్యంలో నేతలు కార్యకర్తలు మంత్రి రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కాకర్లకు ఘన స్వాగతంపలికారు.మాజి ఎఎంసి చైర్మన్ అంద్ర నాగిరెడ్డి,టిడిపినేత అంద్ర శివరామిరెడ్డి ఆద్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు.అనంతరం అంద్ర నాగిరెడ్డి నివాసంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో మంత్రి ఆనం మాట్లాడుతు తన కుటుంబానికి ఆప్తుడైన నాగిరెడ్డిని పరామర్శించానని అనంతరం ప్రభుత్వం ఏర్పడిని సంవత్సర కాలంలోనే రాష్ట్రంలో 5,400పైగ దేవాలయాలకు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టు దూప,దీప,నైవేద్యాలు కైంకర్యాల కోసం నిధులు మంజూరు చేశామని, నెల్లూరు జిల్లాలో 107 దేవాలయాలకు నిధులు అందజేశామన్నారు. ఆలయాల పునర్‌నిర్మాణ కార్యక్రమంలో భాగంగ జిల్లాలో షుమారు 48.85కోట్ల రూపాయల నిదులిచ్చామని,ఉదయగిరి నియోజకవర్గంలో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సూసించిన మేరకు రెండు దేవాలయాలకు 3కోట్ల రూపాయలు అందజేశామని తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి న అనంతరం సూపర్‌సిక్స్ పదకాలైన తల్లికి వందనం,ఎన్‌టిఆర్ బరోస పెన్షన్‌లపెంపుతోపాటు డ్వాక్రా మహిళలకు గతంలో చంద్రబాబునాయుడు సిఎంగ ఉన్న సమయంలో గ్యాస్ స్టౌవ్‌లు ఇచ్చామని,ప్రస్తుతం ఉచితంగ మూడు సిలిండర్‌లు అందజేశామని ఇందులో 42,383మంది లబ్దిదారులు లబ్ధిపొందారన్నారు.వాలంటీర్ వ్యవస్థ లేకుండానే సచివాలయ సిబ్బంది ప్రభుత్వ యంత్రాంగంతో ఇళ్ళ వద్దనే పెన్షన్‌లు పంపిణి చేస్తున్నామని తెలిపారు.గత జగన్ ప్రభుత్వం 10.5లక్షల కోట్ల రూపాయలు అప్పులు కూటమి ప్రభుత్వ నెత్తిన పెట్టిందని ఆరోపించారు.నేటి కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమంకోకసం అన్నదాత సుఖీభవ కార్యక్రంతో మూడు విడతల్లో 20వేల రూపాయలు రైతుల అకౌంట్లో వేయడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం పట్టించుకోని నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపేల నేడు మెగా డిఎస్‌సితో 16,343టీచర్ పోస్టులను అతి త్వరలోనే పూర్తిచేసి పాఠశాలకు పంపడం జరుగుతుందన్నారు.జగన్ తన హయాంలో రైతుల ఆస్తులు దోచుకునేందుకునేందుకు పన్నాగంపూని ల్యాంట్ టైటిల్ యాక్ట్ వంటి నల్ల చట్టాన్ని తీసుకొచ్చి పాస్‌పుస్తకాలపై తన ఫొటోను ముద్రించి రాజముద్రను లేకుండాచేయడంతో రైతులు అల్లకల్లోలం అయిపోయారని ఆనల్లచట్టాన్ని కూటమి ప్రభుత్వం రద్దుచేసిందన్నారు.

# సీమలో అరాచకశక్తులను అణిచేస్తాం: మంత్రి లోకేష్

### - రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన బోయ నరసింహులు కుటుంబానికి అండగా ఉంటాం



రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన బోయ నరసింహులు కుటుంబాలతో మానవ వనరుల మంత్రి నారా లోకేష్

**విజయవాడ.జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారికాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.మృత్యుంజయ చిన్నారిని ఆప్యాయంగామంత్రి లోకేష్ పలకరించారు.ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



స్టేడియం నిర్మాణంకు భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ కంచర్ల, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ఎం

# అంతర్జాతీయ ప్రమాణాలతో కుప్పంలో ఎన్టీఆర్ స్టేడియం

### - రూ.22కోట్లతో తొలివిడత పనులు.. మలివిడతలో మరో 40కోట్ల వ్యయం : ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జూలై 17 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ చర్యలు తీసుకున్నారని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్టేడియం ప్రాంతంలో 22 కోట్లతో తొలివిడత చేపట్టే స్టేడియం నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ సభ్యులు డా॥ బిఆర్ సురేష్‌బాబు, రాజ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ డా॥ సుధీర్ తదితరులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో యువత క్రీడల్లో రాణించేలా ఈ స్టేడియం నిర్మాణంకు సిఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. మలివిడతలో ఖేలో ఇండియాలో భాగంగా మరో 36 కోట్లు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ద్వారా క్రికెట్ స్టేడియంకు 4కోట్లు మొత్తం 62 కోట్లతో అత్యాధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ కుప్పంలో నిర్మించడం జరుగుతోందన్నారు. కుప్పం అభివృద్ధి 2024కు ముందు ఆ తర్వాత అనే విధంగా సాగుతోందన్నారు. మరో వారం రోజుల్లోనే కుప్పం మున్సిపాలిటీలో సైతం పది అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. కుప్పం ప్రజలు కూడా సిఎం చంద్రబాబు చేస్తున్న మేలు గుర్తుంచు కోవాలన్నారు. ఏడాది కాలంలోనే స్టేడియం నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కుప్పానికి అక్టోబర్ కల్లా హంద్రీ-నీవా జలాలు సైతం వస్తాయన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలోని క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ఇక్కడ వివిధ రకాల క్రీడా సదుపాయాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. యువత ఆరోగ్యం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. కుప్పం అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు నిరంతరం ఆలోచన చేస్తుంటారన్నారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మండల టిడిపి అధ్యక్షులు ఆనందరెడ్డి, విశ్వనాథనాయుడు, బాబు, కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్, సురేష్, వేలు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కన్నన్, నేతలు సత్యేంద్రశేఖర్, ఆర్ముగం, అప్పు, మురుగేష్, మహిళా నేతలు భాగ్యలక్ష్మి త్రిలోక్, శారదమ్మ, జనసేన నరేష్, బిజెపి తులసీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భార్య బిడ్డలను బావిలో తోసి చంపిన భర్త

**పాకాల, జూలై 17, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా పాకాల మండలం మద్దినాయునిపల్లి పెద్ద హరిజనవాడకు చెందిన గిరి తన భార్య హేమలత, ఇద్దరు కుమార్తెలు తనుశ్రీ, తేజశ్రీని బావిలో తోసి చంపేశాడు. ఆ తర్వాత గిరి సైతం గొంతుకోసుకుని ఆత్మహత్యకు యత్నించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మద్దినాయునిపల్లె పంచాయతీ పెద్ద హరిజనవాడ గ్రామంనకు చెందిన గిరి కుటుంబ కలహాలతో తన భార్య హేమలత, ఇద్దరు కుమార్తెలు తనుశ్రీ, తేజశ్రీని మద్దినాయన పల్లి నుంచి కొమ్మి రెడ్డిగారి పల్లి కు వెళ్ళే రోడ్డు మార్గం నందు రోడ్డు పక్కన ఉన్న పూడు బావిలోకి తన భార్య కుమార్తెలను తోసేసి చంపేశాడు. అనంతరం తన అన్న బాబు అనే వ్యక్తికి ఫోన్ చేసి నా భార్య బిడ్డలను బావిలో తోసి చంపాను అని చెప్పి నేను కూడా బావిలో దూకి చచ్చిపోతాను అని చెప్పాడు, బాబు వెంటనే విషయాన్ని తన గ్రామస్తులకు తెలియ పరిచాడు. గ్రామస్తులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోగా గిరి బావిలో ఉన్నాడు. వెంటనే గ్రామస్తులు పైకి రా అని పిలవగా నేను రాను అని చెప్పి తన దగ్గర ఉన్న కత్తితో గొంతు కోసుకున్నాడు. వెంటనే గ్రామస్తులు బావిలోకి దూకి గిరిని వెలికి తీశారు. గ్రామస్తులు విషయాన్ని పాకాల పోలీస్ వారికి సమాచారం తెలియపరచగా వెంటనే పాకాల సిఐ సుదర్శన్ ప్రసాద్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికి గిరి అనే వ్యక్తి ప్రాణాలతో ఉండగా వెంటనే అతనిని పోలీసులు కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తర్వాత మృతదేహాలను వెలికి తీశారు.

# మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వీధి వ్యాపారులకు కొత్తగా లైసెన్స్ ఇవ్వొద్దు - హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** పురపాలక,మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వీధి వ్యాపారులకు కొత్తగా లైసెన్స్ ఇవ్వొద్దని రాష్ట్రానికి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వీధి వ్యాపారుల జీవనోపాధి రక్షణ, విక్రయాల నియంత్రణ చట్టానికి లోబడి వ్యాపార నిర్వహణకు జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలంది. దీనిపై ప్రణాళిక సిద్ధం చేసేంత వరకు వీధి వ్యాపారులకు కొత్త లైసెన్సులు ఇవ్వొద్దని పేర్కొంది. వీధి వ్యాపారులకు అనుమతులిస్తే నగరాలు మురికివాడలుగా మారుతాయని వ్యాఖ్యానించింది. వీధి వ్యాపారుల జీవనోపాధి కీలకమైనప్పటికీ ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని చెప్పింది. ఇరుకు రహదారుల ద్వారా అంబులెన్స్, అగ్రిమాపక వాహనాలు వెళ్లలేవని చెప్పింది. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి వ్యాపారుల వెనుక వ్యవస్థీకృత దళారులు పాత్రను కొట్టివేయలేమంది. అనుమతులకు ముందు సదరు ప్రాంత వీధి వ్యాపారానికి అనువైనదో కాదో అధికారులు పరిశీలన చేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. విజయవాడలోని బీసెంట్ రోడ్డును వీధి వ్యాపారులు ఆక్రమించడం వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉందంటూ బీసెంట్ రోడ్ బిల్డింగ్ ఓనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం వెంకట విజయప్రసాద్ వేసిన ప్రజాహిత వ్యాజ్యంపై తదుపరి విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది. ఇదే తరహాలో మరోవైపు విశాఖపట్నం పాతజైలు రోడ్డులో జివిఎంసి అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారంటూ జనసేన కార్పొరేటర్ పివిఎల్‌ఎన్ మూర్తి మరో పిల్ వేశారు. ట్రాఫిక్ పోలీసులు, వీఎంసి అధికారుల మధ్య ఇప్పటికే చర్చలు జరిగాయని, నివేదిక అందజేస్తామని జివిఎంసి న్యాయవాది తెలిపారు.

# డబ్బులు తీసుకోవడం వల్లే అవినీతిపై స్పందించలేదు

### పంచాయతీ అధికారి పై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్

**అనంతపురం, జులై 17,** (ప్రభాతవార్త బ్యూరో) అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హల్ చల్ చేశారు. తనదైన శైలిలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పై నోరు పారేసుకున్నారు. జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని బూతులు తిడుతూ గూండా గిరి చేశారు. ఇవాళ జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న పంచాయతీ రాజ్ కార్యాలయానికి వచ్చిన జేసీ ప్రభాకర్ రెడ్డి తాను చెప్పిన పనులు చేయలేదంటూ డీపీఓ నాగరాజు నాయుడుపై చిందులు తొక్కారు. దండిగా డబ్బులు తినడం వల్లే మంత్రి, జిల్లా అధికారులు చెప్పినా తాడపత్రిలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదని జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు.. వివరాల్లోకి వెళ్తే ... తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో డిపిఓ నాగరాజు నాయుడు ను కలిసేందుకు అనంతపురం డిపిఓ ఆఫీస్ వద్దకు వెళ్లి డిపిఓ కోసం డిపిఓ నాగరాజు నాయుడు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఓ సమావేశంలో పాల్గొనేందుకు అక్కడికి వెళ్లాలని తెలుసుకొని తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి డిపిఓ కార్యాలయం వద్ద నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వద్దకు వచ్చారు.. అక్కడ ఆఫీసులో కొద్దిసేపు డిపిఓ తో జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయినట్టు తెలిసింది. మీడియా వారిని లోపలికి పంపకపోవడం వల్ల లోపల చర్చ ఏమి జరిగింది? జేసీ ప్రభాకర్ రెడ్డి ఏమి అడిగారూ అందుకు డిపిఓ ఏం సమాధానం ఇచ్చారు అన్నది తెలియదు.. అయితే ఆ చర్చలో నుంచి డిపిఓ బయటికి రావడంతో తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అగ్రో వ్యక్తం చేస్తూ బయటికి వచ్చారు.. ఈ సందర్భంగా డిపిఓపై జేసీ ప్రభాకర్ రెడ్డి చిందులేస్తూ మీడియాతో అక్కడే మాట్లాడారు.. తాడపత్రి లో బాగా అవినీతి జరిగిందని ఆ విషయంపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, కలెక్టర్ , మంత్రి ఆదేశాలు చేసినప్పటికీ డిపిఓ పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఎప్పుడొస్తా అప్పుడు వస్తా అంటూ సమాధానం చెబుతూ జిల్లా పంచాయతీ అధికారి దాటవేస్తున్నాడని ఆయన ఆరోపించారు. వాళ్లతో దండిగా డబ్బు దినడం వల్లే ఏప్రిల్ నుంచి నేను అడుగుతున్న పట్టించుకోవడంలేదని, ఈరోజు విషయం చెబుతుంటే నా వద్ద నుంచి లేచి వస్తున్నాడని, వాళ్లపై ఎట్ల చర్యలు తీసుకోరో నేను చూస్తానంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమనుకుంటున్నావ్.. నువ్వు లక్షలు తిన్నావ్.. నేను చెబితే పనులు చేయవా.. నేనేంటో చూపిస్తానంటూ డడిపిఓపైఇష్టానుసారం జేసీ ప్రభాకర్ రెడ్డి పరుషపదజాలంతో అందరి ముందు దూషించారు. ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది.

# ప్రియుడితో కలిసి భర్తను హత్యచేసిన భార్య

**రాపూరు (నెల్లూరు), జూలై 17, ప్రభాతవార్త :** ప్రియుడి మోజులో దైవసాక్షిగా ముడుముళ్ల వేసి పెళ్ళాడిన భర్తను ప్రియుడితో కలసి హత్య చేసిన సంఘటన రాపూరులోని అరుంధతీయవాడలో జరిగింది. సమాజంలో మానవతా విలువలు మంటకలుస్తున్న సంఘటనలకు ఉదాహరణగా ఈ ఘటన నిలిచింది. రాపూరు అరుంధతీయవాడకు చెందిన లేబాకు శీనయ్య (28)పట్టణంలో గూడ్సు వాహనాలలో మూటలు దింపడం, వడ్ల బస్తాలు,బియ్యం బస్తాలు మోసే పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. శీనయ్యకు రాపూరు మండలం పంగిలి గ్రామానికి చెందిన ధనమ్మతో వివాహం జరిగింది. వీరికి 3 సంవత్సరాల వయస్సు కలిగిన కుమార్తె కూడా వుంది. అయితే ధనమ్మకు పంగిలి గ్రామానికే చెందిన కళ్యాణ్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా వున్నాడన్న కారణంతో నిద్ర పోతున్న భర్తను బుదవారం రాత్రి ప్రియుడితో కలసి మెడకు కరంటు వైరు వేసి హతమార్చారు. గురువారం ఉదయం ఎమి తెలియనట్లుగా తన భర్త చనిపోయాడాని ఏడుస్తూ చెప్పింది. దీంతో బంధువులు అందరు ఇంటికి వచ్చి చూడగా మృతుడు శీనయ్య మెడ వద్ద వైరుతో లాగిన గుర్తులు, చెవుల నుండి రక్తం వచ్చి వుండటం గుర్తించి ఆమెను నిలదీయడంతో నిజం ఒప్పుకున్నట్లు తెలిసింది. దీంతో మృతుని బంధువుల సమాచారం మేరకు రాపూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోని విచారణ నిర్వహించారు.



# సూర్యప్రభ వాహనంపై షణ్ముఖుని దర్శనం

**శ్రీకాళహస్తి, జూలై 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా ఉన్న కుమారస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు గురువారం సూర్యప్రభ వాహనంపై దర్శనం ఇచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో వళ్ళి దేవసేన సమేత సుబ్రమణ్యంలను చక్కగా అలంకరించారు కన్నులు మిరుమిట్లు కల్పించునట్లు ముస్తాబు చేశారు. ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం ఎదురుగా పూజలు నిర్వహించారు. మూల విరాట్టుకు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశాలతో హాజరు కాగా ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం హాజరు కాగా గ్రామోత్సవాల్ని ప్రారంభించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు ఆలయంలోని అలంకారమండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి సూర్యప్రభ వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. వాహనాల మండపం వద్ద స్వామి అమ్మవార్లను చంద్రప్రభ వాహనంలో ప్రతిష్టించారు. నాలుగుమాడావీధుల్లో మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారికి హారతులిచ్చి మొక్కులుతీర్చు కున్నారు. కార్యక్రమాల్లో ఆలయాధికారులు పాల్గొన్నారు.



# దుర్గమ్మకు కోలాహలంగా ఆషాఢం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 17, ప్రభాతవార్త** దుర్గమ్మ వారికి భక్తులు కోలాహలంగా గురువారం ఆషాడమాసం సారె అందించారు. పలు ప్రాంతాలకు చెందిన మొత్తం 72 భక్తబృందాలు ఆషాడం సారె తీసుకుని మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, కోలాట, డప్పు వాయిద్యాలతో ఆలయానికి రాగా అక్కడ సాదరస్వాగతం లభించింది. వారు దుర్గమ్మవారిని సారెతో సహా దర్శించుకుని 6వ అంతస్థులో పూజలందుకుంటున్న దుర్గమ్మవారికి సారెను సమర్పించారు. భక్తుల తాకిడి ఎక్కువగా వున్నందున ఇఓ వికె శీనా నాయక్ వారికి త్వరగా దర్శనమయ్యేలా క్యూలైన్ల క్రమబద్ధీకరణ, తాగునీరు అందించే ఏరాఏటు, అన్న ప్రసాదాలు అందించడం వంటివి సక్రమంగా త్వరగా అందేలా చర్యలు తీసుకున్నారు.

# లారీని ఢీకొన్న ప్రైవేట్ బస్సు

### - క్లీనర్ మృతి.. పలువురికి గాయాలు

**కోవూరు (నెల్లూరు), జూలై 17, ప్రభాతవార్త :** కోవూరు మండలం జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున బెంగుళూరు నుంచి విజయవాడకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ముందు వెళ్తున్న లారీని అతివేగంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో బస్సు క్యాబీన్‌లో కూర్చుని ఉన్న క్లీనర్ నాని అనే వ్యక్తి క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని క్యాబిన్‌లో ఇరుక్కుని ఉన్న నాని మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం జరిగే సమయంలో బస్సులో 40 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. కేవలం ఒక మహిళకు మాత్రం స్వల్పగాయాలు కాగా డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# నగరంలో ట్రాఫిక్ నియంత్రణపై డ్రోన్లతో ఈస్ట్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేకడ్రైవ్

**గుంటూరు క్రైమ్,జూలై 17,ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ డ్రోన్ కెమెరాల సహాయంతో నగరంలోని ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈస్ట్ ట్రాఫిక్ సిఐ ఏ.అశోక్‌కుమార్ నేతృత్వంలో నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్, 60ఫీట్ రోడ్డు, 40ఫీట్ రోడ్డు, కోడిగుడ్డు సత్రం వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టతర పరిస్థితులను డ్రోన్ల సహాయంతో గుర్తించి, మొబైల్ ట్రాఫిక్ వాహనాల సాయంతో వెంటనే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా ట్రాఫిక్ జామ్‌లు మాత్రమే కాకుండా, ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యలను పర్యవేక్షిస్తున్నామని అటువంటి ఉల్లంఘనలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిమనీ ఏరియా, ఫ్లవర్ మార్కెట్, పేరేచర్ల బస్టాప్, ఎత్తురోడ్డు వంటి ప్రాంతాల్లో అక్రమ పార్కింగ్ వాహనాలు, తోపుడు బండ్లను గుర్తించి, వాటినితొలగించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. ఆటోలపై పెండింగ్‌లో ఉన్న చలానాలపై ప్రత్యేకడ్రైవ్ కూడా ఈ సందర్భంగా నిర్వహించబడింది. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో సుమారు 49ఆటోలపై ఉన్న చలానాలు గుర్తించి రూ.40,000ల మేరకు అపరాధ రుసుములు వసూలు చేయబడ్డాయి. ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు ప్రతిరోజూ కొనసాగుతాయి. ఆటో డ్రైవర్లు తమ వాహనాలపై ఉన్న చలానాలను ఆన్‌లైన్ ద్వారా గానీ, లేక పోలీస్టేషన్ వద్దకు వచ్చిగాని వెంటనే క్లియర్ చేసుకోవాలి. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ఎస్సై రవీంద్రబాబు, ఆర్‌ఎస్‌ఐ పెద్దిరాజు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును కలసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు

**గుంటూరు క్రైమ్,జూలై 17,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ్ని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు సెక్రటేరియట్ లో కలసి నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల గురించి, పొగాకు రైతుల సమస్యల గురించి ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే, చంద్రబాబు నాయుడు ఇచ్చిన చేయూతను నిలబెట్టుకుంటూ రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వాన్ని మరల వచ్చే విధంగా పరిపాలన కొనసాగుతుందని ప్రత్తిపాడు నియోజకవర్గంలోని గుంటూరు ఛానల్ పొడిగించడం, కొత్తమల్లాయపాలెం లో ఎకనామికల్ హబ్, పాత మద్రాస్ రోడ్డు నాలుగు లైన్ల విస్తరణ, ఈఎస్ఐ హాస్పటల్, ఆయుష్ హాస్పటల్, కార్పొరేషన్ పరిధిలో కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైన్లు, కాల్వలు, మరమ్మత్తులు, రైతాంగానికి పంట పొలాలకు తాగునీరు ఇబ్బంది లేకుండా చేయడం, జాబ్‌మేళా ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం పత్తిపాడు మండల కేంద్రంలో అన్నా క్యాంటిన్, ముస్లింలకు కమ్యూనిటీ హాల్ లాంటి ఎన్నో అభివృద్ధి పనులు పత్తిపాడు నియోజకవర్గంలో సీఎం సహకారంతో రాష్ట్రంలోనే ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## మత్తు పదార్ధాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**తాడేపల్లి,జూలై 17,ప్రభాతవార్త :** మత్తు పదార్ధాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు భిమిరెడ్డి తాతిరెడ్డి అన్నారు. పాఠశాల స్థాయిలో గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన యాంటీ నార్కోటిక్స్ కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మండలంలోని పెనుమాక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో తాడేపల్లి పోలీసు శాఖ, ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం తాతిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్ధాలకు బానిస కావొద్దన్నారు. డ్రగ్స్ అలవాటుగా మారితే జీవితాలు నాశనమవుతాయన్నారు. మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తాయన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల వలలో చిక్కుకోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రమేష్‌తో పాటు పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 19న నందివెలుగు ఫ్లైఓవర్ పనులు పున:ప్రారంభం

### –తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరు తూర్పు, జులై 17 (ప్రభాతవార్త) :** గుంటూరు డెల్టా ప్రాంతానికి వారధిగా ఉన్న నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను ఈనెల 19వ తేదిన ప్రారంభించినట్లు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ వెల్లడించారు. గురువారం సాయంత్రం పార్టీ నాయకులతో కలిసి నందివెలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ 2014-2019మధ్య రూ.27కోట్లతో అప్పటి తెలుగుదేశం పార్టీ నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్ళపాటు తట్టమట్టి కూడా వేయకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. నందివెలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం తాము అనేక పోరాటాలు చేసినప్పటికీ అప్పటికి వైసిపి ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబునాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక నాయకుల సహకారంతో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు సాధించుకోగలిగామని వెల్లడించారు. నిర్మాణ పనులు ప్రారంభించి ఆరు నెలల కాలంలోనే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. నందివెలుగు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో ఎన్నో ఇబ్బందులు ఉన్నా సహకరించిన పాత గుంటూరు వాసులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవెలబుల్ స్కూల్ స్కీమ్ నూతన ప్రవేశాలు అమలుచేయాలి

**గుంటూరు విద్య,జూలై 17,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నషెడ్యూల్ కులాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్‌స్కీమ్ నూతన ప్రవేశ అంశాలను అమలుచేయాలని ఒకటవ తరగతిలోనికి ఐదో తరగతి లోనికి నూతన ప్రవేశాలపై తగినచర్యలు చేపట్టాలని స ర్వాంధ్ర ఎమ్మార్పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబుమాదిగ ప్రభుత్వాన్ని కోరారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2014-19మధ్య ఈ స్కీమ్ బ్రహ్మాండంగా అమలైందని తెలిపారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినతర్వాత ఈ పథకానికి గ్రహణం పట్టిందని ఏసుబాబు మాదిగ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ఈ స్కీమ్‌లో నూతన ప్రవేశాలు ప్రారంభమవుతాయని ఆశతోచాలామంది ఎస్సీ విద్యార్థులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే విద్యాసంవత్సరం ప్రారంభమై నెలరోజుల దాటిందని రాష్ట్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకొని ఈ పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి నూతనప్రవేశాలకై తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ స్కీమ్ ద్వారా చదివిన విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు., ప్రస్తుతం ఈ స్కీమ్ ఒంటి కాలిపై కుంటుతుందని, నూతన ప్రవేశాలు లేవని, అప్పట్లో ఒకటవ తరగతిలో 5వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులు ప్రమోట్ అవుతూ 10వ తరగతి వరకు కొనసాగటమేనని పేర్కొన్నారు. నూతన ప్రవేశాలు నోచుకోవడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి దీనిపట్ల సానుకూలంగా స్పందిస్తూ నూతన అడ్మిషన్లకై తగిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలిన ఏసుబాబు మాదిగ కోరారు.

# మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యం

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



సమావేశంలో ప్రసంగిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 17. ప్రభాతవార్త:** మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు ఆర్థికంగా బలోపేతం అయినప్పుడు లింగ వివక్ష సమస్య నివారించే అవకాశం ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఏడాది మహిళా సంఘాలకు 20 వేల కోట్లు వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని చెప్పారు. నిజాం కళాశాల, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కోసం లింగ సమానత్వం-లింగ స్పష్టతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యా సంస్థలు లింగ సమానత కలిగిన సమాజాన్ని నిర్మించడంలో కీలక పాత్రను పోషిస్తున్నాయని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ కృషి వల్ల నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ న్యాయ శాఖ మంత్రిగా ఉండి హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టడం వల్లనే జెండర్ ఈక్వాలిటితో పాటు ఈక్వల్ రిజర్వేషన్‌లు, డౌరి ప్రొహిబిషన్ చట్టాలు అమలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మహిళల సాధికారత రక్షణ, సమగ్ర అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతను కలిగియున్నదని ఆయన గుర్తు చేశారు. మహిళల సాధికారత కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న దృఢమైన చర్యలను ఆయన వివరించారు. ముఖ్యంగా స్వయం సహాయ సంఘాల ప్రోత్సహం మహిళలకు ఆర్టీసీ బస్‌లలో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించడం, సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో 20 వేల కోట్ల రూపాయలు కేటాయించడం, ఆర్థిక స్వాలంబన నిజమైన సాధికారతకు కీలకమన్నారు. అన్ని రంగాలలో మహిళలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తాను నిజాం కళాశాల పూర్వ విద్యార్థినని నాటి రోజులను ఆయన గుర్తు చేసుకున్నారు. దేశానికి గుర్తింపు తీసుకువచ్చిన శాస్త్రవేత్తలు, ఐఎఎస్‌లు, రాజకీయ నాయకులు, సినీ నటులు, సామాజిక ఉద్యమకారులు, ఇతర నాయకులను తయారు చేసిన సంస్థగా నిజాం కళాశాలకు చరిత్ర ఉందన్నారు. తన మాతృ విద్యా సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదలకు సిఎం రేవంత్‌రెడ్డితో చర్చించి విడుదల చేస్తానని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నెరెళ్ల శారద, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎ.వి.రాజశేఖర్, డా.ఫర్జానాఖాన్, ఉదయరాణి, సుధామలక్ష్మి, కె.రేవతి, జి.పద్మ, ఉమాదేవి, ఈశ్వరీబాయి, షాహిన్, అఫ్రోస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షల దరఖాస్తు గడువు

## అపరాధ రుసుంతో 28వ తేదీ వరకు అవకాశం

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్(టిజిసిపిజిఈటి)-2025 పరీక్షల దరఖాస్తు గడువు గురువారం(జులై 17)తో ముగిసింది. ఇప్పటి వరకు 56 వేల దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. అపరాధ రుసుం లేకుండా గురువారంతో దరఖాస్తు గడువు ముగిసినప్పటికీ.. అపరాధ రుసుంతో ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలను ఆగస్టు 4 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి సబ్జెక్టు వారీ పరీక్షల షెడ్యూల్‌ను ఇప్పటికే అధికారులు వెల్లడించారు. జూన్ 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించగా.. గురువారం వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించారు. రూ. 500 అపరాధ రుసుంతో జులై 24 వరకు, రూ. 2000తో జులై 28 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పరీక్షలను ఆగస్టు 4 నుంచి 11 వరకు నిర్వహించనున్నట్టు ఈ నెల 14న రోజువారీ షెడ్యూల్‌ను సైతం జారీ చేశారు. ప్రతిరోజూ మూడు సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు.

# ఎన్డీయె ప్రభుత్వ తొలివిజయం

**జలవివాదాలపై రెండు రాష్ట్రాల సిఎంల సమావేశం..**

## బనకచర్లపై తలోమాట చెప్పడం సరికాదు:

### కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలపై కేంద్ర ప్రభుత్వం జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయడం భారత ప్రభుత్వ తొలివిజయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రం లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్ర మానికి విచ్చేసిన కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో ఆసక్తికరమైన అంశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలను కేంద్ర ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న అభిమతంతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రెండు రాష్ట్రాలు సమానమేనని, ఎవరిపై ఎక్కువ, తక్కువ మక్కువలు లేవని బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేసారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏపి ప్రభుత్వంతో రహస్య ఒప్పందాలు కుదుర్చు కుని కృష్ణ నీటి జలాలను తాకట్టు పెట్టిందని బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఆరోపించారు. కాళేశ్వరంలో ఏస్థాయిలో అవినీతి జరిగిందో.. అధికారుల ఆక్రమ ఆస్తులే నిదర్శనమని బండి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేసిఆర్ కుటుంబం భారీ ఎత్తున దోచుకుందని బండి తీవ్రంగా దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో రెండు రాష్ట్రాలు తలోమాట చెప్పడం ఎంతమాత్ర సరికాదని హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అసంతృప్తి వ్యక్తం చేసారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏళ్ల తరబడి నెలకొన్న జల వివాదాలను సమరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలన్న ఉద్దేశంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రభుత్వ విజయం అన్నారు. ఇరు రాష్ట్రాలు వేరు వేరు ఎజెండాలతో సమావేశానికి హాజరయ్యారని, అయినప్పటికి ఆయా ఎజెండాలోని అంశాలపై నిపుణులు ఉన్నతాధికారులతో కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించిందన్నారు. కేంద్రం జలవివాద విషయంలో పెద్దన్న పాత్ర పోషిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పూర్తిగా స్వాగతిస్తున్నానన్నారు.

# పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దు

**గురుకులాల్లో విద్యార్థుల మరణాలు బాధాకరం**

**బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్**

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత మూడు, నాలుగు రోజుల్లో గురుకులాల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇది చాలా బాధకరం అని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు. గత యేడాది అనేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, దాదాపు 100 మంది విద్యార్థులు మృతి చెందారన్నారు. ఈ సంవత్సరం పాఠశాలలు ప్రారంభమైన వెంటనే మళ్లీ విద్యార్థుల మరణాలు సంభవిస్తున్నాయన్నారు. గురుకులాల్లో విద్యార్థుల మరణాల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి మేము ఇప్పటికే తీసుకెళ్లామని, సాధారణంగా బోనాల పండుగకు మేకలు, కోళ్లను బలిగా ఇస్తారు. కానీ ఈ రాష్ట్రంలో ప్రభుత్వం మాత్రం పసిపిల్లలను బలితీసుకుంటుందని మండిపడ్డారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలన్న లక్ష్యంతో గురుకులాలను ప్రారంభించినా, రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష్యంల్ల వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. గురుకులాల్లో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెలంగాణ బిసి గురుకులాల సొసైటీ కార్యదర్శి సైదులుకు ఇప్పటికే రిప్రజెంటేషన్ ఇచ్చామని తెలిపారు. అనేక పాఠశాలల్లో సొంత భవనాలు లేవు, వానాకాలంలో కొన్నిటిలో వరదనీరు వస్తుంది, మరికొన్నింటిలో ఫుడ్ పాయిజన్ ఘటనలు తీవ్రంగా జరుగుతున్నాయి. ఈ ఇబ్బందులను పరిష్కరించాలంటూ, సమీక్ష చేసి కౌన్సిలింగ్ ఇచ్చేలా నిర్వాహకులను అప్రమత్తం చేయాలని కోరామన్నారు. పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని, ప్రాణాలు హరించొద్దని సైదులుకి ముందుగా వివరించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు తప్పిదాలు చేయడం, నిరక్ష్యం ప్రదర్శించడం అలవాటైపోయిందన్నారు. ఫలితంగా పేద విద్యార్థుల ప్రాణాలు కోల్పోతున్నారు. కనీస మానవతా దృష్టికోణం కూడా లేదన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం తూతూ మంత్రంగా సస్పెన్షన్లు మాత్రమే చేస్తూ, నామమాత్రపు చర్యలకే పరిమితమవుతుందని, ఇది దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల ప్రాణాలంటే లెక్కలేదా? గడచిన 48 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా ఏడు గురుకుల విద్యార్థులు మరణించడం బాధాకరం అన్నారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలంలోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని తనుషా మహాలక్ష్మి ఆత్మహత్య చేసుకుందని, మహబూబ్ నగర్ జిల్లా మల్దకల్‌లో హరికృష్ణ అనే విద్యార్థి పురుగుల మందు తాగి మృతి చెందాడని, ఫుడ్ పాయిజన్ ఘటనలు ఒక్కసారిగా కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కేవలం ప్రకటనలకే పరిమితం. అవి కార్యరూపం దాల్చడంలేదు. గతంలో గురుకులాల్లో తనిఖీలు చేయాలని, అక్కడే రాత్రి బస చేయాలని ముఖ్యమంత్రి ప్రకటించారు. కాని అవేవీ అమలులో మాత్రం చూపలేదన్నారు.



నర్సాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో బిటి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన మంత్రి గడ్డం వివేక్ వెంకట్‌స్వామి తదితరులు

# మహిళలను కోటీశ్వరుల్ని చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి వివేక్ వెంకటస్వామి

**నర్సాపూర్, జూలై 17, ప్రభాతవార్త:** మహిళలను ఆర్థిక అభివృద్ధికి చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ మేరకు స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి మహిళలను కోటీశ్వరులను చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు భూగర్భ శాస్త్ర శాఖల, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం నర్సాపూర్‌లోని సాయి కృష్ణ గార్డెన్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొని కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జి వివేక్ వెంకటస్వామి తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లాఅదనపు కలెక్టర్ నాగేష్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, తహశీల్దార్ శ్రీనివాస్. ఎంపిడివో మధులత, ఏపిఎం గౌరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.. ఈ మేరకు ఈ సమావేశంలో కొత్త రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి షాదీముభారక్ చెక్కులతో పాటు నియోజకరవ్గంలోని మాసాయపేట మండలంలోని హకీంపేట, నాగ్సాన్‌పల్లి గ్రామాల్లో బిటి రోడ్డు నిర్మాణాలకు ఆయన చేతుల మీదుగా శంఖుస్థాపనలు చేశారు. మంత్రి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల పాలనలో పేదలకు కొత్తగా రేషన్ కార్డులు, ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 18 నెలల ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.

## రేపటి నుంచి ఇంజినీరింగ్ బి-కేటగిరీ సీట్ల కౌన్సెలింగ్

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** తెలంగాణ ఉన్నత విద్యామండలి 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలకు బి కేటగిరీ సీట్ల అడ్మిషన్లకి షెడ్యూల్‌ను ప్రకటించింది. బి కేటగిరీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 19న నుంచి ప్రైవేటు కాలేజీలు షెడ్యూల్‌ను జారీ చేసుకోవచ్చని ప్రకటించింది. ఆగుస్టు 10లోపుగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ షెడ్యూల్‌ను జారీ చేశారు. బి కేటగిరీ మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్‌లో ఉంచబడిందని తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా, జాతీయ, రాష్ట్ర స్థాయి కౌన్సెలింగ్ షెడ్యూల్‌కి అనుగుణంగా బి కెటగిరీ స్టీల షెడ్యూల్‌ను కొనసాగించాలని సూచించారు. జోసా ప్రత్యేక రౌండ్లతో సహా బి కేటగిరీ సీట్లకు అడ్మిషన్ ప్రక్రియ జులై 19, 2025న ప్రారంభమై ఆగస్టు 10, 2025 నాటికి ముగుస్తుందని ప్రకటించారు.

## సీడ్‌తో సిఎస్ఆర్ యంఓయు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై17, ప్రభాతవార్త:** వర్సిటీలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ఆర్) విభాగంలో గుంటూరులోని సీడ్ ఎన్‌జిఒ ఆర్గనైజేషన్‌తో గురువారం అవగాహన ఒప్పందం (యంఓయు) కుదుర్చుకుంది. రెండు విభాగాలు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్, కమ్యూనిటీ అవుట్‌రీచింగ్, నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్, యువత, మహిళల్లో నైపుణ్యాభివృద్ధి, సామాజిక కార్యక్రమాలు సంయుక్తంగా చేపట్టనున్నాయి. ఈ సందర్భంలో తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంల సమక్షంలో సిఎస్ఆర్ తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ బబిత, సీడ్ అధ్యక్షుడు ఖమర్ బేగంలు యంఓయు పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంలో సిడిసి తాత్కాలిక డీన్ ఆచార్య రవికుమార్, సిఎస్ఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యం.వి.రమణలు పాల్గొన్నారు.

**వైయస్ఆర్ పేరు తొలగించండి**

వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలకు డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి పేరును తొలగించాలని టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు బి.హేమంత్‌కుమార్, నాయకులు యశ్వంత్, అనిల్, ఉపేంద్ర, పూర్ణ, సాయి, కిరణ్, భాను, విజయ్, మోహన్‌లు గురువారం తాత్కాలిక వీసి గంగాధరరావు, తాత్కాలిక రిజిస్ట్రార్ సింహాచలం, ఇంజనీరింగ్ కళాశాల తాత్కాలిక ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.లింగరాజులను కలిసి వినతిపత్రం అందజేశారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వర్సిటీలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించారని, కళాశాల పేరు కూడా మార్చాలని కోరారు.

**వర్సిటీలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుచేయాలి**

విశ్వవిద్యాలయంలో స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటుచేయాలని ఏబివిపి విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు హేమంత్ రామ్ తాత్కాలిక వీసి గంగాధరరావు, తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, తాత్కాలిక రిజిస్ట్రార్ సింహాచలంలను కలిసి వినతిపత్రాలు అందించారు. వివేకానంద బోదనలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని వివరించారు.

# దాశరథి శతజయంతి వేడుకలు చేయలేరా?

**ప్రభుత్వం స్పందించకపోవడంపై డా. కెవి రమణాచారి ఆవేదన**

**దాశరథి కవితా వైభవంపై ప్రసంగించిన డా. గౌరీశంకర్, డా. శివారెడ్డి, డా. తిరునగరి శరత్‌చంద్ర తదితరులు**

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 17, ప్రభాతవార్త :** దాశరథి అందించిన నినాదాన్ని అందుకొని తెలంగాణ ఉద్యమమే నిర్వహింపబడింది... తెలంగాణ కోసం ఆరాటం పోరాటం ఆరంభమైంది ... ఆఖరికి తెలంగాణ సాధించుకోవడమూ జరిగింది... ఏర్పడిన ప్రభుత్వం దాశరథి జయంతి ఉత్సవాలను గొప్పగా నిర్వహిస్తూ వచ్చింది.... దశాబ్దాకాలం సాగినా తీరా శతజయంతి సంవత్సరం వచ్చేసరికి శతజయంతి ఉత్సవాలను జరిపించకపోవడం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయం, అక్రమం, సంవత్సరకాలంగా ఏమాత్రం చలనం లేకపోవడాన్ని సభాముఖంగా ఖండిస్తున్నా, చాలా బాధపడుతున్నా, ఇది మనకుమనం ద్రోహం చేసుకున్నట్లేనని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి వాపోయారు. దాశరథి తెలంగాణ కవులకు ప్రతినిధి, ప్రాంతాలకతీతమైన క్రాంతిదర్శి, రూపానికి సామాన్యుడైనా సాహిత్యలోకానికి త్రివిక్రముడు, విప్లవ కవివీరుడని అభివర్ణించారు. సారస్వత పరిషత్తు దాశరథి శతజయం త్యోత్సవం నిర్వహించడం ఇదొక ఘనకార్యం... పరిషత్తుతో ఆయన గొప్పస్థానానికి నిదర్శనమన్నారు. నా తెలంగాణ కోటి రతనాలవీణ- జాన.. ఓ నిజాం పిశాచమా కానరాడు నిన్ను పోలిన రాజు మాకెన్నడేనని, తీగలనుతెంపి అగ్నిలోకి దుమికినావు..అని చెప్పిన మహానుభావుడని, ఆయన కలం, గళం చాలా గొప్పవని కొనియాడారు. ఉర్దూలోని గజళ్లను తెలుగులోకి అనువదించి అందించారని, తలనిండ పూదండ దాల్చినరాణి.. మొలకా నవ్వులతోటి మురిపించబోకే తదితర లలితగీతాలను ఆకాశవాణి ద్వారా తెలుగుజాతికందతటికీ అందించారని గుర్తు చేశారు.

యువత దాశరథి గురించి చదవండి.. తెలు సుకోండి... ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, రాష్ట్రం, దేశం అభున్నతికోసం ఎంతోకంత పాటుపడాలని పిలుపు నిచ్చారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో దాశరథి రచనల్నీ ప్రచురితం చేసి ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం పూనుకోవాలని సూచించారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వాధ్యక్షుడు, పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన డా. దాశరథి కృష్ణమాచార్య శతజయంత్యు త్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యుడు డా. ఎ.సిల్మానాయక్, వక్తలు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్, నిజాం కళాశాల తెలుగుశాఖ అధ్యాపకుడు డా. తిరునగరి శరత్‌చంద్ర, పరిషత్తు కోశాధికారి మంత్రి రామారావు, ఇందిర తదితరు లతో కలిసి డా. దాశరథి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘననివాళు లర్పించి ప్రసంగించారు. సభకు డా. జె.చెన్నయ్య స్వాగతోపన్యాసంలో దాశరథికి పరిషత్తుతో ఉన్న అనుబం ధాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆచార్య టి.గౌరీశంకర్ దాశరథి కవిత్వం-వ్యక్తిత్వం అనే అంశంపైన; డా. తిరునగరి శరత్‌చంద్ర దాశరథి సినీగీతాలు అంశంపైన ప్రసంగించారు.




సభలో ప్రసంగిస్తున్న రమణాచారి, శివారెడ్డి, చెన్నయ్య, గౌరీశంకర్, శరత్‌చంద్ర తదితరులు

# ఉమెన్స్ ప్రో గోల్ఫ్‌లో ఆధిక్యంలో అమన్‌దీప్



**న్యూఢిల్లీ:** ఉమెన్స్ ప్రో గోల్ఫ్ టూర్‌లో తనకు వరుస విజయాలను అందించిన ఫామ్‌లోకి నెమ్మదిగా తిరిగి వస్తున్న అమన్‌దీప్ డ్రాల్ మొదటి రౌండ్‌ల రెండు షాట్‌ల ఆధిక్యాన్ని సాధించింది. క్లోవర్ గ్రీన్స్‌లో జరిగిన హీరో డబ్ల్యూపిజిటి తొమ్మిదవ లెగ్‌లో 16వ మరియు 17వ హోల్స్‌లో అమన్‌దీప్ రెండు చివరి బోగీలను పడగొట్టింది. అయినప్పటికీ ఆమె అనుభవజ్ఞులైన నేహా త్రిపాఠి, సెహెర్ అత్వాల్ కంటే మంచి ఆధిక్యాన్ని కలిగి ఉంది. వారు ఒక్కొక్కరు 71కి 1-అండర్ కార్డ్ చేశారు. మరో ఐదుగురు క్రీడాకారులు విధాత్రి ఉర్స్, అనఘా వెంకటేష్, జాస్మిన్ శేఖర్, స్నేహా సింగ్ మరియు జహాన్వీ వాలియా తలా 72 స్కోరుతో టైడ్ -4వ స్థానంలో నిలిచారు. ఈ సీజన్‌లో ఎనిమిది ప్రారంభాల్లో ఒక విజయం సాధించిన అమన్‌దీప్ 2వదానిలో ఒక బర్డీతో ఏడు రంధ్రాల తర్వాత సమానంగా రాగా, ఆ తర్వాత ఆరోదానిలో బోగీ ద్వారా నిష్క్రమించింది. అయితే ఆ తర్వాత ఆమె ఎనిమిదో నుండి 12వ వరకు నాలుగు బర్డీలతో గొప్ప పరుగును సాధించి వాటిలో ఎనితేదీన ఒక బర్డీని జోడించింది. ఆ సమయంలో ఆమె 5-అండర్‌లో ఉంది. రెండు బోగీలు ఆమె 3-అండర్‌కు జారవిడిచినా ఆధిక్యాన్ని కొనసాగించింది. తొమ్మిది నుండి 12వ రౌండ్ వరకు నేహా నాలుగు బర్డీలతో పాటు, ఒక బర్డీ నాలుగు బోగీలను బాగా ఆడింది. సెహెర్ అత్వాల్ మూడు బోగీలకు వ్యతిరేకంగా నాలుగు బర్డీలు చేసింది. ఆ మూడు బోగీలు 9వ మరియు 12వ హోల్స్ మధ్య వచ్చాయి. నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచిన అమెచ్యూర్ సాన్వి సోము మూడు ఈగల్స్‌లో ఒకటితో సహా 73 రౌండ్లతో టాప్ అమెచ్యూర్‌గా నిలిచింది. ఆమెకు ఒక ఈగిల్, ఒక బర్డీ, రెండు బోగీలు, డబుల్ బోగీ ఉన్నాయి. మరో ఇద్దరు క్రీడాకారిణులు, కరిష్మా గోవింద్, అమెచ్యూర్ ఆయుషి దత్తా కూడా అదే రంధ్రంలో ఈగల్స్ నమోదు చేశారు.
కృతి చౌహాన్ మరియు లావణ్య జాడోన్ 73 పరుగులు సాధించడంతో సాన్వి తొమ్మిదో స్థానంలో నిలిచింది. రిధిమా దిలావరి, గౌరీ కర్హాడే, దుర్గా నిట్టూర్ మరియు అన్వి దహియా సహా నలుగురు క్రీడాకారిణులు 74 పరుగులు సాధించి 12వ స్థానంలో నిలిచారు.

# జపాన్ ఓపెన్‌లో చిరాగ్, లక్ష్య జోడీ ఔట్

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్-2025లో సాత్విక్, లక్ష్య జోడీ రెండో రౌండ్‌లోనే నిష్క్రమించింది. గురువారం టోక్యోలో జరిగిన జపాన్ ఓపెన్‌లో అగ్రశ్రేణి భారత షట్లర్లు రెండో రౌండ్‌లో ఎదురుదెబ్బలు ఎదుర్కొన్నారు,లక్ష్యసేన్, సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి జంట మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. పురు షుల డబుల్స్ ద్వయం సాత్విక్ మరియు చిరాగ్ ఐదవ సీడ్ చైనా ద్వయం చేతిలో ఓటమిపాలయ్యారు. లక్ష్య సేన్ స్వదేశీ ఫేవరెట్ కోడై నరోకా చేతిలో వరుస గేమ్‌లలో (19-21, 11-21) ఓడిపోయారు. మాజీ ప్రపంచ నంబర్ 1 భారత ద్వయం సాత్విక్ చిరాగ్ 44 నిమిషాల్లో చైనా ద్వయం లియాంగ్ కెంగ్ వీ మరియు వాంగ్ చాంగ్ ద్వయంపై వరుస గేమ్‌లలో (22-24, 14-21) పరాజయం చెందారు.

## బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్:
# 19 మంది సభ్యుల భారత్ జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** ఇండోనేషియాలోని సోలోలో ఈ నెల 18 నఉుండి ప్రారంభం కానున్న 2025 బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు యువ క్రీడాకారిణి తన్వి శర్మ 19 మంది సభ్యుల భారత బృందానికి నాయకత్వం వహించనుంది. ఈ మేరకు భారత్ జట్టును భారత్ బాడ్మింటన్ అసోసియేషన్ ఖరారు చేసింది. గత నెలలో జరిగిన యుఎస్ ఓపెన్ సూపర్ 300 ఫైనల్‌కు అద్భుతమైన పరుగుతో ఖ్యాతిని సంపాదించిన తన్వి శర్మ, 2025 బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి అతిపెద్ద పతక ఆశాకిరణ మవుతుంది. 16 ఏళ్ల శర్మ బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నంబర్ 1 స్థానంలో ఉంది. ఈ టోర్నమెంట్ ఖండాంతర ఛాంపియన్‌షిప్‌లు రెండు విభాగాలలో జరుగుతాయి. టీమ్ ఈవెంట్ ఈనెల 18నుండి 22 వరకు, వ్యక్తిగత



పోటీ ఈ నెల 23 నుండి 27 వరకు జరగనుంది. కాగా 1997లో తొలిసారి జరిగిన బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్ నుండి ఇప్పటివరకు మొత్తం తొమ్మిది పతకాలను గెలుచుకుంది. 2012లో పివి సింధు, 2018లో లక్ష్య సేన్ చరిత్రలో ఆసియా జూనియర్ ఛాంపియన్లుగా నిలిచిన ఏకైక ఇద్దరు షట్లర్లుగా ఉన్నారు. భారత్ తరపున పతకాలు సాధించిన ఇతర మహిళల జట్టు 2002లో కాంస్య పతకాన్ని మాత్రమే కాకుండా ఖండాంతర టోర్నమెంట్‌లో దేశానికి తొలి పతకాన్ని కూడా అందించింది, మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ప్రణవ్ చోప్రా-ప్రజక్తా సావంత్ (2009లో కాంస్య), సమీర్ వర్మ (2011లో రజతం), సింధు (2011లో కాంస్య), భారత మిశ్రమ జట్టు (2011లో కాంస్య), సమీర్ వర్మ (2012లో కాంస్య), మరియు లక్ష్య సేన్ (2016లో కాంస్య). సేన్ మరియు సింధు ఒక్కొక్కరు స్వర్ణం మరియు కాంస్య పతకాలతో బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో భారతదేశం యొక్క అత్యంత విజయవంతమైన క్రీడాకారిణులుగా కొనసాగుతున్నారు.



# భారత్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ అర్హత
## ఉజ్బెకిస్థాన్‌పై 3-2 తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** భారత బాలుర అండర్ 17 వాలీబాల్ జట్టు ప్రపంచ ఛాంపియన్‌షిప్ అర్హత సాధించింది. థాయ్‌లాండ్‌లోని రాట్చబురిలో జరిగిన ఆసియా వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో సెమీఫైనల్‌కు చేరుకోవడం ద్వారా భారత బాలుర వాలీబాల్ జట్టు తొలిసారిగా ప్రపంచ అండర్ 17, ఛాంపియన్‌షిప్‌కు తన స్థానాన్ని బుక్ చేసుకుంది. వర్గీకరణ రౌండ్ ఓపెనర్‌లో రజత పతక విజేత ఉజ్బెకిస్తాన్‌పై 3-2 తేడాతో (25-21, 25-16, 19-25, 1825, 15 -13) ఉత్కంఠభరితమైన విజయంతో ఆ జట్టు టోర్నమెంట్‌లో తన అజేయ పరంపరను కొనసాగించింది. మొదటి రెండు సెట్లను గెలిచిన తర్వాత, భారత జట్టు నెమ్మదించడంతో ఉజ్బెకిస్తాన్ జట్టు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే ప్రయత్న చేసింది. వారు అద్భుతమైన రీతిలో తిరిగి పోరాడి స్కోరును సమం చేసి వత్తిడి తెచ్చింది. అయితే, భారత జట్టు తిరిగి నిర్ణయాత్మక సెట్‌ను గెలుచుకోవడం ద్వారా నిర్ణయాత్మక విజయాన్ని సాధించి ఉజ్బెకిస్తాన్‌ను సెమీఫైనల్‌కు దూరం చేసింది. దీంతో భారత్ ఇప్పుడు తన గ్రూప్‌లో 6 పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది, జపాన్ తర్వాత. గ్రూప్ విజేతను నిర్ణయించడానికి సెమీఫైనల్ మ్యాచ్ కోసం రెండు జట్లు తలపడతాయి.
అంతకుముందు, భారత జట్టు థాయిలాండ్, చైనా మరియు ఆస్ట్రేలియాపై వరుసగా మూడు వరుస సెట్ల విజయాలను నమోదు చేసి పూల్ తిలో అగ్రస్థానంలో నిలిచింది మరియు టోర్నమెంట్‌లో టాప్8లో తన స్థానాన్ని నిర్ధారించడానికి సహాయపడింది.

# టీమిండియా హెడ్ కోచ్‌కు టెండర్
## గంభీర్ వైఫల్యాల టెస్ట్ రిపోర్ట్.. ప్రశ్నార్థకంగా టీమిండియా ప్రదర్శన




**న్యూఢిల్లీ:** శుభ్మన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు చారిత్రాత్మక మైదానం లార్డ్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ను సమర్థవంతంగా ఎదుర్కొంది. కానీ ఓటమిపాలైంది. ఈ ఓటమి తర్వాత, భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నాయకత్వంలోని టెస్ట్ క్రికెట్ జట్టు ప్రదర్శన ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో మూడో టెస్ట్‌లో ఓటమితో, ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సిరీస్‌ను కోల్పోయే ప్రమాదం భారత జట్టుపై పొంచి ఉంది. గౌతమ్ గంభీర్ నాయకత్వంలో పరిమిత ఓవర్ల ఫార్మాట్లో భారత్ కొన్ని కీలక విజయాలు సాధించినప్పటికీ, టెస్ట్ ఫార్మాట్లో నిరంతర వైఫల్యాలు అతని కోచింగ్ పదవీకాలంపై ప్రశ్నార్థకంగా మారాయి. ఇంగ్లాండ్‌తో ఈ సిరీస్‌ను భారత్ ఓడిపోతే, బిసిసిఐ గంభీర్ భవిష్యత్తును పునరాలోచించే అవకాశం ఉందనే చర్చ క్రికెట్ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు, గంభీర్ సారథ్యంలో భారత్ మొత్తం 13 టెస్టులు ఆడింది. వాటిలో ఎనిమిది ఓడిపోయింది, నాలుగు మాత్రమే గెలిచింది, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. గంభీర్ హెడ్ కోచ్ గా పగ్గాలు చేపట్టాకా టీమిండియా స్వదేశంలో న్యూజిలాడ్‌తో 0-3 తేడాతో ఓడిపోయింది. ఇది 12 సంవత్సరాల తర్వాత తొలి స్వదేశీ టెస్ట్ సిరీస్ ఓటమి. దీని తర్వాత, ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా భారత్ 1-3 తేడాతో ఓడిపోయింది. ఇంగ్లాండ్‌తో జరిగిన ప్రస్తుత సిరీస్‌లో టీమిండియా లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్టును కోల్పోయింది, తరువాత ఎడ్జ్‌బాస్టన్‌లో తిరిగి పుంజుకుని సిరీస్‌ను 1-1తో సమం చేసింది. కానీ మళ్ళీ మూడవ మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. టీమిండియా ఈ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌ను కాపాడుకోవడానికి అగ్ని పరీక్షగా మారింది. భారత్ ఇప్పుడు మాంచెస్టర్లోని ఓల్డ్ ట్రాఫోర్డ్లో నాల్గవ టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ జూలై 23న ప్రారంభమవుతుంది. దీని తర్వాత, సిరీస్‌లోని చివరి, ఐదవ మ్యాచ్ లండన్‌లోని ది ఓవల్ మైదానంలో జరుగుతుంది. భారత్ సిరీస్ గెలవాలంటే, ఈ రెండు మ్యాచ్‌లను గెలవాల్సి ఉంటుంది. ఇక సిరీస్‌ను డ్రా చేసుకోవాలంటే, భారత్ ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకోవడంతో పాటు మరొక మ్యాచ్‌ను గెలవాల్సి ఉంటుంది. వీటి అధారంగా టీమిండియా హెడ్ కోచ్ పదవి అధారపడి ఉంటుందని క్రికెట్ బోర్డు వర్గాలు చెబుతున్నాయి.

# డాలర్ X రూపాయి 86.07

**15 పైసలు క్షీణించిన భారత్ కరెన్సీ**




**ముంబై, జూలై 17:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఏకంగా 15 పైసలు క్షీణించాయి. గురువారం నాటి కరెన్సీ ట్రేడింగ్‌లో చివరి నిమిషంలో డాలరుకు రూపాయి 86.07 రూపాయలుగా చెలామణి అయింది. విదేశీ నిధులు ఎక్కువగా విత్‌డ్రాచేయడం, ప్రపంచస్థాయిలో ముడిచమురు ధరలు ఒక్కసారిగా అనిశ్చితి నెలకొనడంతో రూపాయి మరింతగా క్షీణిం చింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో అమ్మకాల జోరు కూడా కొంత రూపాయి క్షీణతకు తోడయింది. వీటితో పాటుగా ప్రస్తుతం కొనసాగుతూ వస్తున్న భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాపై చర్చలు కూడా రూపాయి మారకంపై ఒత్తిడిని పెంచాయని ఫోరెక్స్ ట్రేడర్లు చెపుతున్నారు. ఇంటర్‌బానయంక్ ఫారిన్ ఎక్స్ఛేంజీ వివరాల ప్రకారం చూస్తే డాలరుతో రూపాయి 85.93 వద్ద మారకం జరిగింది. ఒకదశలో అమెరికా డాలర్ 85.80 నుంచి 86.09 మధ్యలో కూడా ట్రేడ్ అయినట్లు తేలింది. చివరిగా 15 పైసలు క్షీణించి ముందురోజు ట్రేడింగ్‌తో పోలిస్తే 86.07వద్ద నిలిచింది. బుధవారం 85.92గా చెలామణి అయింది. ఆసియా కరెన్సీలు కూడా భారీగా క్షీణించాయి.అయితే ఇవేమీ రూపాయికి అంతగా మద్దతు ఇవ్వలేకపోయా యి. 86 స్థాయికి మించి కట్టడిని చేయలేకపోయాయి. ఆర్‌బిఐ త్వరలో విఆర్‌ఆర్‌ఆర్ వేలంపైనా ఈ డాలర్ రూపాయి మారకం విలువల ప్రభావం ఉంటుందని ఫిన్‌రెక్స్ ట్రెజరీ అడ్వయిజర్స్ ఎల్‌ఎల్‌పీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలి పేర్కొన్నారు. ఇక శుక్రవారం అంటే వారాంతంలో డాలరుతో రూపాయి మారకం విలువలు 85.75నుంచి 86.25 మధ్యలో ఉండవచ్చని ఆయన అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం ఇప్పటికే భారత ప్రతినిధి బృందం అమెరికాలో మకాంవేసింది.
నాలుగురోజుల చర్చల పరంగా చూస్తే కొంతమేర ఈవారాంతానికే ముగిసి ఒప్పందం ఖరారు కావచ్చని అంచనా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇటీవల తాము ఇండోనేసియాతో చేసుకున్న ఒప్పందం తరహాలోనే ఉంటుందని వెల్లడించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్‌ముడిచమురు 0.06శాతం క్షీణించి బ్యారెల్‌కు 68.48 డాలర్లుగా కొనసాగింది. డాలరు బలపడటంతో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు తమ ఈక్విటీ వాటాలు సుమారు 1858.15 కోట్ల విలువైనవాటిని విక్రయించినట్లు తేలింది.




# అమెరికాలో చైనా ఓఎల్‌ఇడి ఐఫోన్ల బ్యాన్



**చైనా, జూలై 17:** చైనాకు చెందిన బో (బిఒఇ) డిస్‌ప్లే వాడుతున్న ఐఫోన్లపై అమెరికా నిషేధం విధించనున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఇటీవల అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ ప్రాథమిక రూలింగ్‌తో ఈ ప్రచారానికి మరింత బలం పుంజుకొంది. దీంతో చివరికి ఐఫోన్ తయారీదారు ఆపిల్ స్వయంగా ఈ అంశంపై క్లారిటీ ఇవ్వాల్సి వచ్చింది. చైనాకు చెందిన డిస్‌ప్లే తయారీ సంస్థ బో (బిఒఇ) 2021 నుంచి ఐఫోన్‌కు ఓఎల్ఈడీ ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. ఈ సంస్థ డిస్‌ప్లే తయారీలో తమ వాణిజ్య రహస్యాలను వినియోగిస్తోందని దక్షి ణ కొరియా దిగ్గజం శామ్‌సంగ్ ఆరోపించింది. ఈ విషయాన్ని అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ (ఐటీసీ) ముందు ఉంచింది. ఈసందర్భంగా ఐటీసీ, శామ్‌సంగ్ వాదనకు మద్దతు ఇచ్చిం ది. ఆరోపణలు ఎదుర్కొంటున్న టెక్నాలజీని వాడకుండా బో సంస్థపై ఆదేశాలు జారీ చేసింది. శామ్‌సంగ్ రహస్య టెక్నాలజీని అక్రమంగా వినియోగించి తయారుచేసిన ఓఎల్ఈడీ స్క్రీన్‌లను బో, దాని అనుబంధ సంస్థలు వాణిజ్య నిబంధన లకు విరుద్ధంగా అమెరికాలో విక్రయించాలని చూశాయని పేర్కొంది.
ఈ నేపథ్యంలో ఈ ప్యానెల్స్‌ను అమెరికాకు షిప్పింగ్ చేయకుండా నిషేధం విధించింది. దీంతోపాటు.. ఇప్పటికే ఉండిపోయిన స్టాక్‌ను కూడా విక్రయించ కూడదని తేల్చి చెప్పింది. ఆపిల్‌కు ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు బో కూడా ప్యానెల్స్‌ను సరఫరా చేస్తోంది. వీటిని ఐఫోన్ 15, 16లో వాడుతున్నారు. 17లో కూడా వినియోగించే అవకాశం ఉంది. దీంతో వీటిని వాడిన ఫోన్లపై నిషేధం ఉంటుందనే ప్రచారం జరిగింది. దీనిపై ఆపిల్ స్పందించింది. ఈ కేసులో ఆపిల్ భాగం కాదు. మా ఉత్పత్తులపై ఈ తీర్పు ప్రభావం ఏమీ ఉండదు.. అని 9టూ5మ్యాక్‌కు యాపిల్ కంపెనీ వెల్లడించింది.

# పతంజలి ఫుడ్స్ ఒక్కో షేరుకు 2 షేర్లు బంపర్ బోనస్

**ముంబై, జూలై 17:** పతంజలి గ్రూపునకు చెందిన పతంజలి ఫుడ్స్ బోనస్ షేర్లను ప్రకటించింది. 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు జారీ చేయనుంది. అంటే ఒక పతంజలి ఫుడ్ షేరు ఉన్న వారికి రెండు షేర్లు ఉచితంగా లభిస్తాయన్న మాట. ఈ మేరకు జూలై 17న జరిగిన బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో తెలిపింది. బోనస్ షేర్లను ప్రకటిం చడం ఇదే తొలిసారి. రికార్డు తేదీని వెల్లడిం చాల్సి ఉంది.
బోనస్ షేర్లలో భాగంగా రూ.2 ముఖ విలువ కలిగిన 72,50,12,628 షేర్లను జారీ చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రికార్డు తేదీ నాటికి ఎవరి దగ్గరైతే ఫుల్లీ పెయిడ్‌అప్ ఈక్విటీ షేర్లు ఉంటాయో వారికి ఈ బోనస్ షేర్లు లభిస్తాయి. రెండు నెలల్లోపు అంటే సెప్టెంబర్ 16లోపు బోనస్ షేర్ల జారీ ప్రక్రియను పూర్తి చేస్తారు. బోనస్ షేర్ల ప్రకటన నేపథ్యంలో కంపెనీ షేర్లు 1,861.40 వద్ద స్వల్ప లాభాల్లో ట్రేడవుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Dumerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14